# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 26 జనరి 2026 | సంపుటి: 22 | సంచిక: 124 | వెల: రూ.7 | పేజీలు: 12+8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## మేడారం జాతర సక్సెస్‌పై మంత్రి ఫోకస్



### పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్న మంత్రి సీతక్క

- చిలకలగుట్ట, ట్రైబల్ మ్యూజియం సందర్శన
- భక్తులకు లోటుపాట్లు లేకుండా చర్యలు

ప్రపంచ స్థాయిలో మేడారం వనదేవతల జాతరను కీర్తించేలా ప్రభుత్వం చేపట్టిన పనులను పర్యవేక్షిస్తూ జాతర విజయవంతంపై మంత్రి సీతక్క ప్రత్యేక ఫోకస్ పెట్టారు.

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/మేడారం, (నినాదం):** 2

## మురళీమోహన్, రాజేంద్రప్రసాద్‌లకు పద్మశ్రీ

### 2026-పద్మ పురస్కారాల ప్రకటన

వివిధ రంగాలకు చెందిన 113 మంది ప్రముఖులకు పద్మశ్రీ అవార్డులు

క్రీడాకారులు రోహిత్ శర్మ, హర్మన్‌ప్రీత్ కౌర్‌లకు పద్మశ్రీ



2

*ప్రముఖ సినీ నటులు, నటకిరీటి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, సీనియర్ నటుడు, మాజీ ఎంపీ మాగంటి మురళీ మోహన్‌లకు ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ పురస్కారం లభించింది. కళారంగంలో వారు అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం వారిని ఈ అత్యున్నత పౌర పురస్కారంతో గౌరవించింది. 2026 సంవత్సరానికి గాను గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ శనివారం రాత్రి పద్మ పురస్కారాల జాబితాను విడుదల చేసింది.* – ***న్యూఢిల్లీ (నినాదం)***

**ఎంపికైన వారికి సీఎం రేవంత్ అభినందనలు**



## రాజ్యాంగ నిర్మాతల త్యాగాలను స్మరించుకుందాం 2

### 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ గణతంత్ర సందేశం

ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం తన రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 130వ ఎపిసోడ్‌లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన గణతంత్ర దినోత్సవం, భారత రాజ్యాంగం, ఎన్నికల ప్రక్రియల మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని వివరించారు. జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిందనే విషయాన్ని గుర్తుచేస్తూ, ఆ రోజు రాజ్యాంగ నిర్మాతల త్యాగాలను స్మరించుకునేందుకు ఒక గొప్ప అవకాశమని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

– **న్యూఢిల్లీ (నినాదం)**

## సీఎం రేవంత్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు 2



## కేంద్ర బడ్జెట్‌పై టీడీపీ వ్యూహం 2

### ఏపీకి నిధులు రాబట్టాలని ఎంపీలకు చంద్రబాబు దిశానిర్దేశం

# రైతు చెంతకే 'భూధార్'

## సర్వే వ్యవస్థలో విప్లవం

### క్షేత్రస్థాయిలోకి లైసెన్స్‌డ్ సర్వేయర్లు

**పాత పద్ధతులకు స్వస్తి.. ఆధునిక 'రోవర్స్'తో కొలతలు**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**



**ఖమ్మం ప్రతినిధి, జనవరి 25 (నినాదం)**

భూములకు సంబంధించి ప్రతి అంగుళాన్ని డిజిటలైజ్ చేసి, యజమానులకు శాశ్వత యాజమాన్య భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 'ధరణి' ద్వారా సృష్టించిన చిక్కుముడులను విప్పుతూ.. రైతులకు చుట్టంలా ఉండేలా 'భూభారతి' చట్టాన్ని అమలులోకి తెచ్చామని ఆయన వెల్లడించారు. ఆదివారం ఖమ్మం కలెక్టరేట్ (ఐడీఓసీ)లో శిక్షణ పూర్తి చేసుకున్న లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ఆయన ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.



**అందుబాటులోకి అత్యాధునిక సాంకేతికత**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "గతంలోని టేపులు, గొలుసుల పద్ధతులకు స్వస్తి పలికి, సెంటీమీటర్ల తేడాతో ఖచ్చితత్వం వచ్చేలా 'రోవర్స్' సాంకేతికతను వాడుతున్నాం. ఇప్పటికే 600 రోవర్లను కొనుగోలు చేసి జిల్లాలకు పంపిణీ చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ పొందిన 5,500 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను మండలాల వారీగా భూ విస్తీర్ణం ప్రాతిపదికన కేటాయించాం" అని వివరించారు. ఖమ్మం జిల్లాలో రెండో విడతలో అర్హత సాధించిన 47 మందికి నియామక పత్రాలు అందజేశామని, వీరంతా పారదర్శకతతో పనిచేయాలని సూచించారు.

**ధరణి అక్రమాలపై ఉక్కుపాదం**

ధరణిలో జరిగిన లోపాలపై ఇప్పటికే సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ పూర్తి చేశామని, ఆ నివేదికలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని మంత్రి తెలిపారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా మిగిలిన 31 జిల్లాల్లోనూ ఆడిట్ నిర్వహిస్తామన్నారు. రిజిస్ట్రేషన్ల విషయంలో ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శల్లో వాస్తవం లేదని, ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

**అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం**

హైదరాబాద్ నాంపల్లి అగ్నిప్రమాద ఘటనపై మంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విదేశీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి బాధితులకు అండగా ఉండాలని ఆదేశించారన్నారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తుందని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం



2

### కలిసి కట్టుగా పోరాడితేనే బీసీ రాజ్యం సాధ్యం

### ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు

గత 80 సంవత్సరాలుగా బహుజనులకు రాజ్యాధికారం దక్కలేదని, అందరూ ఒక్కటై పోరాడితేనే బీసీ రాజ్యం సాధ్యపడుతుందని మాజీ పార్లమెంట్ సభ్యులు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు అన్నారు.

**- హైదరాబాద్, జనవరి 25 (నినాదం)**

## నాంపల్లి అగ్నిప్రమాద ఘటనలో ఐదు మృతదేహాలు వెలికితీత

### రూ.5లక్షల చొప్పన పరిహారం ప్రకటించిన ప్రభుత్వం

- భవనం సెల్లార్ నుంచి ఐదు మృతదేహాలను వెలికితీసిన రెస్క్యూ టీమ్
- ఓనర్‌పై క్రిమినల్ చర్యలకు మంత్రి పొన్నం ఆదేశం



2

## ఆంధ్రజ్యోతికి... ఇక నో ఎంట్రీ

### ఏబీఎన్ చానల్ చర్చలకు పోవద్దు

- పార్టీ మీటింగ్‌లకు వాళ్ళని రానీయవద్దు
- ఆ మేరకు బిఆర్ఎస్ సంచలన నిర్ణయం




**తెలంగాణలో ఆంధ్రజ్యోతికి.. బిఆర్ఎస్‌కి నడుమ అగ్గి రాజుకుంది. ఇకపై మీరు వద్దు. మీ పత్రిక.. చానల్ న్యూస్ కవరేజ్ వద్దు అని బిఆర్ఎస్ పార్టీ డిసైడ్ చేసుకొని నో ఎంట్రీ బోర్డు పెట్టేసింది. ఆ మేరకు బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, సోమ భరత్ కుమార్ ప్రకటన విడుదల చేశారు. ప్రకటన అంశాలు ఇలా ఉన్నాయి. ఇకపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎవరూ ఏబీఎన్ ఛానల్‌లో జరిగే చర్చల్లో పాల్గొనరాదని నిర్ణయించారు. అలాగే పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్లోగానీ, జిల్లా కార్యాలయాల్లోగానీ జరిగే పార్టీ సమావేశాలకు ఏబీఎన్, ఆంధ్రజ్యోతి ఛానల్ ప్రతినిధులను అనుమతించరాదని నిర్ణయించారు.**

**- హైదరాబాద్ బ్యూరో, జనవరి 25 (నినాదం)**

బిఆర్ఎస్ నాయకత్వం ఇంత సంచలన నిర్ణయానికి కారణం ఏమంటే.. 23వ తేదిన ఏబీఎన్ చానల్‌లో జరిగిన ఒక చర్చా కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులు, ఎమ్మెల్సీ తక్కళ్ళపల్లి రవీందర్‌రావు పట్ల ఆ చానల్ ప్రతినిధి వెంకటకృష్ణ వ్యవహరించిన తీరు సరిగాలేదన్నారు. ఆయన వైఖరిని తీవ్రంగా ఖండించారు. శాసనమండలి సభ్యుడిని గెట్ ఔట్ ఫ్రం మై చానల్ అని సదరు టివి చానల్ వ్యాఖ్యాత అనడం కనీస పాత్రికేయ విలువలకు, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. డిబేట్‌కి పిలిచిన అతిథి మీద అనుచితమైన వ్యాఖ్యలు చేసినందుకు ఎమ్మెల్సీ తక్కళ్ళపల్లి రవీందర్‌రావుకి ఆంధ్రజ్యోతి చానల్ యాజమాన్యం బేషరతుగా క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేశారు. ఆంధ్రజ్యోతికి ఇది కొత్తేమీ కాదన్నారు. తెలంగాణ వచ్చిన తొలినాళ్లలోనే రాష్ట్ర నాయకత్వం పట్ల అసభ్యకరంగా వ్యవహరించిన చరిత్ర ఆంధ్రజ్యోతికి ఉందన్నారు. తదనంతర కాలంలో కూడా అనేకసార్లు భారత రాష్ట్ర సమితి నాయకుల మీద అసత్య కథనాలు ప్రచురించడం, చానల్లో ప్రసారం చేయడం తెలంగాణ ప్రయోజనాలకు నష్టం వాటిలే విధంగా కథనాలు ప్రచురించడం, ప్రసారం చేయడం ఆంధ్రజ్యోతికి అలవాటుగా మారిందని ప్రకటనలో తెలిపారు. అయితే గతంలో తెలంగాణలో తొమ్మిదేళ్ళ పాటు అధికారం అనుభవించి, ప్రస్తుతం ప్రధాన ప్రతిపక్షం స్థానంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం తెలంగాణలో మెయిన్ స్ట్రీమ్ జాబితాలో ఉన్న ఆంధ్రజ్యోతిపై బహిష్కరణ వేటువేయడం అటు రాజకీయ, ఇటు మీడియా వర్గాల్లో చర్చనీయాంశమైంది. దీనిపై పార్టీలు, జర్నలిస్టు యూనియన్లు ఎలా స్పందిస్తాయనేది వేచి చూద్దాం.....






## విలువలతో కూడిన అభివృద్ధే నిజమైన ప్రగతి 2

### చిన్మయ మిషన్ అమృత మహోత్సవంలో డిప్యూటీ సీఎం





## మేడారంలో 50 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ 2

### జాతర ప్రాంతాల్లో 30 ప్రాంతాల్లో స్పెషల్ క్యాంపులు

**ప్రత్యేకంగా 800 డాక్టర్లతో మెడికల్ క్యాంపులు**

**జంపన్న వాగులో భక్తుల రక్షణకు 325 మంది స్విమ్మర్లు, రక్షణ సిబ్బంది**



## మేడారం జాతర సక్సెస్‌పై మంత్రి ఫోకస్

మేడారం శ్రీ సమ్మక్క–సారలమ్మ మహాజాతర సమీపిస్తున్న నేపథ్యంలో మేడారంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల ఏర్పాట్లను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తయ్యేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో ఆదివారం మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్‌లతో కలిసి మేడారం పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఇందులో భాగంగా చిలకలగుట్ట ప్రాంతాన్ని సందర్శించి అక్కడ భక్తుల రాకపోకలు, భద్రతా ఏర్పాట్లు, మౌలిక సదుపాయాల పరిస్థితిని పరిశీలించారు. అనంతరం ట్రైబల్ మ్యూజియాన్ని సందర్శించి, అక్కడ చేపడుతున్న పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మద్యం సేవించి జంపన్న వాగులోకి వెళ్లవద్దని భక్తులను సూచించారు. అలాగే మేడారం చేరుకున్న వెంటనే జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించి, అనంతరం అమ్మవార్ల దర్శనం చేసుకుని వంటావార్పు నిర్వహించుకోవాలని తెలిపారు. రద్దీ ఎక్కువగా ఉండే సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే జాతర సమయంలో చిన్నపిల్లలు, వృద్ధులను ఒంటరిగా ఎక్కడికీ వదిలివేయకూడదని మంత్రి స్పష్టం చేశారు. కుటుంబ సభ్యులు అందరూ కలిసే ఉండాలని, ఎవరికైనా దారి తప్పితే వెంటనే సమీపంలోని పోలీసు సిబ్బందిని లేదా అధికారులను సంప్రదించాలని సూచించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, జాతరకు వచ్చే లక్షలాది మంది భక్తులకు తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, దర్శన సౌకర్యాలు వంటి అంశాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా భక్తుల భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం

ఆదివారం సికింద్రాబాద్ రాజరాజేశ్వరి గార్డెన్లో... తెలంగాణ మున్నూరు కాపు సంఘం.. ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరణ సభ జరిగింది. సంఘం అధ్యక్షులు పుట్టం పురుషోత్తం రావు, అధికార ప్రతినిధి డైరీ కమిటీ చైర్మన్ మంగళహార లక్ష్మణ్ ఆధ్వర్యంలో జరిగిన నిర్వహించిన సర్పంచ్ ల సన్మానం – డైరీ ఆవిష్కరణ సభలో ఆయన మాట్లాడారు. మున్నూరు కాపులు ముందుండి అన్ని కులాలను కలుపుకొని రాజ్యాధికారం దిశగా పయనించాలని సూచించారు. వి, హనుమంతరావు మాట్లాడుతూ సర్పంచులు అంచలంచలుగా చట్టసభల వరకు ఎదగాలని ఎంపీటీసీ జడ్పిటిసి మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక సంఖ్యలో మున్నూరు కాపులు గెలిపించేందుకు సర్పంచ్లు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో దానం నాగేందర్ మాట్లాడుతూ కోకాపేటలో కేటాయించిన ఐదు ఎకరాల స్థలానికి ప్రభుత్వం 15 కోట్లు కేటాయించాలని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామన్నారు, మున్నూరు కాపులు కష్టజీవులని పేర్కొన్నారు,తమ హక్కుల కోసం ఎవరి మీదనైనా పోరాటం చేస్తామని పేర్కొన్నారు, కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రివర్యులు పల్లెం రాజు మాట్లాడుతూ మున్నూరు కాపులు మున్నూరు కాపులు నీతి నిజాయితీతో బ్రతుకే కష్టజీవులు అన్నారు కానీ తెగిస్తే ఎంతవరకైనా పోరాడతారన్నారు, ఇప్పటికీ రాజ్యాధికారం దక్కకపోవడం మనలోని అనైక్యత కారణం అన్నారు, ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య మాట్లాడుతూ మున్నూరు కాపులు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలన్నారు ఇలాంటి మంచి కార్యక్రమం చేపట్టిన కమిటీ సభ్యులను అభినందించారు, మాజీ జల వనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ తెలంగాణ ప్రకాష్, పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుద్ర సంతోష్, హజారి రమేష్ తెలంగాణ జర్నలిస్ట్ ల సంఘం ఉపాధ్యక్షులు అల్లం భాస్కర్, మిద్దెల జితేందర్, లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్, మార్క్ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి,బుక్క వేణుగోపాల్,ఈసంపల్లి వెంకన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య, కోశాధికారి కంచి సత్యనారాయణ మహిళా అధ్యక్షురాలు బండి పద్మ, డైరీ కమిటీ సభ్యులు ఆకుల సత్యనారాయణ కోలా శివకుమార్, పర్వతం సతీష్, వివిధ జిల్లాల అధ్యక్షులు, మహిళా సోదరీమణులు సర్పంచులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నాంపల్లి అగ్నిప్రమాద ఘటనలో ఐదు మృతదేహాలు వెలికితీత

**హైదరాబాద్, జనవరి 25 (నినాదం)**

నాంపల్లిలోని ఫర్నిచర్ దుకాణంలో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో సహాయక చర్యలు కొలిక్కి వచ్చాయి. సుమారు 22 గంటలపాటు శ్రమించి భవనంలో చిక్కుకున్న ఐదు మృతదేహాలను రెస్క్యూ బృందాలు వెలికితీశాయి. చిన్నారులు ప్రణీత్, అఖిల్‌తో పాటు బీబీ, ఇంతియాజ్, హబీబ్ మృతదేహాలను ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. సహాయక చర్యలను డీసీపీ శిల్పవల్లి పర్యవేక్షించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. అయిన వారు విగతజీవులా కనిపించడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. చిన్నారులు ప్రణీత్, అఖిల్ అమ్మమ్మ, నాన్నమ్మలు లబోదిబోమంటున్నారు. మొన్నటివరకు తమతోనే కలిసి సరదాగా గడిపారని ఇంతలోనే ఇలాజరిగిపోయిందని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. హబీబీ,ఇంతియాజ్, బీబీల కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగిపోయారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.5లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది. శనివారం మధ్యాహ్నం నుంచి నిరంతరాయంగా సహాయక చర్యలు సాగాయి. ఉదయం సెల్లార్‌లో గుంత తవ్వి రెస్క్యూ బృందం లోనికి వెళ్లారు. ఇందుకోసమే సెల్లార్‌కు జేసీబీ సాయంతో రంధ్రాలు చేశారు. లోపల పొగ అంతా బయటకు వెళ్లిన తరువాత సహాయక బృందాలు సెల్లార్ లో గాలించాయి. భవనం లోపల చిక్కుకున్నవారిని రక్షించేందుకు సుమారు 200 మంది సిబ్బంది శ్రమించారు. వీరిలో ఎన్డీఆర్ఎఫ్, డీఆర్ఎఫ్, హైడ్రా, ఫైర్, పోలీస్, జీహెచ్ఎంసీ విభాగాల సిబ్బంది ఉన్నారు.

మృతుల కుటుంబాలకు రూ.5లక్షల పరిహారం: అగ్నిప్రమాద బాధితులకు ప్రభుత్వం రూ.5లక్షల చొప్పున పరిహారం ప్రకటించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అగ్నిప్రమాదం అత్యంత దురదృష్టకరమని, ఘటనలో ఐదుగురు మరణించడం బాధాకరమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఫర్నీచర్ దుకాణం యజమాని నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగిందని ఆయన తెలిపారు. మృతుల కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు.

బాధితుల బంధువులు ఆందోళన : అంతకుముందు భవనంలో చిక్కుకుపోయిన తమ వారి ఆచూకీ చెప్పాలంటూ ఐదుగురు బాధితుల బంధువులు ఆందోళనకు దిగారు. ఓ దశలో వారు గోడ పగులగొట్టి లోనికి వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు, అధికారులు వారిని అతికష్టంగా నిలువరించి నచ్చచెప్పారు. సెల్లార్‌లో దట్టంగా పొగ వ్యాపించడంతో సహాయచర్యలకు ఆటంకం కలుగుతోందని వివరించారు. మరోవైపు నిన్నటి నుంచి మంటలతో భవనం దృఢత్వంపై అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. భవనం దృఢత్వాన్ని పరిశీలించేందుకు ఘటనాస్థలికి జేఎన్టీయూ ఇంజినీరింగ్ బృందం రానుంది. వారు భవనాన్ని తనిఖీ చేసి నివేదిక ఇవ్వనున్నారు.

## సీఎం రేవంత్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

**హైదరాబాద్, జనవరి 25 (నినాదం)**

తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాస్వామిక, గణతంత్ర, లౌకిక, సామ్యవాద, సార్వభౌమ దేశంగా భారత దేశం ప్రగతి పథంలో దూసుకెళ్లాలని... అందుకు ఆధారమైన రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీ దేశ ప్రజలందరికీ పండుగ వంటిదని సీఎం పేర్కొన్నారు. జాతీయోద్యమ నాయకులు, రాజ్యాంగ నిర్మాతలు ఆకాంక్షలకు అనుగుణంగా అనేక అభివృద్ధి, సంక్షేమ, ప్రజాహిత కార్యక్రమాలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని సీఎం తెలియజేశారు.

# మురళీమోహన్, రాజేంద్రప్రసాద్‌లకు 'పద్మ శ్రీ'

ప్రముఖ సినీ నటులు, నటకిరీటి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, సీనియర్ నటుడు, మాజీ ఎంపీ మాగంటి మురళీ మోహన్‌లకు ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ పురస్కారం లభించింది. కళారంగంలో వారు అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం వారిని ఈ అత్యున్నత పౌర పురస్కారంతో గౌరవించింది. 2026 సంవత్సరానికి గాను గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ శనివారం రాత్రి పద్మ పురస్కారాల జాబితాను విడుదల చేసింది.

ఈ ఏడాది మొత్తం 131 మందిని పద్మ అవార్డులు వరించాయి. ఇందులో 5 పద్మ విభూషణ్, 13 పద్మ భూషణ్, 113 పద్మశ్రీ పురస్కారాలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు ప్రముఖులు ఈ జాబితాలో చోటు దక్కించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి రాజేంద్ర ప్రసాద్, మురళీ మోహన్‌లతో పాటు, మరణానంతరం గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (కళలు), వెంపటి కుటుంబ శాస్త్రి (సాహిత్యం, విద్య)లకు పద్మశ్రీ లభించింది. తెలంగాణ నుంచి చంద్రమౌళి గడ్డమనుగు (సైన్స్ అండ్ ఇంజనీరింగ్), దీపికా రెడ్డి (కళలు), గూడూరు వెంకట్ రావు (వైద్యం) సహా పలువురు ఈ గౌరవాన్ని అందుకున్నారు.

కళలు, సామాజిక సేవ, సైన్స్, వాణిజ్యం, వైద్యం, విద్య వంటి వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి ఏటా ఈ పురస్కారాలను అందజేస్తారు. ఈసారి అవార్డు గ్రహీతలలో 19 మంది మహిళలు, 6 మంది విదేశీ/ఎన్ఆర్ఐలు ఉండగా, 16 మందికి మరణానంతరం ఈ గౌరవం దక్కింది. ఈ పురస్కారాలను మార్చి లేదా ఏప్రిల్ నెలలో రాష్ట్రపతి భవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ప్రదానం చేస్తారు.

1. నారాయణ్ వ్యాస్ – ఇతరాలు (పురావస్తు శాస్త్రం) – మధ్యప్రదేశ్
2. అనిల్ కుమార్ రస్తోగి – కళలు – ఉత్తర ప్రదేశ్
3. అంకే గౌడ ఎం. – సామాజిక సేవ – కర్ణాటక
4. ఆర్మిడా ఫెర్నాండెజ్ – వైద్యం – మహారాష్ట్ర
5. అరవింద్ వైద్య – కళలు – గుజరాత్
6. అశోక్ ఖాడే – వాణిజ్యం, పరిశ్రమలు – మహారాష్ట్ర
7. అశోక్ కుమార్ సింగ్ – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – ఉత్తర ప్రదేశ్
8. అశోక్ కుమార్ హల్దార్ – సాహిత్యం, విద్య – పశ్చిమ బెంగాల్
9. బల్దేవ్ సింగ్ – క్రీడలు – పంజాబ్
10. భగవాన్‌దాస్ రైక్వార్ – క్రీడలు – మధ్యప్రదేశ్
11. భరత్ సింగ్ భారతి – కళలు – బీహార్
12. భిక్ల్యా లడక్యా ధిందా – కళలు – మహారాష్ట్ర
13. బిశ్వ బంధు (మరణానంతరం) – కళలు – బీహార్
14. బ్రిజ్ లాల్ భట్ – సామాజిక సేవ – జమ్మూ మరియు కాశ్మీర్
15. బుద్ధ రష్మి మణి – ఇతరాలు (పురావస్తు శాస్త్రం) – ఉత్తర ప్రదేశ్
16. డాక్టర్ బుధ్రి తాటి – సామాజిక సేవ – ఛత్తీస్‌గఢ్
17. చంద్రమౌళి గడ్డమనుగు – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – తెలంగాణ
18. చరణ్ హెంబ్రామ్ – సాహిత్యం, విద్య – ఒడిశా
19. చిరంజీ లాల్ యాదవ్ – కళలు – ఉత్తర ప్రదేశ్
20. దీపికా రెడ్డి – కళలు – తెలంగాణ
21. ధార్మిక్‌లాల్ చునీలాల్ పాండ్యా – కళలు – గుజరాత్
22. గద్దె బాబు రాజేంద్ర ప్రసాద్ – కళలు – ఆంధ్ర ప్రదేశ్
23. గఫ్రుద్దీన్ మేవాతి జోగి – కళలు – రాజస్థాన్
24. గంభీర్ సింగ్ యోన్‌జోన్ – సాహిత్యం, విద్య – పశ్చిమ బెంగాల్
25. గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (మరణానంతరం) – కళలు – ఆంధ్ర ప్రదేశ్
26. గాయత్రి బాలసుబ్రమణియన్, రంజని బాలసుబ్రమణియన్ (ద్వయం) – కళలు – తమిళనాడు
27. గోపాల్ జీ త్రివేది – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – బీహార్
28. గూడూరు వెంకట్ రావు – వైద్యం – తెలంగాణ
29. హెచ్.వి. హండే – వైద్యం – తమిళనాడు
30. హాలీ వార్ – సామాజిక సేవ – మేఘాలయ
31. హరి మాధబ్ ముఖోపాధ్యాయ (మరణానంతరం) – కళలు – పశ్చిమ బెంగాల్
32. హరిచరణ్ సైకియా – కళలు – అస్సాం
33. హర్మన్‌ప్రీత్ కౌర్ భుల్లర్ – క్రీడలు – పంజాబ్
34. ఇందర్‌జిత్ సింగ్ సిద్ధూ – సామాజిక సేవ – చండీగఢ్



35. జనార్దన్ బాపురావ్ బోథే – సామాజిక సేవ – మహారాష్ట్ర
36. జోగేష్ దేవరి – ఇతరాలు (వ్యవసాయం) – అస్సాం
37. జుజెర్ వాసి – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – మహారాష్ట్ర
38. జ్యోతిష్ దేబ్‌నాథ్ – కళలు – పశ్చిమ బెంగాల్
39. కె. పజనివేల్ – క్రీడలు – పుదుచ్చేరి
40. కె. రామసామి – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – తమిళనాడు
41. కె. విజయ్ కుమార్ – సివిల్ సర్వీస్ – తమిళనాడు
42. కబీంద్ర పుర్కాయస్థ (మరణానంతరం) – పబ్లిక్ అఫైర్స్ – అస్సాం
43. కైలాష్ చంద్ర పంత్ – సాహిత్యం, విద్య – మధ్యప్రదేశ్
44. కళామండలం విమల మీనన్ – కళలు – కేరళ
45. కేవల్ కృష్ణన్ థక్రాల్ – వైద్యం – ఉత్తర ప్రదేశ్
46. ఖేమ్ రాజ్ సుంద్రియాల్ – కళలు – హర్యానా
47. కొల్లకల్ దేవకి అమ్మ జి – సామాజిక సేవ – కేరళ
48. కృష్ణమూర్తి బాలసుబ్రమణియన్ – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – తెలంగాణ
49. కుమార్ బోస్ – కళలు – పశ్చిమ బెంగాల్
50. కుమారసామి తంగరాజ్ – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – తెలంగాణ
51. ప్రొఫెసర్ (డా.) లార్స్–క్రిస్టియన్ కోచ్ – కళలు – జర్మనీ
52. లియుడ్మిలా విక్టోరోవ్నా ఖోఖ్లోవా – సాహిత్యం, విద్య – రష్యా
53. మాధవన్ రంగనాథన్ – కళలు – మహారాష్ట్ర
54. మాగంటి మురళీ మోహన్ – కళలు – ఆంధ్ర ప్రదేశ్
55. మహేంద్ర కుమార్ మిశ్రా – సాహిత్యం, విద్య – ఒడిశా
56. మహేంద్ర నాథ్ రాయ్ – సాహిత్యం, విద్య – పశ్చిమ బెంగాల్
57. మామిడాల జగదీశ్ కుమార్ – సాహిత్యం, విద్య – ఢిల్లీ
58. మంగళా కపూర్ – సాహిత్యం, విద్య – ఉత్తర ప్రదేశ్
59. మీర్ హాజీభాయ్ కసంభాయ్ – కళలు – గుజరాత్
60. మోహన్ నగర్ – సామాజిక సేవ – మధ్యప్రదేశ్
61. నారాయణ్ వ్యాస్ – ఇతరాలు (పురావస్తు శాస్త్రం) – మధ్యప్రదేశ్
62. నరేష్ చంద్ర దేవ్ వర్మ – సాహిత్యం, విద్య – త్రిపుర
63. నీలేష్ వినోద్‌చంద్ర మాండ్లేవాలా – సామాజిక సేవ – గుజరాత్
64. నురుద్దీన్ అహ్మద్ – కళలు – అస్సాం
65. ఓతువార్ తిరుత్తణి స్వామినాథన్ – కళలు – తమిళనాడు
66. డాక్టర్ పద్మ గుర్మెట్ – వైద్యం – లడఖ్
67. పల్కొండ విజయ్ ఆనంద్ రెడ్డి – వైద్యం – తెలంగాణ
68. పోఖిలా లెక్తేపి – కళలు – అస్సాం
69. డాక్టర్ ప్రభాకర్ బసవప్రభు కోరే – సాహిత్యం, విద్య – కర్ణాటక
70. ప్రతీక్ శర్మ – వైద్యం – యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా
71. ప్రవీణ్ కుమార్ – క్రీడలు – ఉత్తర ప్రదేశ్
72. ప్రేమ్ లాల్ గౌతమ్ – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – హిమాచల్ ప్రదేశ్
73. ప్రోసెన్‌జిత్ ఛటర్జీ – కళలు – పశ్చిమ బెంగాల్
74. డాక్టర్ పుణ్యమూర్తి నటేశన్ – వైద్యం – తమిళనాడు
75. ఆర్. కృష్ణన్ (మరణానంతరం) – కళలు – తమిళనాడు
76. ఆర్.వి.ఎస్. మణి – సివిల్ సర్వీస్ – ఢిల్లీ
77. రబిలాల్ తుడు – సాహిత్యం, విద్య – పశ్చిమ బెంగాల్
78. రఘుపత్ సింగ్ (మరణానంతరం) – ఇతరాలు (వ్యవసాయం) – ఉత్తర ప్రదేశ్
79. రఘువీర్ తుకారాం ఖేడ్కర్ – కళలు – మహారాష్ట్ర
80. రాజస్తపతి కాళియప్ప గౌండర్ – కళలు – తమిళనాడు
81. రాజేంద్ర ప్రసాద్ – వైద్యం – ఉత్తర ప్రదేశ్
82. రామారెడ్డి మామిడి (మరణానంతరం) – ఇతరాలు (పశుసంవర్ధన) – తెలంగాణ
83. రామమూర్తి శ్రీధర్ – ఇతరాలు (రేడియో ప్రసారాలు) – ఢిల్లీ
84. రామచంద్ర గోడ్‌బోలే, సునీత గోడ్‌బోలే (ద్వయం) – వైద్యం – ఛత్తీస్‌గఢ్
85. రతిలాల్ బోరిసాగర్ – సాహిత్యం, విద్య – గుజరాత్
86. రోహిత్ శర్మ – క్రీడలు – మహారాష్ట్ర
87. ఎస్.జి. సుశీలమ్మ – సామాజిక సేవ – కర్ణాటక
88. సంగ్యుసంగ్ ఎస్. పోంగెనర్ – కళలు – నాగాలాండ్
89. సంత్ నిరంజన్ దాస్ – ఇతరాలు (ఆధ్యాత్మికత) – పంజాబ్
90. శరత్ కుమార్ పాత్ర – కళలు – ఒడిశా
91. సరోజ్ మండల్ – వైద్యం – పశ్చిమ బెంగాల్
92. సతీష్ షా (మరణానంతరం) – కళలు – మహారాష్ట్ర
93. సత్యనారాయణ్ నువాల్ – వాణిజ్యం, పరిశ్రమలు – మహారాష్ట్ర
94. సవితా పునియా – క్రీడలు – హర్యానా
95. ప్రొఫెసర్ షఫీ షౌక్ – సాహిత్యం, విద్య – జమ్మూ మరియు కాశ్మీర్
96. శశి శేఖర్ వెంపటి – సాహిత్యం, విద్య – కర్ణాటక
97. శ్రీరంగ్ దేవాబా లాడ్ – ఇతరాలు (వ్యవసాయం) – మహారాష్ట్ర
98. శుభా వెంకటేశ అయ్యంగార్ – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – కర్ణాటక
99. శ్యామ్ సుందర్ – వైద్యం – ఉత్తర ప్రదేశ్
100. సిమాంచల్ పాత్రో – కళలు – ఒడిశా
101. శివశంకరి – సాహిత్యం, విద్య – తమిళనాడు
102. డాక్టర్ సురేష్ హనగవాడి – వైద్యం – కర్ణాటక
103. స్వామి బ్రహ్మదేవ్ జీ మహారాజ్ – సామాజిక సేవ – రాజస్థాన్
104. టి.టి. జగన్నాథన్ (మరణానంతరం) – వాణిజ్యం, పరిశ్రమలు – కర్ణాటక
105. తగా రామ్ భీల్ – కళలు – రాజస్థాన్
106. తరుణ్ భట్టాచార్య – కళలు – పశ్చిమ బెంగాల్
107. టెచి గుబిన్ – సామాజిక సేవ – అరుణాచల్ ప్రదేశ్
108. తిరువారూర్ భక్తవత్సలం – కళలు – తమిళనాడు
109. తృప్తి ముఖర్జీ – కళలు – పశ్చిమ బెంగాల్
110. వీళినాథన్ కామకోటి – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – తమిళనాడు
111. వెంపటి కుటుంబ శాస్త్రి – సాహిత్యం, విద్య – ఆంధ్ర ప్రదేశ్
112. వ్లాదిమిర్ మెస్త్విరిష్విలి (మరణానంతరం) – క్రీడలు – జార్జియా
113. యుమ్నమ్ జాత్రా సింగ్ (మరణానంతరం) – కళలు – మణిపూర్

## ఎంపికైన వారికి సీఎం రేవంత్ అభినందనలు

పద్మ భూషణ్, పద్మ శ్రీ పురస్కారాలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఎంపికైన వారికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నిపుణులు నోరి దత్తాత్రేయుడు పద్మ భూషణ్, సైన్స్ అండ్ టెక్నాలజీ రంగం నుంచి గడ్డమణుగు చంద్రమౌళి, కృష్ణమూర్తి బాలసుబ్రహ్మణ్యన్, కుమారస్వామి తంగరాజ్, వైద్య రంగంలో గూడూరు వెంకట్ రావు, పాల్కొండ విజయానంద్ రెడ్డి, పశుసంవర్ధక రంగంలో మామిడి రామా రెడ్డి, కళా రంగం నుంచి దీపికా రెడ్డి, మురళీ మోహన్, రాజేంద్ర ప్రసాద్, గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ లకు పద్మ శ్రీ పురస్కారాలు దక్కడంపై ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. సేవా, కళా, ఇతర రంగాల్లో వారు చూపిన అంకితభావం, సేవలతోనే ప్రతిష్టాత్మక పురస్కారాలకు ఎంపికయ్యారని సీఎం పేర్కొన్నారు.

# విలువలతో కూడిన అభివృద్ధే నిజమైన ప్రగతి

**హైదరాబాద్, జనవరి 25 (నినాదం)**

చిన్మయ మిషన్ సమాజానికి అందిస్తున్న ఆధ్యాత్మిక, విద్యా సేవలు నేటి కాలానికి ఎంతో అవసరమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన చిన్మయ మిషన్ 75వ వార్షికోత్సవం (అమృత మహోత్సవం) కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 75 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం కేవలం కాల పరిమాణం మాత్రమే కాదని, కాలాతీతమైన విలువలతో సమాజ అవసరాలకు అనుగుణంగా ముందుకు సాగుతున్న సంస్థగా చిన్మయ మిషన్ నిలిచిందని పేర్కొన్నారు. ఇదే ఒక జీవంత సంప్రదాయానికి నిదర్శనమన్నారు. పూజ్య గురుదేవ్ స్వామి చిన్మయానంద గారి బోధనలు నేటికీ అత్యంత అవసరమని తెలిపారు. ఆధ్యాత్మికత అంటే ప్రపంచం నుంచి దూరంగా ఉండడం కాదని, బాధ్యతతో సమాజంలో భాగస్వామిగా నిలవడమేనని గురుదేవ్ బోధించారని గుర్తు చేశారు.




నేటి కాలంలో సాంకేతిక, భౌతిక అభివృద్ధి వేగంగా జరుగుతున్నప్పటికీ, ఒత్తిడి, అసమానతలు, సామాజిక అంతరాలు పెరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విలువలు లేని అభివృద్ధి అసంపూర్ణమని కరుణ లేని వృద్ధి నిలకడగా ఉండదని ఆయన స్పష్టం చేశారు. అందుకే చిన్మయ మిషన్ వంటి సంస్థల పాత్ర అత్యంత కీలకమని అన్నారు.

భగవద్గీత స్వార్థరహిత కర్మ, నైతిక నాయకత్వం, బాధ్యతాయుతమైన జీవన విధానాన్ని బోధిస్తుందని చెప్పారు. ఇవే నేటి పాలనకు కూడా మార్గదర్శక సూత్రాలని పేర్కొన్నారు. బాలవిహార్, యువత కార్యక్రమాలు, అధ్యయన వర్గాల ద్వారా చిన్మయ మిషన్ విలువలతో కూడిన పౌరులను తయారు చేస్తోందని డిప్యూటీ సీఎం ప్రశంసించారు. రేపటి వైద్యులు, ఇంజినీర్లు, అధికారులు నైతిక విలువలతో ఎదగడానికి ఇది దోహదపడుతోందన్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ఇదే దృక్పథంతో పాలన సాగిస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. ప్రతి పౌరుడు ఆత్మ గౌరవంతో జీవించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. విద్య, ఆరోగ్యం, సామాజిక భద్రత, రైతులు, కార్మికులు, మహిళలు, పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. ఇది దానం కాదని, రాజ్యాంగబద్ధమైన బాధ్యతగా ప్రభుత్వం భావిస్తోందని ఆయన స్పష్టం చేశారు.

"గీతా పంచామృతం" వంటి కార్యక్రమాలు ప్రజలకు సులభంగా గీత బోధనలను అర్థమయ్యేలా చేస్తున్నాయని ప్రశంసించారు. హైదరాబాద్ ఎప్పుడూ భిన్న సంస్కృతులు, భాషలు, మతాల మధ్య సమరస్యానికి ప్రతీకగా నిలిచిందని, ఆ సంప్రదాయాన్ని చిన్మయ మిషన్ హైదరాబాద్ మరింత బలపరుస్తోందని అన్నారు. పాలన అనేది కేవలం ఫైళ్లు మాత్రమే కాదని, ప్రజల విశ్వాసమే ముఖ్యమని ఆయన తెలిపారు. ఆ విశ్వాసాన్ని పెంచడంలో ఆధ్యాత్మిక సంస్థలు మౌన భాగస్వాములుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.

చివరగా చిన్మయ మిషన్ 75 ఏళ్ల ప్రస్థానానికి అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా సమాజానికి మార్గదర్శకంగా నిలవాలని ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## రాజ్యాంగ నిర్మాతల త్యాగాలను స్మరించుకుందాం

### 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ గణతంత్ర సందేశం

జనవరి 25న జరుపుకునే 'జాతీయ ఓటర్ల దినోత్సవం' ప్రాముఖ్యతను వివరిస్తూ, భారత ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటరు కీలక పాత్ర పోషిస్తారని, ఓటరే ప్రజాస్వామ్యానికి ఆత్మ వంటివారని మోదీ అభివర్ణించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వేయడం కేవలం ఒక హక్కు మాత్రమే కాదని, అది ప్రతి పౌరుడి బాధ్యత అని ప్రధాని చెప్పారు. ముఖ్యంగా యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ఎవరైనా యువతీయువకులు మొదటిసారి ఓటు వేస్తున్నప్పుడు, వారు ఇరుగుపొరుగు వారితో కలసి స్వీట్లు పంచుకోవాలని పిలుపునిచ్చారు. 2016 జనవరిలో యువత కోసం 'స్టార్టప్ ఇండియా' ప్రయాణాన్ని ప్రారంభించినట్లు ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు.

నాడు చిన్నదిగా మొదలైన ఆ ప్రయత్నం, నేడు భారతదేశాన్ని ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్‌గా తీర్చిదిద్దిందని ప్రధాని పేర్కొన్నారు. ఏఐ (ఏఐ), అంతరిక్షం, అణుశక్తి, సెమీకండక్టర్లు, గ్రీన్ హైడ్రోజన్, బయోటెక్నాలజీ తదితర అత్యాధునిక రంగాల్లో భారతీయ స్టార్టప్‌లు సత్తా చాటుతున్నాయని అన్నారు. ఈ ప్రగతిలో యువత ఎంపికలు, ఆవిష్కరణలే కీలకమని పేర్కొన్నారు. భారతీయ ఉత్పత్తులంటేనే 'అత్యుత్తమ నాణ్యత' అనే గుర్తింపు రావాలని ఆకాంక్షించారు. దేశంలోని యువ పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలకు సెల్యూట్ చేస్తూ, నవకల్పనలతో పాటు బలమైన ప్రజాస్వామ్య భాగస్వామ్యం వైపు అడుగులు వేయాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

# మేడారంలో 50 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

**జాతర ప్రాంతాల్లో 30 ప్రాంతాల్లో స్పెషల్ క్యాంపులు**
**ప్రత్యేకంగా 800 డాక్టర్లతో మెడికల్ క్యాంపులు**
**జంపన్న వాగులో భక్తుల రక్షణకు 325 మంది స్విమ్మర్లు, రక్షణ సిబ్బంది**





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ మేడారం, (నినాదం):**

మేడారం జాతరకు వచ్చే లక్షలాది భక్తుల ఆరోగ్య రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లను చేపట్టింది. ఒకవైపు సురక్షిత మంచినీటిని అందించడం, ముమ్మర పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టడం, జంపన్న వాగులో నీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టడంతో పాటు పెద్ద ఎత్తున వైద్య సదుపాయాలను కల్పించింది. మేడారం జాతర ప్రధాన వేదిక సమీపంలో టిటిడి కల్యాణ మండపంలో 50 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయడం, 30 ప్రాంతాల్లో ప్రత్యేకంగా మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. మొత్తం జాతరలో ఏవిధమైన ఇబ్బందులు కలుగకండా ఉండేందుకు 5192 మంది మెడికల్, పారా మెడికల్ సిబ్బందిని వైద్యఆరోగ్యశాఖ రంగంలోకి దించింది. జాతర సమయంలో 24 గంటలు వైద్య సేవలందించేందుకు 649 వైద్యాధికారులు, 154 మంది ఆయుష్ వైద్యాధికారులు, 673 నర్సింగ్ అధికారులు, 1905 ఆశ వర్కర్లు, 1111 పారామెడికల్ సిబ్బంది, 331 సూపర్వైజరి స్టాఫ్, 700 ఇతర సిబ్బందిని ప్రత్యేకంగా నియమించారు. జాతర ముగిసిన అనంతరం కూడా స్థానిక గిరిజనులకు ఏవిధమైన ఆరోగ్య సమస్యలు కలుగకుండా 10 మెడికల్ క్యాంప్స్ నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు. వీటితోపాటు, మేడారం చుట్టూ పక్కలా ఉన్న ఏటూరు నాగారం, ములుగు, పస్రా, గోవిందా రావు పేట, మంగపేట సి.ఎస్.సి. ఆసుపత్రులను పటిష్ఠపరిచారు.

**జంపన్న వాగులో సురక్షిత స్నానాలకు 325 మంది స్విమ్మర్లు, రక్షణ సిబ్బంది...**

మేడారం వచ్చే బీభక్తులు విధిగా జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరిస్తారు. ఈ జంపన్న వాగులో ప్రమాద వశాత్తూ పడి ప్రమాదాలకు గురుకాకుండా ఉండేందుకు జంపన్న వాగు పొడుగునా సురక్షితులైన స్విమ్మర్లు, సింగరేణి, ఎస్.డి.ఆర్.ఎఫ్ సిబ్బందిని మొత్తం 325 మందిని నియమించారు. వీరిలో మత్స్య శాఖ ద్వారా 210 స్విమ్మర్లు, 12 మంది సింగరేణి రెస్క్యూ టీమ్ సభ్యులు, 100 మంది ఎస్.డీ.ఆర్.ఎఫ్ టీమ్ సభ్యులున్నారు.వీరందరికీ లైఫ్ జాకెట్లు, ప్రత్యేక టీ షర్ట్స్, సెర్చ్ లైట్స్, లైఫ్ సేవింగ్ పరికరాలు అందచేశారు.

**అగ్ని ప్రమాదాలు జరగకుండా 268 సిబ్బంది...**

జాతర మొత్తం ప్రాంగణంలో ఏవిధమైన అగ్నిప్రమాదాలు జరుగకుండా రాష్ట్ర అగ్నిమాపక శాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది. 15 ఫైర్ బ్రిగేడ్స్, 12 మిస్ట్ బుల్లెట్స్, రెండు ఫైర్ ఇంజన్లను జాతర ప్రాంగణంలో మోహరించారు. మొత్తం 268 ఫైర్ సిబ్బంది విధుల్లో ఉంటారు.

## కేంద్ర బడ్జెట్‌పై టీడీపీ వ్యూహం

### ఏపీకి నిధులు రాబట్టాలని ఎంపీలకు చంద్రబాబు దిశానిర్దేశం

**అమరావతి, జనవరి 25 (నినాదం)**

త్వరలో జరగనున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ ఎంపీలకు కీలక దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రానికి అత్యధికంగా కేంద్ర నిధులు సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని ఎంపీలకు ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక ప్రాజెక్టులు, అభివృద్ధి అంశాలను పార్లమెంట్‌లో బలంగా ప్రస్తావించాలని చంద్రబాబు సూచించారు.



ముఖ్యంగా అమరావతి మౌలిక సదుపాయాల అభివృద్ధికి రెండో విడత నిధులు, పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేసేందుకు కేంద్ర సహకారం, విశాఖ రైల్వే జోన్‌కు నిధులు, వెనుకబడిన జిల్లాల అభివృద్ధి, జాతీయ రహదారుల వంటి అంశాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ఇప్పటికే అమరావతికి రూ.15 వేల కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. రెండో విడతలో కూడా ఇదే తరహా సాయం కోరుతున్నాం" అని పేర్కొన్నారు. అలాగే, "పోలవరం ప్రాజెక్టును 2027 కల్లా పూర్తి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నాము. ఆ దిశగా కేంద్రం కూడా సహకరించాలి" అని వ్యాఖ్యానించారు. కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి, అధిక నిధులు కేటాయించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఎంపీలకు సూచించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఎంపీలందరూ చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సీఎం ఆదేశాలతో, బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర ప్రయోజనాల కోసం తమ వాణిని బలంగా వినిపించేందుకు టీడీపీ ఎంపీలు సిద్ధమవుతున్నారు.

# పార్కుల అభివృద్ధితో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుంది

ఎమ్మెల్యే కేపీ వివేకానందు






**కుత్బుల్లాపూర్, జనవరి 25 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ బాలాజీ లేఔట్ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, స్థానిక కార్పొరేటర్ బిజెపి నేత రావుల శేషగిరి, మంత్రి సత్యనారాయణ, కొలు కుల జగన్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి తో కలిసి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ కార్పోరేటర్ రావుల శేషగిరి మాట్లాడుతూ పార్కుల అభివృద్ధితో మానవ సంపూర్ణ ఆరోగ్యానికి అవసరమైన స్వచ్ఛ మైన ఆక్సిజన్ లభిస్తుందని, స్థానిక ప్రజానీకానికి పరిపూర్ణమైన ఆరోగ్యం సిద్ధిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంజన్ గౌడ్, కస్తూరి బాలరాజ్, విజయరామరెడ్డి, పరుష శ్రీనివాస్ యాదవ్, గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ సాయి, విశ్వనాథ్, అర్జున్ రావు, చందు, అనూప్, నారాయణ చౌదరి, దూలప్ప, మురళీకృష్ణ, తౌర్య, జనీద్, తదితర నాయకులు బాలాజీ నగర్ కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీచిత్తారమ్మ

# దేవి జాతర బ్రహ్మోత్సవాలు

ఉత్సవాలకు హాజరై అమ్మవారిని దర్శించుకున్న పలువురు ప్రజాప్రతినిధులు





**కుత్బుల్లాపూర్, జనవరి 25 (నినాదం) :** కుత్బులా ్లపూర్ నియోజకవర్గం గాజులరామారంలో దశాబ్దాల క్రితం వెలసిన కొలిచిన భక్తుల పాలిట కొంగుబంగారంగా నిత్య పూజలు అందుకుంటున్న శ్రీ చిత్తరమ్మ దేవి జాతర బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కన్నుల పండుగగా ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారిని వేద పండితుల వేద మంత్రోచరణల మధ్య నిర్వహించారు. శ్రీ చిత్తారమ్మ దేవి జాతర బ్రహ్మోత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వేలాది మంది భక్తుల కోలాహలం మధ్య భక్తుల తమ మొక్కులు తీర్చుకొనుటకు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ చిత్తరమ్మ దేవిని దర్శించుకొనుటకు నియోజకవర్గ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ కొలను హనుమంతరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మైనంపల్లి హనుమంతరావు పార్టీ ముఖ్య నేతలతో కలిసి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు చిత్తారమ్మ దేవిని దర్శించుకొనుటకు ఆలయానికి విచ్చేసిన ప్రముఖ రాజకీయ నాయకులను ఆలయ మర్యాదలతో ఆహ్వానించి అమ్మవారి దర్శనానంతరం వారికి ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

IN THE COURT OF THE HON'BLE Ist SENIOR CIVIL JUDGE: CITY CIVIL COUR COMPLEX: AT: HYDERABAD
S.O.P No. 155 OF 2026

Between:
1. Thayi Naga Sneha
2. T. S.V. Naga Vinitha .....PETITIONERS
AND
1. The Sub-Post Master, Nallakunta Post Office.
2. The Senior Superintendent of Post Offices, Hyderabad South East Division, Hyderabad
3. All Concerned.
To;
ALL CONCERNED i.e. Respondent No.3 ...RESPONDENTS

Please take notice that the Petitioners herein have filed the above succession OP for allow the Petitioners to succeed the Bank Account balance amount of Rs. 9,93,000/- paisa together with followed by admissible interest which stood in the name of Sri Thayi Ganesh Babu, Vide Account No. 8670150631, of Nallakunta Post Office, Hyderabad South East Postal Division, Hyderabad, together with constitutional benefits, thereby the Hon'ble Court was pleased to order summons of notices to the Respondent No.3 by way of this publication.
Therefore, the Respondent No.3 i.e. All Concerned [in-rem] or any other person(s) effected have any objection must have to appear either in person or through Counsel before the Hon'ble Ist Senior Civil Judge, City Civil Court Complex, at Hyderabad District on the next date of hearing i.e. on 20-02-2026, at 10.30 a.m. with all relevant grievances, failing which matter will be decided as per the record available.

(As per the orders of the Hon'ble Ist Senior Civil Judge, C.C.C. Hyderabad)
Sd/-
SINGAM BHAGAIAH
G. NAVEEN KUMAR P. KHARJURI PRIYA
ADVOCATES
# 1-7-139, Kamalanagar, ECIL Post, Kapra, Hyderabad-500062.
Cell: 9948326474.

# ప్రభుత్వ పథకాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయి

పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేయాలి..

బీసీ ఆర్టీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**డోర్నకల్/మరిపెడ జనవరి 24(నినాదం) :** కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తాయని బీసీ ఆర్టీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని భార్గవ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మున్సిపల్ సన్నాక సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ గెలిచిన రెండు సంవత్సరాల్లోనే అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించింది కావున మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుస్తారని ధీమను వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలు అనేక మంది ఉన్న ప్రజల్లో పేరు,బలం ఉన్న నాయకుడికే పార్టీ టికెట్ కేటాయించి గెలిపించుకోవాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలలో తీసుకెళ్లి గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. పార్టీ టికెట్ ఎవరికీ కేటాయించిన అందరు సమిష్టిగా పనిచేసే గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, పార్లమెంట్ ఎంపీ బలరాం నాయక్, మహబూబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్, డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు వంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మరిపెడ మండల అధ్యక్షులు రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి నాయక్, నూకల అభినవ్ రెడ్డి, గంధసిరి అంబరీష, ఆఫ్జల్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు

**అల్వాల్, జనవరి 25( నినాదం) :** రథసప్తమి పురస్కరించుకొని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రథసప్తమి పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సూర్యప్రభ వాహనంపై పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు



# గెలుపు గుర్రాలకే టికెట్లు

నిజామాబాద్ బల్దియా ఎన్నికల ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి







**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 25 (నినాదం) :** :మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు గుర్రాలకే టికెట్లు ఇస్తామని, ఎటువంటి ప్రలోభాలకు తావులేదని నిజామాబాద్ బల్దియా ఎన్నికల ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నిక సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మున్సిపల్ ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకమని గత ఎన్నికల్లో నిజామాబాద్ జిల్లాలో మన పనితీరు ఆశించిన స్థాయిలో లేదని, ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల్లో ఓటమి పాలయ్యామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి, జిల్లా ఎన్నికల ఇంచార్జి ఉత్తమ్ కుమార్ రెడ్డి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగనుందని , మరో రెండు మూడు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కొత్త రేషన్ కార్డుల జారీ, రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ పథకాలు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గేమ్ చేంజర్ గా మారాయని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 8.5 శాతం మంది ప్రజలకు లబ్ది చేకూరుతుందని ఇది ఓటర్ల తీర్పుపై సానుకూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరో మూడేళ్ళ పాటు అత్యంత స్థిరంగా ఉంటుందని రాబోయే ఎన్నికల్లోనూ మళ్ళీ మనకే అధికారంలోకి వస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మన నిజామాబాద్ మన అభివృద్ధి అనే నినాదంతో ప్రజల్లోకి : పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్**

నిజామాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో మన నిజామాబాద్ మన అభివృద్ధి అనే నినాదంతో తాము ప్రజల్లోకి వెళ్తున్నట్లు పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని, నగర పాలక సంస్థపై కాంగ్రెస్ జండా ఎగువేయడమే లక్ష్యమని పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర మంత్రి, నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక పూర్తిగా సర్వేల ఆధారంగానే జరుగుతుందని స్పష్టం చేశారు. టికెట్ల కోసం ఎవరికి డబ్బులు ఇచ్చి ప్రలోభాలకు గురికావద్దని కార్యకర్తలకు సూచించారు. దేవుళ్ళ పేరుతో ఓట్లు అడిగే సంస్కృతి కాంగ్రెస్ పార్టీకి కాదని, కేవలం హిందూ పేరుతో ఎంపీ అయిన ధర్మపురి అరవింద్ నగర అభివృద్ధికి ఏం చేశారని ఆయన ప్రశ్నించారు. దేవుడి పేరుతో ఓట్లు అడిగే వారు అభివృద్ధిని విస్మరిస్తారని ఎద్దేవా చేశారు. బీజేపీ నాయకులు అబద్దాలను ప్రచారం చేస్తూ ప్రజల మధ్య విషం నింపుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి బీజేపీ ఎంత దూరమో, మజ్లీస్ పార్టీ కూడా అంతే దూరమని ఆయనే కీలక వ్యక్తం చేశారు. కులం, మతం పేరిట ప్రజల జీవితాలను విచ్చిన్నం చేస్తానంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని మహేష్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు, ముఖ్య కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

**అభ్యర్థుల ఎంపిక పారదర్శకంగా ఉంటుంది : రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్**

అభ్యర్థుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ప్రజల్లో చెప్పుకొని సులువుగా గెలవచ్చని, అభ్యర్థుల ఎన్నిక సర్వే ప్రకారమే జరుగుతుంది టికెట్లు ఆశించేవారు వార్డులోనే ఉండి ప్రచారం చేసుకోవాలన్నారు. నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని, గత పార్లమెంట్ ఎన్నికల ఉత్సాహాన్ని మున్సిపల్ ఎన్నికల్లోనూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. ప్రతి వార్డులో పార్టీ క్యాడర్ సమన్వయంతో పనిచేయాలని, గత పదేళ్లలో జరగని అభివృద్ధిని ఈ రెండు ఏళ్లల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలెక్కించిందని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మైనారిటీలు ,బడుగు బలహీన వర్గాల పక్షాన ఉంటుందని, మున్సిపల్ ఎన్నికల్లో వీరందరి మద్దతుతో మెజారిటీ స్థానాలను గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

**"ఐక్యతతోనే విజయం సాధ్యం : ప్రభుత్వ సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**

జిల్లాలోని నాయకులందరూ విభేదాలు పక్కన పెట్టి ఒకే తాటిపైకి రావాలని, మున్సిపల్ ఎన్నికలు మన ప్రభుత్వ పనితీ రుకు నిదర్శనమని ప్రభుత్వ సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. ప్రతి కార్యకర్త సోషల్ మీడియా ద్వారా, ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం చేస్తున్న పనులను వివరిం చాలన్నారు. నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటుందనే నమ్మకం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ఎమ్మెల్సీ బలమూరి వెంకట్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, మైనింగ్ కార్పేరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్, నగర అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ తదితరులున్నారు.

# అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా

ధర్మపురి మున్సిపల్ పరిధిలో 2.54 కోట్ల పనులకు శంకుస్థాపన

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి ప్రతినిధిజనవరి 25 ( నినాదం ) :** రాష్ట్ర ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ధర్మపురి లో అభివృద్ధి అంటే ఏమిటో రానున్న పుష్కరాలలోపు చూపిస్తామని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మున్సిపల్ పరిధిలో ఆదివారం రూ. 2కోట్ల 54 లక్షల అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపన చేసారు. రానున్న గోదావరి పుష్కరాలను తెలంగాణలో దక్షిణ భారత కుంభమేళా తరహాలో నిర్వహించేందుకు అన్ని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. పట్టణంలో షాది ఖానా భూమి పూజ, 8వ వార్డులోని పోచమ్మ ఆలయ నిర్మాణ భూమి పూజ, మసీద్ మిగులు పనులు, నూతన ఎస్సీ కమ్యూనిటీ హాల్, పెద్దమ్మ గుడి మిగులు పనులు, తెనుగువాడ పోచమ్మ ఆలయ ప్రహరీ గోడ, 10వ వార్డులోని సాఫియా మసీద్ మిగులు పనులు, 1వ వార్డులోని పోచమ్మ ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అన్ని కుల సంఘాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పలు రకాల పథకాలను ప్రవేశపెట్టిందని వాటితో పాటు స్థానికంగా కుల సంఘాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసామని మంత్రి తెలిపారు. నూతన ఆర్యవైశ్య భవన, స్వర్ణకార, పద్మశాలి, బ్రాహ్మణ కర్మ, మున్నూరు కాపు, మేర, మ్యాదరి, అంబేద్కర్ సంఘ భవనాలు, దుర్గ కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు భూమి పూజలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రానున్న గోదావరి పుష్కరాలకు ఆరు నెలల ముందుగానే పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ధార్మిక క్షేత్రమైన ధర్మపురిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ఆగమ శాస్త్రం ప్రకారం స్థానికుల సలహాలు సూచనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనభట్ల దినేష్, అన్ని కుల సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో ఉత్తమ కృషికి రాష్ట్ర స్థాయి అవార్డు

**కరీంనగర్ ,జనవరి 25(నినాదం) :** జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర స్థాయి వేడుకల్లో కరీంనగర్ జిల్లాకు మరో విశిష్ట గౌరవం దక్కింది. ఎన్నికల నిర్వహణలో వినూత్న ఓటర్ల అవగాహన కార్యక్రమాలు, శిక్షణ, సామర్థ్యాభివృద్ధి రంగంలో చేసిన ఉత్తమ కృషికి గాను కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికయ్యారు. హైదరాబాద్?లో రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఈ అవార్డును కలెక్టర్ స్వీకరించారు. కలెక్టర్ దిశా నిర్దేశంలో ఎన్నికల ప్రక్రియలో కీలక పాత్ర వహించే ఎన్నికల అధికారులు, సహాయక అధికారులు, పోలింగ్ సిబ్బంది, పరిశీలకులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్నికల నిబంధనలు, విధివిధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించడం, సిబ్బంది నైపుణ్యాలను మెరుగుపరచడం,




పారదర్శకతతో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు చేపట్టడం ఈ అవార్డుకు ప్రధాన కారణంగా నిలిచాయి. అలాగే, వినూత్న ఓటర్ల అవగాహన కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజాస్వామ్యంపై ప్రజల్లో నమ్మకం పెంపొందించడంలో జిల్లా ఎన్నికల యంత్రాంగం విశేషంగా కృషి చేసింది. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, జిల్లా యంత్రాంగం, ఎన్నికల అధికారులు, సిబ్బంది అందరి సమష్టి కృషి వల్లే ఈ అవార్డు సాధ్యమైంది" అని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన ప్రతి ఒక్క అధికారికి అభినందనలు తెలిపారు. ఈ అవార్డు జిల్లా ఎన్నికల యంత్రాంగం ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి, సుశిక్షిత సిబ్బందితో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించగల సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తోందని అధికారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# సబిత ఇంద్ర రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నవీన్ ముదిరాజ్



**రాజేంద్రనగర్, జనవరి 25 (నినాదం) :** మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి, శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుంచి టిఆర్ఎస్ పార్టీలోకి తమ అనుచరులతో నవీన్ ముదిరాజ్ చేరారు. శనివారం కిస్మత్పూర్ ఓంనగర్ కమిటీ హాల్ లో బిఆర్ఎస్ కండువా వేసి నవీన్ ముదిరాజును పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో శాసన సభ్యురాలుగా ఉన్నప్పుడు రాజేంద్రనగర్ నియోజకవర్గం లో లంగర్ హౌస్ ఫ్లై ఓవర్, హైదర్ షాకోట్ రోడ్డు, నార్సింగ్ రోడ్లను అభివృద్ధి చేశామని ఆమె తెలియజేశారు. గత పది సంవత్సరాలు గవర్నమెంట్ లో ఉన్న స్థానిక శాసనసభ్యులు టిఆర్ఎస్ గవర్నమెంట్ లో జరిగిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయని, కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలో వచ్చిన తర్వాత ఇప్పటివరకు రాజేంద్రనగర్ నియోజకవర్గం లో ఒక్క అభివృద్ధి పని జరగలేదని తెలియజేశారు. స్వామి గౌడ్ మాట్లాడుతూ హైదర్షకోట్ చాలా వెనుకబడిన ప్రాంతంలో ఉండేదని ఆ మూసి ప్రవాహం దాటాలంటే ఇబ్బందికరంగా ఉన్న రోజులలో హరీష్ రావుతో మాట్లాడి బ్రిడ్జి వేయించడం జరిగిందని ఆయన తెలియజేశారు. కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నియోజకవర్గం అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని చెప్పడం జరిగింది ఇప్పటివరకు ఏ ఒక్క అభివృద్ధి పని జరగలేదని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ లతా ప్రేమ్ గౌడ్, బండ్లగూడ అధ్యక్షుడు రాజకుమార్, నవీన్ ముదిరాజు, రాములు, బేగ్, తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు ఎమ్మెల్సీ మల్క కొమరయ్య అభినందనలు

పద్మశ్రీలు వారి సేవలకు దక్కిన నిజమైన గౌరవం

విభిన్న రంగాల్లో తెలంగాణ ప్రతిభ జాతీయ గుర్తింపు

భవిష్యత్ తరాలకు ప్రేరణగా పద్మశ్రీలు



**హైదరాబాద్, (నినాదం):** 2026 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ పురస్కారాలలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఏడుగురు ప్రముఖులు పద్మశ్రీ అవార్డులకు ఎంపిక కావడం పట్ల బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య హర్షం వ్యక్తం చేశారు. మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 131 మంది ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలు ప్రకటించగా, అందులో తెలంగాణ నుంచి ఏడుగురు పద్మశ్రీ అవార్డులు పొందడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. విభిన్న రంగాల్లో తెలంగాణ ప్రతిభకు జాతీయ గుర్తింపు సైన్స్?, వైద్యం, కళలు, పశుసంవర్ధక వంటి రంగాల్లో అసాధారణ ప్రతిభను చాటి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం అత్యంత అభినందనీయమని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య అన్నారు. సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో విశిష్ట పరిశోధనలు చేసిన గడ్డమానుగు చంద్రమౌళి, కృష్ణమూర్తి బాలసుబ్రహ్మణియన్? మరియు కుమారస్వామి తంగరాజ్, ప్రముఖ సర్జన్ గూడూరు వెంకట్ రావు, ప్రముఖ క్యాన్సర్ నిపుణులు పాలకొండ విజరు ఆనంద్ రెడ్డి (వైద్య విభాగం), దీపికా రెడ్డి (కళా రంగం), రామారెడ్డి మామిడి (పశుసంవర్ధక విభాగం) గార్లకు పద్మశ్రీ పురస్కారాలు లభించడం వారి మేధస్సుకు దక్కిన గౌరవమని తెలిపారు.

వారికి లభించిన ఈ పద్మశ్రీ పురస్కారాలు భవిష్యత్ తరాలకు గొప్ప స్ఫూర్తిగా నిలవడమే కాకుండా, మరింతమంది వివిధ రంగాల్లో సేవలందిస్తూ తెలంగాణ ఖ్యాతిని, దేశ కీర్తిని మరింత ఇనుమడింపజేసేలా ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు.

## మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని పరామర్శించిన నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, జనవరి 25 (నినాదం) :** మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పరామర్శించారు. హైదరాబాదులోని బేగంపేట్ సన్ షైన్ ఆసుపత్రిలో స్వల్ప అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డిని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ రెడ్డిని ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని నిరంజన్ రెడ్డి ఆకాంక్షించారు.

# ఒకే దేశం – రెండు చట్టాలు?

## రాజకీయ ఒత్తిడిలో నలిగిపోతున్న న్యాయం!



భారతదేశం వలసవాద సంకెళ్లను తెంచుకుని, సార్వభౌమత్వ దేశంగా అవతరించిన వేళ దేశ ప్రజలందరికీ సమానత్వం, సౌభ్రాతృత్వం సిద్ధిస్తాయని రాజ్యాంగ నిర్మాతలు కలలు కన్నారు. కానీ స్వతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా, నేటికీ క్షేత్రస్థాయిలో సామాన్యుడికి ఎదురవుతున్న అనుభవాలు ఆ కలలను ఛిన్నాభిన్నం చేస్తున్నాయి. చట్టం ముందు అందరూ సమానమని రాజ్యాంగం ప్రవచిస్తున్నా, అది ఆచరణలోకి వచ్చేసరికి నిందితుడి సామాజిక హోదాను, రాజకీయ పలుకుబడిని బట్టి తన రూపాన్ని మార్చుకుంటోంది. ఈ దేశంలో సామాన్యుడికి ఒక న్యాయం, రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో ఉన్న రాజకీయ నాయకులకు మరో న్యాయం, అధికారులకు ఇంకో న్యాయం అమలు కావడం అనేది ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధం. వ్యవస్థలను రక్షించాల్సిన అధికారులే రాజకీయ యజమానుల కనుసన్నల్లో పనిచేస్తూ, బాధితుల గోడును వినకపోవడం వల్ల సామాన్యుడు వ్యవస్థపై నమ్మకాన్ని కోల్పోయే ప్రమాదం ఏర్పడింది. చట్టం అందరికీ సమానంగా లేనప్పుడు మనకు నిజమైన స్వతంత్రం వచ్చిందని ఎలా అనుకోగలం? సామాన్యుడికి సమాన హక్కులు కేవలం కాగితాల మీద కనిపిస్తున్నాయే తప్ప క్షేత్రస్థాయిలో ఎక్కడ ఉన్నాయనేది నేటికీ జవాబు లేని ప్రశ్న. ఇదేనా మనం ఆశించిన ప్రజాస్వామ్య దేశం?

**అధికార గర్వం – అణగారిన వర్గాల ఆత్మఘోష**

నేటికీ దళితులు మరియు గిరిజనులపై జరుగుతున్న అమానవీయ దాడులు మన నాగరికతకు మాయని మచ్చగా మిగిలాయి. కేవలం ఆత్మగౌరవం కోసం పోరాడాడనో, లేదా సమాజంలో సమానంగా బతకాలని ఆశించాడనో అణగారిన వర్గాల మీద దాడులు చేయడం, వారిని సామాజికంగా బహిష్కరించడం వంటి ఉదంతాలు నిత్యం వార్తల్లో కనిపిస్తూనే ఉన్నాయి. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు రక్షణ కవచంలా నిలవాల్సిన పోలీస్ యంత్రాంగం, తరచుగా అధికార పార్టీల లేదా స్థానిక బలవంతుల ఒత్తిళ్లకు తలొగ్గి నేరస్థులకు కొమ్ముకాస్తోంది. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేయడంలో జాప్యం చేయడం, రాజకీయ ఒత్తులకు తలొగ్గి నిందితులను అరెస్ట్ చేయకపోవడం లేదా విచారణను నీరుగార్చి నిందితులకు వెసులుబాటు కల్పించడం వంటి చర్యలు చట్టం యొక్క పవిత్రతను దెబ్బతీస్తున్నాయి. అధికారుల బదిలీలు, పదోన్నతులు రాజకీయ నాయకుల చేతుల్లో ఉండటం వల్ల, నిజాయితీ గల అధికారులు సైతం తమ గొంతును నొక్కుకుని పాలకుల అజెండాను అమలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. ఈ రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి చట్టం పనిచేయనప్పుడు అది ప్రజాస్వామ్యానికే ప్రమాదంగా మారుతుంది. చట్టం తన పని తాను చేయనప్పుడు ఆ దేశంలో స్వతంత్రం కేవలం కాగితాలకే పరిమితం అవుతుంది.

**మార్పు ఎక్కడ రావాలి – పరిష్కార మార్గాలు**

న్యాయం కేవలం మాటల్లో కాకుండా చేతల్లో కనిపించాలంటే వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు రావాలి. మొదటగా పోలీసు స్వయంప్రతిపత్తి అత్యంత కీలకం. పోలీసు వ్యవస్థపై రాజకీయ జోక్యం లేకుండా 'పోలీసు సంస్కరణలు' తక్షణమే అమలు చేయాలి. అప్పుడే అధికారులు ఎవరికీ భయపడకుండా నేరస్థులను చట్టం ముందు నిలబెట్టగలరు. అదేవిధంగా, దళితులు మరియు గిరిజనులపై జరిగే దాడుల విషయంలో త్వరితగతిన విచారణ జరగాలి. దీనికోసం ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి, కేవలం ఏడాదిలోపే తీర్పు వచ్చేలా చట్టపరమైన కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. శిక్ష పడటంలో జరిగే ఆలస్యం నేరగాళ్లలో భయాన్ని పోగొడుతోంది, కాబట్టి వేగవంతమైన న్యాయం నేరాల నియంత్రణకు మొదటి మెట్టు కావాలి. అయితే, కేవలం చట్టం మరియు శిక్షలు మాత్రమే సమాజంలో పూర్తి మార్పును తీసుకురాలేవు. దీనికి సామాజిక బాధ్యత కూడా తోడవాలి. కుల వివక్షకు వ్యతిరేకంగా సమాజంలో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆలోచనా దృక్పథంలో మార్పు రావాలి. చదువుకున్న యువత మరియు సామాజిక కార్యకర్తలు వివక్షకు వ్యతిరేకంగా చైతన్యం తీసుకురావాలి.

**సమానత్వమే అసలైన గణతంత్రం**

ఈ దేశంలో నిజమైన ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటే చట్టం అనేది రాజకీయ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు సమానంగా ఉండాలి. రాజకీయ నాయకులకు ఒక న్యాయం, సామాన్య ప్రజలకు మరో న్యాయం అనే ద్వంద్వ నీతి నశించినప్పుడే రాజ్యాంగ ఆశయాలు నెరవేరుతాయి. నేరస్థుడు ఏ పదవిలో ఉన్నా, ఎంతటి రాజకీయ బలగం ఉన్నా చట్టం తన పని తాను నిష్పక్షపాతంగా చేసుకుపోవాలి. బాధితుడు ఏ సామాజిక వర్గానికి చెందినవాడైనా అతనికి అందాల్సిన న్యాయం రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా, వేగంగా అందాలి. పోలీసులు పాలకుల కనుసన్నల్లో కాకుండా రాజ్యాంగం పట్ల జవాబుదారీతనంతో వ్యవహరించినప్పుడే వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలుగుతుంది. ఎప్పుడైతే ఒక సామాన్య పౌరుడు తన హక్కుల కోసం భయం లేకుండా పోరాడగలుగుతాడో, ఎప్పుడైతే చట్టం నిందితుడి హోదాను చూడకుండా అతను చేసిన నేరాన్ని మాత్రమే చూసి శిక్షిస్తుందో, అప్పుడు అందరికీ నిజమైన స్వతంత్రం వచ్చినట్టు భావించొచ్చు. చట్టం ముందు అందరూ సమానమే అన్న సూత్రం మాటల్లో కాకుండా చేతల్లో కనిపించినప్పుడే ఈ దేశానికి, ప్రజాస్వామ్యానికి నిజమైన గౌరవం దక్కుతుంది. ఇదే మన అసలైన గణతంత్రం మరియు మనం చెప్పుకోదగ్గ నిజమైన గణతంత్ర శుభాకాంక్షలు.



**–వెంక గారి భూమయ్య,**
**సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ**
**9848559863**

# తెల్లారితే...తెల్లారితే....

నింగిలో సూర్యునికి పోటీగా
నేల మీద మూడు రంగుల జెండాలు ఉదయిస్తాయి
నినాదాల్లో మాత్రమే నిలుస్తూ
ఆచరణలో హత్యగావించబడుతున్న గణ రాజ్యాంగపు ర్యాలీలు
దేశం వీధివీధుల్లో...
సిలువేయబడ్డ యేసుక్రీస్తును ఈడ్చుకుపోయినట్టు
తలలేని శంభూకుడి మొండాన్ని పల్లకీపై ఊరేగించినట్టు
ప్రతి ఏడాది ఈ దినం సాగిపో...తుంటాయి

రాజ్యాంగమా...
నీవు గొంతులేనోళ్ల గొంతువవుతావనుకున్నా కానీ...
నీవు అధికారపు పంజరంలో చిలకవి
అధికారము గొంతే నీ గొంతుగా మారుతుందిపుడు
ఈడ సాగుతున్న తంతిదే నీవు పుట్టినప్పటి నుండి

నూకలు బుక్కాక కోళ్లు కొక్కొక్కో అని కూడా అనవు
ప్రజలను నూకలు బుక్కిన కోళ్ళలిగా ఉంచుడెట్లాగో
ఏలికలు చేసిన ఆలోచనలు వల్లించడం
ఏలికల ఎలుకలకు ధాన్యం గుమ్ములను కట్టబెడుతుంటే
కళ్ళు మూసుకుని తలలు ఊపడం
అడిగిన వాళ్ళను అండాసెల్ లో బంధించడం
అయిన వారిని అర్ధరాత్రి విడిపించడం నీ పవిత్ర విధిప్పుడు

నీవు అప్పుడప్పుడైనా గొంతునిస్తున్నావని
నీ స్వరపేటిక తెంపుతున్నారు
గొంతులేకున్నా...
రాజ్యంలో రాజుల రంకును జూసి
నీవు రెక్కలిదిల్చి మమ్ముల అలెర్ట్ చేస్తున్నావని
ఇప్పుడు ఈకలు పీకి నీ రెక్కలిరుస్తున్నారు
కానీ వారికింకా భయంగానే ఉంది

మొత్తంగా నీ ఊపిరి తీయడమెట్లానో తెలియక
వారికి ఊపిరాడటం లేదు
నీ కుత్తికను ముట్టుకోవాలనే ఆలోచన జేసినా
వారి కుర్చీలు కూలుతాయని తెలుసు మరీ...

రాజ్యాంగమా...
నీవు బలమైన ఏనుగువే
అయినంత మాత్రాన ఏ లాభం
మావటి చేతిలో ములుగర్ర నిన్ను ఆడిస్తున్నపుడు

తెల్లారితే...
జెండా నుండి రాలిన పూలు వాడినట్టే
జెండా కర్రకేసిన రంగులు వెలిసినట్టే
ఈ దేశ ప్రజల బతుకులు.

- ఎడ్ల.వి, జిల్లా ప్రధాన కార్యదర్శి
ఉమ్మడి వరంగల్ జిల్లా
సెల్:8464030808

# తెలుగు దనానికి నిలువెత్తు చిరునామా గుమ్మడి

## క్యారక్టర్ యాక్టర్ గుమ్మడి వెంకటేశ్వరరావు వర్ధంతి



**తెలుగు సినిమా ప్రేక్షకులకు సుపరిచితమైన నటుడు గుమ్మడి. ఎన్టీఆర్ ఏఎన్నార్ ఎస్వీ రంగారావు, చిత్తూరు నాగయ్య లాంటి నాటి అగ్ర శ్రేణి నటులతో నటించి ప్రత్యేక గుర్తింపు పొందిన గుమ్మడి వేంకటేశ్వర రావు తెలుగు సినిమా చరిత్రలో ప్రత్యేక పేజీలు కలిగి ఉన్నారు. ప్రత్యేక పంచె కట్టు ఉత్తరీయం, సాంప్రదాయ దుస్తులతో అచ్చ తెలుగు వారిగా చిరస్థాయిగా నిలిచి పోయారు. ప్రశాంత వదనంతో, చెరగని చిరునవ్వుతో, తెలుగు దనానికి నిలువెత్తు చిరునామాగా కనిపించే మహామనిషి, శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు. అయిదు దశాబ్దాల పాటు తెలుగు చలన చిత్ర రంగంలో విభిన్న పాత్రలను పోషించి, తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంచేత 'రఘుపతి వెంకయ్య' అవార్డును స్వీకరించారు. దాదాపుగా 500 లకు పైగా సినిమాలలో నటించారు.**

తండ్రిగా, అన్నగా, మామగా, జమీందారుగా, పోలీసు అధికారిగా,ప్రతినాయకునిగా, సాంఘిక పాత్ర లు, జానపదాలలో రాజుగా, మంత్రిగా, రాజగురువుగా విభిన్నపాత్రలు, పౌరాణికాలలో బలరామునిగా కర్ణుడిగా, దుర్యోధనునిగా, నటించి నాటి మేటి నటులు ఎన్.టి.రామారావు, నాగేశ్వరరావు, ఎస్,వి రంగారావు గార్లతో సమ ఉజ్జీగా ఉత్తమమైన నటన ప్రదర్శించి "శభాష్" అనిపించుకున్న నటుడు గుమ్మడి. తెలుగు సినిమా రంగంలో అతి చిన్న వయసులో అతి పెద్ద పాత్రలు ధరించి అలవోకగా ప్రేక్షకులను మెప్పించిన మహానటులు గుమ్మడి జులై91927న గుంటూరు జిల్లా తెనాలికి దగ్గర లోని "రావికంపాడు"గ్రామంలో సాధారణ రైతు కుటుంబంలో తల్లిదండ్రులకు మొదటి సంతానంగా జన్మించారు. ఎనిమిదవ తరగతి చదువుతున్న రోజులలోనే, ఉపాధ్యాయుని ఆదేశంతో పేదరైతు అనే నాటకంలో వయోవృద్ధుడైన రైతు పాత్రను పోషించారు. అదృష్ట దీపుడు (1950) ద్వారా సినీ జీవితం ప్రారంభించారు. దానిలో గుమ్మడి పాత్ర ముక్కామలకుఅసిస్టెంట్. రెండవ సినిమా, నవ్వితే నవరత్నాలు. మూడవ సినిమా పేరంటాలు, 4వ సినిమా ప్రతిజ్ఞ. వీటన్నిటిలో చిన్న చిన్న పాత్రలు మాత్రమే లభించాయి. తర్వాత తోడుదొంగలు'(1954), 'మహా మంత్రి తిమ్మరుసు' (1962) సినిమాలు గుమ్మడికి నటుడిగా మంచి పేరు తెచ్చిపెట్టాయి. 'తోడుదొంగలు' కు రాష్ట్రపతిబహుమతిరాగా, 'మహామంత్రి తిమ్మరుసు'



లో ఆయన నటనకు జాతీయ స్థాయిలో ఉత్తమ సహాయ నటుడిగా బహుమతి వచ్చింది. 'మాయా బజార్' (1957), మాయింటి మహా లక్ష్మి(1959), కులదైవం(1960),కులగోత్రాలు(1962), జ్యోతి (1977),నెలవంక(1981),మరోమలుపు (1982), ఏకలవ్య(1982),ఈ చరిత్ర ఏ సిరాతో (1982),గాజు బొమ్మలు(1983), పెళ్ళి పుస్తకం (1991) మంచి పేరు తెచ్చాయి.

సినీరంగంలో మృదుభాషిగా, సహృదయుడుగా పేరు తెచ్చుకున్న గుమ్మడి పుస్తక ప్రేమికుడు. సమయము దొరికినప్పుడు మంచి పుస్తకాలను చదివే రసజ్ఞుడు. గుమ్మడి అభిరుచిని గమనించి, అయన రస హృదయానికి స్పందించి, జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, ప్రఖ్యాత కవి, సి. నారాయణ రెడ్డి ఒక కావ్యమును అంకిత మివ్వడం సామాన్య విషయం కాదు. గుమ్మడి వంటి మహానటుని 50 సంవత్సరాల సుదీర్ఘ నటనా రంగంలో సాధించిన ఘనతకు గుర్తింపుగా, తిమ్మరుసు పాత్రకు పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం వారు "కళాప్రపూర్ణ బిరుదుతోను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు "రఘుపతి వెంకయ్య" అవార్డు తోను సత్కరించారు. ఆయన 3 సార్లు నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ జ్యూరీ మెంబర్ గాను, 2 సార్లు నంది అవార్డ్స్ కమిటి సభ్యులుగాను నియమించ బడటం మరియే నటుడికి దక్కని గౌరవం దక్కించుకున్న వ్యక్తి.

ఎందరో నటులను ప్రోత్సహించారు. కొన్ని చిత్రాలలో నటించినా, నిర్మాతల నుండి పారితోషికాలు తీసుకోలేదని చెపుతారు. అజాత శత్రువు,స్నేహ పిపాసి, పుస్తక పఠ నాభి లాషి, మానవత్వం పరిమళించే మూర్తి, ప్రతిభ ఎవరిలో ఉన్నా, గుర్తించి ప్రోత్సహించిన మహా నటుడు శ్రీ గుమ్మడి 26 జనవరి 2010 న కన్ను మూశారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్...**
**9440595494**

# భీష్మాష్టమి

మాఘ శుక్ల సప్తమి మొదలు ఏకా దశి వరకు గల 5రోజులను భీష్మ పంచకాలుగా భావిస్తారు. భారత యుద్ధం సమయంలో క్షతగాత్రుడై, దక్షిణా యనంలో ప్రాణం వదలడానికి ఇష్టంలేని భీష్ముడు ఉత్తరాయణం వచ్చే వరకూ,అంపశయ్యపై పరుండి ఉండి, మాఘ శుక్ల సప్తమి నుండి ఐదు రోజులలో రోజు కొక ప్రాణాన్ని విడనాడారని చెపుతారు.కాలనిర్ణయ చంద్రిక,నిర్ణయ సింధు, ధర్మసింధు, కాల మాధవీయం మున్నగు గ్రంథాలు మాఘ శుద్ధాష్టమిని భీష్మ నిర్యాణ దినంగా చెపుతున్నాయి. కార్తీక బహుళ అమావాస్యనాడు భారత యుద్ధ ప్రారంభ దినంగా భావించబడుతుంది. కార్తీకమాసంలో రేవతీ నక్షత్రం నాడు శ్రీకృష్ణుడు, కౌరవుల వద్దకు రాయబా రానికి పయనమైనట్లు భారతంలో ఉంది. కార్తీక పౌర్ణమినాడు కృత్తికా నక్షత్రం అవుతుంది.

కృత్తికా నక్షత్రానికి మూడవ పూర్వపు నక్షత్రం రేవతి. ఆనాటి గణనలో రేవతీ నక్షత్రం శుద్ధత్రయోదశి అవ్వుతుంది. రాయబారిగా వెళ్ళిన కృష్ణుడు హస్తినా పురంలో కొద్ది రోజులున్నాడు. వసూ కర్ణు నితో మాట్లాడాడు. సదరు సంభాషణలో శ్రీకృష్ణుడుజ్యేష్ఠా నక్షత్రంతో కూడిన అమావాస్య నాడు యుద్ధం ప్రారంభం కాగల దని కర్ణునికి చెపుతాడు.భీష్ముడు అంశయ్యపై యాభై ఎనిమిది రోజులు ఉన్నట్లు భారతంలో స్పష్టపరచ బడింది. భీష్మాచార్యులు యుద్ధం చేసింది పదిరోజులు. భారతయుద్ధం ప్రారంభమైన కార్తీక బహుళ అమావాస్య నుండి 68 రోజులు లెక్కిస్తే వచ్చేది మాఘ శుద్ధాష్టమి. అదీగాకభారత యుద్ధ ప్రారంభంలో అర్జునుడు బంధు వధకు శంకిస్తాడు. ఆ సందర్భం లోనే శ్రీకృష్ణుడు, విజయునికి తత్త్వోపదేశం చేస్తాడు. ఆఉపదేశమే భగవద్గీత. ఈ ఉపదేశం యుద్ధం ప్రారంభ దినాన జరిగింది.ఆదినాననే గీతా జయంతి (భగవద్గీత పుట్టినదినం)గా జరపడం కొన్ని చోట్ల ఉంది. కనుక మాఘ శుక్లపక్షఅష్టమియే భీష్మ నిర్యాణ దినంగా భావిస్తారు.



మహాతపస్వి అయిన భీష్ముడు పితృ భక్తికి, ఇచ్చినమాట నిలబెట్టు కోవడానికి, శౌర్యసంపదకు ఓ గొప్ప ఉదాహరణ. అపారమైన శాస్త్రవిజ్ఞానాన్ని, ధర్మతత్వాన్ని, పరమాత్మతత్వాన్ని కూడా చక్కగా అవగ తం చేసుకున్నాడు.అంపశయ్య మీద ఉన్న పుడు కృష్ణ భగవానుడి ప్రోత్సాహంతోనే ధర్మరాజుకు గొప్ప జ్ఞానాన్ని ప్రబోధిం చాడు. వర్ణాశ్రమ ధర్మాలు, రాజ ధర్మాలు, ఆపద్ధర్మాలు, మోక్షధర్మాలు, శ్రాద్ధ ధర్మాలు, స్త్రీధర్మాలు, దాన ధర్మాలు, ఇలాంటి ఎన్నెన్నో ధర్మాలను గురించి ధర్మరాజుకు ఉన్న ధర్మసందేహా లన్నింటినీ తీర్చి సమా ధానాలిచ్చాడు భీష్ముడు.ఆనాడు ధర్మరా జుకు ఉపదే శించిన విష్ణు సహస్రనామాలుఈనాటికీ ప్రజల నాలుకల మీద నానుతూనే ఉన్నాయి.

పద్మపురాణంలో, హేమాద్రి వ్రత ఖండంలోభీష్మాష్టమి గురించి చెప్పబ డింది. భీష్మాష్టమి రోజున భీష్మునికి తిలాంజలి సమర్పించే వారికి సంతాన ప్రాప్తి కలుగుతుందని విశ్వాసం.ఈనాడు భీష్మ నికి తర్పణం విడవాలని స్మృతి కౌస్తుభం తెలుపుతున్నది. కృత్యసార సముచ్చయా ధారంగా భీష్మాష్టమి శ్రాద్ధదినం. భీష్మ ద్వాదశి వ్రతం ఈదినాననే ప్రారంభిస్తా రని నిర్ణయ సింధువు స్పష్ట పరుస్తున్నది.

భీష్మాష్టమి భారత దేశమంతటా జరుపుకోవాల్సిన పర్వమని వ్రతోత్సవ చంద్రిక సూచిస్తున్నది. కొందరు పంచాం గకర్తలు ఈనాటి వివరణలో నందినీ పూజ, భీష్మాష్టమిగా పేర్కొంటారు. "వైయా ఘ్ర సద్య గోత్రాయ సాంకృత్య ప్రవరా యచ, అపు త్రాయ తదామ్యే తజ్జలం భీష్మాయవర్మణే, వసూ నామావతారాయ శంతనోరాత్మ జాయచ, అర్ఘ్యం దదామి భీష్మాయ ఆబాల బ్రాహ్మచారిణే". అంటూ ఈదినం నాడు భీష్ములకు తర్పణం విడవా లని అమాదేర్ జ్యోతిషి పేర్కొంటున్నది.ఈనాడు తర్పణం శ్రాద్ధం చేసినవారికి సంవత్సర పాపం నశిస్తుందని భావన.

**- రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్, ఇండిపెండెంట్,**
**జర్నలిస్ట్, కాలమిస్ట్... 9440595494**

# ఓటుతో మొదలై అసమానతల నిర్మూలనే నిజమైన దేశభక్తి!

## మన దేశ రాజ్యాంగ ఆశయాలు ప్రజాస్వామ్య వాస్తవాలు

భారత రాజ్యాంగం వ్యక్తి గౌరవాన్ని కాపాడుతూ,అన్ని రకాల అసమానతలను నిర్మూలించి ప్రతి పౌరునికి ఆర్థిక-సామాజిక, రాజకీయన్యాయం అందించాలన్న సంకల్పంతో రూపుదిద్దుకుంది.ప్రజాస్వామ్య పాలన లక్ష్యం 'శ్రేయో రాజ్యం' నిర్మాణమే.అయితే ఈరాజ్యాంగ ఆశ యాలు ఎంతవరకు అమలవుతున్నాయి అన్న ప్రశ్న నేడు సమాజాన్ని వెంటాడుతోంది. స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలకు చేరువవుతున్నా, ప్రభుత్వ విధానాలు జాతీయ వనరులపై కొద్దిమంది ఆధిపత్యాన్ని పెంచిన సందర్భాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్రగతి ఫలాలు సమానంగా పంచబడకపోవడం వల్ల పేదలు, అణగారిన వర్గాలు మరింత దోపిడీకిగురవుతున్నాయి.

జాతి సంపద కొద్దిమంది సంపన్నుల చేతుల్లో కేంద్రీకృతమవడం ప్రజాస్వామ్య మౌలిక సూత్రాలకు విరుద్ధం. ఆర్థిక,సామాజిక,రాజకీయ సమన్యాయం సాధించకపోవడం వల్ల పేదరికం, నిరుద్యోగం, లింగ వివక్ష, అవినీతి, రైతుల ఆత్మహత్యలు వంటి సమస్యలు ఇప్పటికీ పరిష్కార దశకు చేరకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీసే ప్రమాదాన్ని కలిగిస్తోంది.

**ప్రజాస్వామ్యం అంటే కేవలం ఎన్నికలు మాత్రమే కాదు–**

అది నిత్యజాగ్రత్తతో నిలబడే వ్యవస్థ. ప్రజలు మౌనంగా ఉన్నప్పుడు ప్రజాస్వామ్యం బలహీనమవు తుంది. భారతదేశంలో స్వేచ్ఛ-స్వాతంత్ర్యాల మనుగడకు,దేశ ప్రగతికి బాధ్యతాయుత ప్రజాస్వామ్య పాలన పునాది రాయి.గణతంత్ర దినోత్సవం కేవలం ఒక జాతీయ వేడుక మాత్రమే కాదు,భారత ప్రజాస్వామ్య ఆత్మను, రాజ్యాంగ సంకల్పాన్ని, పౌరుల హక్కులు-బాధ్యతల సమతుల్యతను గుర్తు చేసే మహత్తర సందర్భం.స్వేచ్ఛ, స్వాతంత్ర్యం మన జాతికి సంక్రమించిన జన్మహక్కులు. అయితే ఈ రెండూ విడివిడిగా ఉండలేవు. స్వేచ్ఛ వ్యక్తిగతమైనదైతే, స్వాతంత్ర్యం సామాజికమైనది. స్వాతంత్ర్యం లేకుండా స్వేచ్ఛ అర్థం కోల్పోతుంది. స్వేచ్ఛ లేని స్వాతంత్ర్యం ఖాళీ నినాదంగా మిగులుతుంది. బాధ్యతతో కూడిన స్వేచ్ఛే నిజమైన



స్వాతంత్ర్యానికి ప్రతీక.ప్రజాస్వామ్య వ్యవస్థ సజావుగా నడవాలంటే పౌరులు హక్కులతో పాటు బాధ్యతలను కూడా సమానంగా స్వీకరించాలి.ఈ సమన్వయంపైనే దేశ సామాజిక, రాజకీయ స్థిరత్వం ఆధారపడి ఉంటుంది. నిజమైన దేశభక్తి అంటే నినాదాలు కాదు,బాధ్యతాయుత పౌర జీవనమే.

**పౌర సమాజం–పాలకుల బాధ్యత**
**ప్రజాస్వామ్యంలో పాలకులు**

పాలితులు ఒకే నాణానికి రెండు ముఖాలు. పాలకులు ప్రజల విశ్వాసంతో అధికారంలోకి వస్తారు. పాలితులు తమ హక్కులను చట్టబద్ధంగా వినియోగించుకుంటూ బాధ్యతలు నిర్వర్తించాలి. పౌర సమాజ గౌరవాన్ని ప్రభుత్వం రక్షించినంతకాలం ప్రజల సహకారం సహజం. కానీ అదే ప్రభుత్వం ప్రజల గౌరవాన్ని దోచుకుంటే, సహకార నిరాకరణ చేయడం పౌరుల ధర్మం.వీధి రాజకీయాలు, అవివేకపూరిత నిర్ణయాలు, ప్రజల ఆకాంక్షలను కాలరాయడం వంటి చర్యలు దేశ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయి. పాలన ప్రజల ఇష్టాలపై సాగాలి గానీ, ప్రభుత్వాల ఇష్టాలపై కాదు. ప్రజల యోగక్షేమాల కోసం త్యాగానికి సిద్ధంగా ఉండేవాడే నిజమైన ప్రజానాయకుడు.అవినీతి, బంధుప్రీతి, దోపిడీ, దాష్టీకం వంటి పద్ధతులు రాజనీతి కావు; అవి ప్రజాస్వామ్యానికి శత్రువులు. శాంతి అంటే బలహీనత కాదు. ప్రజల అమాయకత్వాన్ని పాలకులు తక్కువగా అంచనా వేయరాదు. ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉన్నప్పుడే స్వేచ్ఛను కాపాడుకో గలరు.చట్టం ముందు పౌరులందరూ సమానమే-మాన్యుడైనా,సామాన్యుడైనా-అన్న సూత్రాన్ని తూచా తప్పకుండా అమలు చేసినప్పుడే ప్రజాస్వామ్యానికి నిజమైన అర్థం.

**గణతంత్ర స్ఫూర్తి–సమసమాజ సాధన**

గణతంత్ర దినోత్సవం మనకు గుర్తు చేస్తుంది-దేశ భవిష్యత్తు పాలకుల చేతుల్లో మాత్రమే కాదు,ప్రతి పౌరుని చేతుల్లో ఉందని. నిరంకుశ పాలకులు వస్తారు-పోతారు. ప్రజాసేవ పేరుతో అధికార పీఠాన్ని అధిరోహించిన వారు తమ పాలనా విధానాల్లో, నిర్ణయాల్లో, ప్రజాధన వినియోగంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శకత, జవాబుదారీతనం, నిస్వార్థత పాటించాలి. మానవీయ పాలన అందించడం పాలకుల ప్రధాన బాధ్యత.అదే సమయంలో పాలన సరిగా లేకపోతే ప్రభుత్వాలను ప్రజాకోణంలో విధానపరంగా ప్రశ్నించడం,విమర్శించడం, అసమ్మతి వ్యక్తపరచడం పౌరుల మౌలిక హక్కు. ఈ హక్కులను అణచివేయరాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రజల పక్షాన మీడియా, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, మేధావులు ప్రశ్నించడం మానేస్తే ప్రజాస్వామ్యం ఎలా బతుకుతుంది?ప్రశ్నను, ప్రశ్నించేవారిని, విమర్శకుల స్వేచ్ఛను పాలకులు ఎలా గౌరవిస్తున్నారన్నదానిపైనే "ప్రజాస్వామ్య మనుగడను" అంచనా వేయవచ్చు. ప్రజల్లో స్వేచ్ఛా స్ఫూర్తి, సమైక్య భావం, పోరాడే చైతన్యం జీవిస్తేనే ప్రజాస్వామ్యం నిలబడుతుంది.

హక్కులు-బాధ్యతల సమతుల్యతతో కూడిన పౌర సమాజమే సమసమాజానికి పునాది. ప్రజాస్వామ్య పాలనలో అన్ని సామాజిక స్థాయిల ప్రజలు సమానంగా అభివృద్ధి సాధించినప్పుడే అది నిజమైన ప్రజాస్వామ్యం అవుతుంది. లేకపోతే అది కేవలం రాజ్యాంగ పదజాలంగా మిగులుతుంది.ఈ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మనమందరం ఒకసారి ఆలోచించాలి-దేశభక్తి అంటే? జెండాలు పట్టుకొని ఒకరినొకరు ద్వేషించుకోవడం కాదు. ప్రజాస్వామ్య విలువలను పాలకులు పాలనలో, పాలితులు జీవన విధానంగా మార్చడమే నిజమైన దేశభక్తి. అటువంటి బాధ్యతాయుత పాలకులు, పౌరులే బలమైన భారత గణతంత్రానికి నిజమైన రక్షకులు.



**- మేకిరి దామోదర్**
**సామాజిక విశ్లేషకులు,**
**జిల్లా : వరంగల్,**
**ఫోన్ : 9573666650.**

# వేగం వర్సెస్ స్థిరత్వం.. ఎవరి విజయం?

ఆసియా ఖండపు రెండు దిగ్గజ దేశాల ఆర్థిక ప్రస్థానం ఒక ఆసక్తికరమైన రేసును తలపిస్తోంది. చైనా కేవలం వేగాన్ని నమ్ముకుని దూసుకెళ్తే, భారత్ ప్రజాస్వామ్య విలువల సాక్షిగా అత్యంత పటిష్టమైన స్థిరత్వాన్ని ఎంచుకుంది. ఈ రెండు విభిన్న మార్గాలే నేటి ప్రపంచ ఆర్థిక సమీకరణాలను శాసిస్తున్నాయి. 1978లో సంస్కరణలకు శ్రీకారం చుట్టిన చైనాకు, 1991లో అడుగులు వేసిన భారత్?కు మధ్య ఉన్న ఆ 13 ఏళ్ల కాలవ్యత్యాసం అభివృద్ధిలో కొంత అంతరాన్ని సృష్టించిన మాట వాస్తవమే. అయితే, భారత్ ఈ తక్కువ సమయంలోనే ప్రపంచం నివ్వెరపోయేలా తన ఆర్థిక పటిష్టతను నిరూపించుకుంది. చైనా వేగం కేవలం భౌతికమైతే, భారత్ సాధిస్తున్న వృద్ధి సబ్బండ వర్గాల సర్వతోముఖాభివృద్ధికి నిదర్శనం.

**సంస్కరణల టైమింగ్:**

చైనా తన 'ఓపెన్ డోర్ పాలసీ'ని ఒక వ్యూహంగా అమలు చేసినప్పటికీ, భారత్ 1991లో ఎదుర్కొన్న క్లిష్ట పరిస్థితులను ఒక గొప్ప అవకాశంగా మార్చుకుంది. విదేశీ మారక ద్రవ్య నిల్వలు అట్టడుగుకు చేరిన ఆ సంక్షోభ సమయంలోనూ భారత నాయకత్వం నిబ్బరంగా ఉండి దేశ ఆర్థిక మూలాలను సమూలంగా మార్చే సాహసోపేత నిర్ణయాలు తీసుకుంది. చైనా ముందే ఆధిక్యాన్ని సాధించినా, నేడు అతి తక్కువ కాలంలోనే ప్రపంచంలోని 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదగడం వెనుక భారతీయుల అచంచలమైన కృషి, మేధోశక్తి దాగి ఉన్నాయి. ఆనాడు తీసుకున్న నిర్ణయాలు నేడు భారత దేశాన్ని ప్రపంచ దేశాలకు ఒక ఆర్థిక ఆదర్శంగా నిలిపాయి.

**నియంతృత్వ వేగం..**
**ప్రజాస్వామ్య గౌరవం:**

చైనాలో ఏకపార్టీ పాలన ఉండటం వల్ల నిర్ణయాలు వేగంగా జరిగినప్పటికీ, అక్కడ మానవ హక్కుల కంటే కేవలం ఇటుకలకు, సిమెంటుకే ప్రాధాన్యత ఎక్కువ. కానీ భారత్?లో పరిస్థితి భిన్నం; ఇక్కడ 'ప్రజల కోసం ప్రజల చేత' జరిగే అభివృద్ధికి అత్యంత గౌరవం ఉంటుంది. మన రాజ్యాంగబద్ధమైన పౌర హక్కులు, స్వతంత్ర న్యాయవ్యవస్థ అభివృద్ధికి ఎన్నడూ అడ్డంకి కావు, అవి అభివృద్ధికి అసలైన రక్షణ కవచాలు. భూసేకరణ చట్టం వంటివి రైతులకు న్యాయం చేస్తూనే పారదర్శకమైన పారిశ్రామికీకరణకు బాటలు వేస్తున్నాయి. చైనాలో వృద్ధి భయం మీద ఆధారపడి ఉంటే, భారత్?లో వృద్ధి ప్రజల నమ్మకం, చట్టబద్ధమైన పాలన మీద ఆధారపడి ఉంది.

**సేవల రంగంలో విశ్వగురువు:**

చైనా కేవలం ఒక 'గ్లోబల్ ఫ్యాక్టరీ'గా తక్కువ నాణ్యత గల వస్తువుల ఉత్పత్తికి పరిమితమవ్వగా, భారత్ తన మేధోసంపత్తితో ప్రపంచానికి 'సాఫ్ట్?వేర్ అండ్ నాలెడ్జ్ హబ్' గా మారింది. ఐటీ, ఫైనాన్స్, ఫార్మా రంగాల్లో భారత్ సాధించిన విజయం అద్వితీయం. నేడు 'మేక్ ఇన్ ఇండియా' పథకం ద్వారా రక్షణ రంగం నుండి మొబైల్ ఫోన్ల వరకు భారత్ అగ్రగామిగా ఎదుగుతోంది. భారతీయ ఉత్పత్తులు నేడు ప్రపంచవ్యాప్తంగా విశ్వసనీయతకు, నాణ్యతకు మారుపేరుగా నిలుస్తున్నాయి. చైనా వస్తువుల వలె కాకుండా, భారతీయ బ్రాండ్లు ప్రపంచ వినియోగదారుల మనసు గెలుచుకుంటూ అంతర్జాతీయ ప్రమాణాలను శాసిస్తున్నాయి.

**యువశక్తితో భారత్ విశ్వరూపం:**

చైనా తన మౌలిక వసతులపై భారీగా వెచ్చించినా, నేడు అక్కడ 'ఒకే బిడ్డ' విధానం వల్ల పని చేసే వారు తగ్గి జనాభా సంక్షోభం తలెత్తుతోంది. కానీ భారత్ వద్ద ప్రపంచంలోనే మరే దేశానికీ లేని 'యువశక్తి' ఉంది. సగటున 28 ఏళ్ల వయస్సున్న భారతీయులు నేడు ప్రపంచవ్యాప్తంగా అగ్రశ్రేణి కంపెనీలకు సి.ఇ.ఓ లుగా ఉంటూ భారత్ సత్తాను చాటుతున్నారు. దేశంలో జరుగుతున్న 'గతి శక్తి', 'డిజిటల్ ఇండియా' విప్లవం చైనా వేగానికి సవాల్ విసురుతోంది. నేడు ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్ గా భారత్ నిలవడం మన యువత నూతన ఆవిష్కరణలకు నిదర్శనం.

**భారత్ వైపే ప్రపంచం చూపు!**

చైనా వేగంగా ఎదిగినా, ఆ దేశంలో పారదర్శకత లేకపోవడం వల్ల అంతర్జాతీయ సమాజం ఇప్పుడు భారత్ వైపు ఒక నమ్మకమైన భాగస్వామిగా చూస్తోంది. భారత్ ప్రయాణం సంప్రదాయబద్ధంగా మొదలైనా, అది ప్రజాస్వామ్య పునాదులపై నిర్మించిన అత్యంత స్థిరమైన ప్రగతి. నేడు ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా ఎదగడం భారతీయులందరికీ గర్వకారణం. వేగం తక్షణ ఫలితాలనివ్వవచ్చు, కానీ ప్రజాస్వామ్య విలువలతో కూడిన స్థిరత్వం మాత్రమే దీర్ఘకాలిక మనుగడను ఇస్తుంది. భవిష్యత్తులో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు భారత్ మాత్రమే దిక్సూచిగా నిలవడం ఖాయం.



**- ఫిరోజ్ ఖాన్,**
**సీనియర్**
**ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**
**9640466464**

# ప్రజాస్వామ్య కిరీటం

స్వాతంత్ర్యానంతరం సుపరిపాలనకై
రాజ్యంగాని తప్పనిసరిగా భావించి లిఖిత
ధృడాధృడ రాజ్యాంగాన్ని రచించి
ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...

సుదీర్ఘ కాలం తపించి శ్రమించి లిఖించిన
సామ్యవాద, లౌకిక భావాలతో ప్రజా
ప్రయోజనాలకై ఉపయోగపడేలా
స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకై భారత రాజ్యాంగం
అమలులోకి వచ్చిన రోజే గణతంత్రం...

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మువ్వన్నెల
జెండా ఢిల్లీ గగణతలంలో రెపరెపలాడుతుంది....

ప్రజాస్వామ్య విలువలు కాపాడుటకై
ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యంగం...

**–మిద్దె సురేష్**
**కవి,వ్యాసకర్త, సమీక్షకులు**
**9701209355**

# సౌరమండల చక్రవర్తి

సౌర మండల వెలుగుల రారాజు
నవగ్రహాలను అదుపు చేసే రవి
భూప్రపంచానికే చైతన్య దివ్య జ్యోతి
సకల జీవకోటికి ఆధారమైన శక్తి
తన చుట్టు తిరిగే గ్రహాలే బిడ్డలు
మానవాళికి చీకటి వెలుగుల బాటలు
రవీంద్రుడు తాకి వికసించే పువ్వులు
హరిత ఆకుల ఫ్యాక్టరీలు తయారు చేసే..
కిరణజన్య సంయోగ క్రియతో చక్కర్లు
ఆదిత్యుడు అలిగి దాక్కుంటే చీకట్లు
ప్రభాకరుడు ఉదయిస్తే దిన వెలుగులు
దివాకరుడు దీవిస్తేనే జీవిత వెలుగులు
మార్తాండుడి రాకపోకలే కాల పట్టికలు
అరుణుడు ఆవేశమే వేడు సురుకులు
కశ్యప అదితి నోముల పంట భానుడు
అర్కుడి జన్మదినమే రథ సప్తమి
త్రిమూర్తి స్వరూప దైవమే సూర్యుడు
సుర్యభగవానుడి ఆశీస్సులే శ్రేయస్సు
సూర్య నమస్కారమే మన సంస్కారం
పొద్దు పొడుపు కారణ ఎండ దొర
లోకాన్ని ప్రేరేపించే మండే నక్షత్రం !

**–మధుపాళీ**
**9949700037**

# దేశమా నీకు ఇదే వందనం

దేశమా నీకు ఇదే వందనం
గణతంత్ర మా నీకు ఘన స్వాగతం
ఈ దేశం నాది ఈ రాజ్యం నాది అని ప్రతి
పౌరుడుకి ఉండాలి
ప్రతి పౌరుడు సైనికుల పోరాడాలి!!

మూడు రంగుల జెండా మురిసిపోవాలి
భారతీయులంతా కలసి రావాలి
గణతంత్ర దినోత్సవ సంబరాలలో
మన దేశ ఖ్యాతి దిగంతాలు దాటాలే!!

నాటి నేతల స్ఫూర్తిని పునికి పుచ్చుకోవాలి
అభివృద్ధి బాటలో అడుగులు వేయాలి
భారతావని గుండెల్లో వెలుగులు నింపాలి
విజ్ఞాన గనిగా నింగినంటాలి
నా భారతదేశం!!



**-దేవులపల్లి రమేశ్**
**కలం: శ్రీ వర్ష**
**నంగునూర్,సిద్దిపేట**
**9963701294**

# మువ్వెన్నల జెండా

ఎగురుతుంది మువ్వెన్నల జెండా
మన.అందరి గుండెల నిండా
కూలిన బతుకులను కూడ దీసి
నలిగిన బతుకులకు నడక నేర్పి
తెల్లోడి ఎదలపై నిప్పును రాజేసి
తరిమి తరిమి కొట్టిన జెండా
అదే అదే మనకు అండా దండా

మన రాతలు మన గీతలు మనమే గీసుకుంటూ
మన పాలన మన ఆలనా మనమే
చూసుకుంటూ
నడిమిట్ల మొలుస్తున్న సమస్యల మొక్కలను
ఓర్పుతో నరుక్కుంటూ
మన ప్రగతిని మన కల్చర్ ను జగతి
జండాపై ఎగరేస్తూ
అవనిపై అందనంత ఎత్తుకు ఎదిగాము
ధరణిపై మనము ఐకాన్‌గా నిలిచాము

కొమ్మ మీద కోయిలకు పాట నేర్పుదాం
అడవిలోన జింక పిల్లకు పరుగు నేర్పుదాం
చెరువులోన చేప పిల్లకు ఈత నేర్పుదాం
సామ్రాజ్య వాదులకు నడత నేర్పుదాం
మన కాళ్ళల్లో కట్టెలు విసిరే వాళ్లకు
మనము అణుబాంబు లై పేలిపోదాం

అంబేద్కర్ రాసిన అక్షరాలను ఎదలపై
కోవెలా కొలుచుకుంటూ
రాజ్యాంగ విలువలను మనసుల పై
చక్కగా శిల్పగా చెక్కుకుంటూ
మనము కధన రంగమై కదిలిపోదాము
నికార్సయిన ఇండియన్ గా నిల్చిపోదాము

**– తాటిపాముల రమేశ్ (తార)**
**7981566031**

# ఫ్యాటీ లివర్

మన శరీరంలో ముఖ్యమైన అవయవాల్లో కాలేయం ఒకటి.

మన శరీరంలో కాలేయం అనేక విధులను నిర్వర్తిస్తుంది. శరీరం నుండి వ్యర్థాలను తొల గించడం, పైత్యరసం ఉత్పత్తి చేయడం, జీవక్రియలను నియం త్రించడం, పోషకాలను నిల్వ చేయడం, రోగని రోధక వ్యవస్థకు మద్దతు ఇవ్వడం, సమతుల్య అంతర్గత వాతావరణాన్ని కాపాడడం వంటి ముఖ్యమైన విధులను కాలేయం నిర్వర్తిస్తుంది. కాలేయ ఆరోగ్యం ఏ మాత్రం దెబ్బతిన్నా కూడా శరీర ఆరోగ్యం మొత్తం దెబ్బతింటుంది. అయితే ప్రస్తుత కాలంలో మనలో చాలా మంది నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడుతు న్నారు. ఈ సమస్యతో బాధపడే వారి సంఖ్య కాలక్రమేణా పెరుగుతుందనే చెప్పవచ్చు. చక్కెర కలిగిన ఆహారాలను ఎక్కువగా తీసుకో వడం, ఊబకాయం, క్యాలరీలను ఎక్కువగా తీసుకోవడం వల్ల ఈ సమస్య తలెత్తుతుందని వైద్యులు చెబుతున్నారు.



**వేడి చేసిన నూనె..**

ఫ్యాటీ లివర్ సమస్యను నిర్లక్ష్యం చేయడం వల్ల కాలేయ వాపుతో పాటు మరింత తీవ్రనష్టం కలిగే అవకాశం ఉంది. కాలేయ ఆరోగ్యాన్ని కాపాడడంలో ఆహారం పాత్ర ఎంతో ఉంది. సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం వల్ల కాలేయంలో పేరుకుపోయిన కొవ్వు కరిగి ఫ్యాటీ లివర్ సమస్య తగ్గుతుంది. ఇక ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడే వారు తీసుకోవాల్సిన, తీసుకోకూడని ఆహారాల గురించి, ఫ్యాటీ లివర్ సమస్యను తగ్గించే ఇతర చిట్కాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. కాలేయంలో కొవ్వు సమస్యతో బాధపడే వారు మళ్లీ మళ్లీ వేడి చేసిన నూనెను వాడకూడదు. వేడి చేయడం వల్ల హానికారక సమ్మేళనాలు ఉత్పత్తి అవుతాయి. దీంతో కాలేయం దెబ్బతినే అవకాశం ఉంది. అలాగే ప్రాసెస్డ్, ప్యాక్ చేసిన ఆహారాలను తీసుకో కూడదు. ఇవి కాలేయ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. వీటిలో అనారోగ్య కరమైన సంకలనాలు, చక్కెరలు, అనారోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి బరువు పెరిగేలా చేయడంతో పాటు ఫ్యాటీ లివర్ సమస్యను మరింత తీవ్రతరం చేస్తాయి.

**మైదా ఆహారాలు..**

అదే విధంగా మైదాతో తయారు చేసిన ఆహారాలు, బ్రెడ్, పేస్ట్రీస్ వంటి వాటిని తీసుకోవడం తగ్గించాలి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను పెంచడంతో పాటు కాలేయంలో కొవ్వు పేరుకుపోయేలా కూడా చేస్తాయి. వీటితో పాటు శీతల పానీయాలకు కూడా దూరంగా ఉండాలి. ఇవన్నీ కూడా కాలేయ ఆరోగ్యాన్ని దెబ్బతీయడంతో పాటు శరీర ఆరోగ్యానికి కూడా హానిని కలిగిస్తాయి. కనుక ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడే వారు ఈ ఆహారాలకు దూరంగా ఉండడం మంచి ది. ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడే వారు పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే ఆహారాలను తీసుకోవాలి. కాలేయంలో కొవ్వు సమస్యతో బాధపడే వారు ఆలివ్ నూనెను తీసుకోవాలి. ఇందులో ఉండే మోనోశాచురేటెడ్ కొవ్వులు కాలేయంలో కొవ్వును తగ్గించడంలో సహాయపడతాయి.

**గింజలు..**

బాదం, వాల్‌నట్స్, చియా గింజలు, అవిసె గింజలు వంటి వాటిని తీసుకోవాలి. వీటిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్స్, ఫైబర్ కాలేయ ఆరోగ్యానికి మద్దతును ఇస్తాయి. రోజంతా నీటిని ఎక్కువగా తాగాలి. శరీరం హైడ్రేటెడ్ గా ఉండడం వల్ల కాలేయ పనితీరు సరిగ్గా ఉంటుంది. శరీరంలో వ్యర్థాలు బయటకు తొలగిపోతాయి. కాలేయంలో కొవ్వు సమస్యతో బాధపడే వారు ఆరోగ్యకరమైన శరీర బరువును నిర్వహించడం చాలా అవసరం. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల కాలేయంలో కొవ్వు చాలా వరకు కరుగు తుంది. అధికంగా మద్యం సేవించడం మానేయాలి. దీని వల్ల కాలేయం దెబ్బతినే అవకాశం ఉంది.

**మందులు..**

అలాగే మనం ఇతర అనారోగ్య సమస్యలకు వాడే మందులు కూడా కాలేయ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయి. కనుక మందులను వాడే విషయంలో వైద్యుడిని సంప్రదించడం అవసరం.



- మూడు నెలలుగా నిర్విరామంగా సాగిన పనులు
- మేడారంలో భారీ ఏర్పాట్లు చేసిన సర్కార్
- జాతరకు 3కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా
- ఇబ్బందుల్లేకుండా సౌకర్యాల కల్పనకు చర్యలు
- క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్న మంత్రులు, అధికారులు

# వనజాతరకు అద్భుత ఏర్పాట్లు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/మేడారం, (నినాదం):** రెండేళ్లకోసారి గిరిజన ఆదివాసీలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే వనదేవతల జాతర ఈసారి అద్భుతంగా జరుగనుంది. మహాకుంభమేళ తరహాలో నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జాతర నిర్వహణకు శ్రీకారం చుట్టింది.

ఈ నెల 28నుంచి ప్రారంభం కానున్న మేడారం సమ్మక్క–సారలమ్మ మహాజాతర–2026కు ప్రభుత్వం భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసింది. కోట్లాది భక్తులు తల్లుల దర్శనానికి వచ్చే జాతరకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకుంటోంది. ఈ ఏర్పాట్లపై నిత్యం పర్యవేక్షణ చేయడానికి రాష్ట్ర మంత్రులు, అధికార యంత్రాంగం మేడారంలోనే బస చేస్తూ, క్షేత్రస్థాయిలో ప్రతి అంశాన్ని పరిశీలిస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం, సుభిక్ష దర్శనం ప్రథమ ప్రాధాన్యతగా మారింది. ఈ సారి సుమారు 3 కోట్ల మంది భక్తులు వస్తారనే అంచనాతో.. ఎక్కడా ఇబ్బందులు లేకుండా అన్ని శాఖలు కలిసి సమగ్ర ప్రణాళికతో పని చేసేలా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఈ జాతర కోసం మొత్తం 21 శాఖలకు చెందిన 42,027 మంది అధికారులు, సిబ్బంది, మేడారం పరిసర ప్రాంతాల్లో విధులు నిర్వహించనున్నారు. వీరికి అదనంగా 2 వేల మంది ఆదివాసీ యువత వాలంటీర్లుగా తమ సేవలు అందించనున్నారు.

**మొబైల్ నెట్‌వర్క్‌లో అంతరాయం లేకుండా..**

మొబైల్ నెట్ వర్క్ కు ఎలాంటి అంతరాయం కలగకుండా 27 శాశ్వత టవర్లతో పాటు తాత్కాలిక పద్ధతిలో 33 మొబైల్ టవర్లు, 450 వెరీ హై ఫ్రీక్వెన్సీ సెట్లను ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీని క్రమబద్ధంగా నియంత్రించేందుకు మేడారం ప్రాంతాన్ని 8 జోన్లుగా, 42 సెక్టర్లుగా విభజించారు. ఒక్కో జోన్ కు జిల్లా స్థాయి అధికారి ఇంచార్జ్ గా వ్యవహరించనున్నారు. ఒక్కో సెక్టార్ కు మండల స్థాయి అధికారి బాధ్యతలు నిర్వర్తిస్తారు. ఆలయ ప్రాంగణం, గద్దెలు, జంపన్నవాగు, ఆర్టీసీ బస్టాండ్, ఊరట్టం, శివరాం సాగర్, నర్లాపూర్, పడిగాపూర్ వంటి అన్ని కీలక ప్రాంతాల్లో కంట్రోల్ రూములు, మిస్సింగ్ పర్సన్స్ క్యాంపులు, అత్యవసర స్పందన బృందాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

**రాకపోకల్లో ఇబ్బందులు రాకుండా..**

భక్తుల రాకపోకల్లో ఇబ్బందులు రాకుండా మొత్తం 525 చోట్ల రహదారి సమస్యలను గుర్తించి పరిష్కరించారు. జాతరకు ఉపయోగపడే కొత్త రోడ్లు, మరమ్మతులు, కల్వర్టులతో రవాణా వ్యవస్థను బలోపేతం చేశారు. వాహనాల రద్దీ తగ్గించేందుకు అటవీ, గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో మొత్తం 1,418 ఎకరాల విస్తీర్ణంలో 42 పార్కింగ్ ప్రాంతాలు సిద్ధం చేశారు. తాగునీటి సమస్య తలెత్తకుండా మిషన్ భగీరథ ద్వారా నిరంతరం తాగు నీటి సరఫరా జరిగేలా ఏర్పాట్లు పూర్తి చేశారు. మొత్తం 5,482 తాగు నీటి నల్లాలు ఏర్పాటు చేసి భక్తులకు శుద్ధమైన నీటిని అందిస్తున్నారు. జంపన్నవాగులో పవిత్ర స్నానాలు చేసే భక్తుల కోసం 119 డ్రెస్సింగ్ రూములు ఏర్పాటు చేయడంతో పాటు నీటి పరిశుభ్రత కోసం ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయనున్నారు.

**285బ్లాకుల్లో 5700 టాయిలెట్లు..**

మేడారంలో 285 బ్లాకుల్లో 5700 టాయిలెట్లను సిద్ధం చేశారు. వీటికి అదనంగా మొబైల్ టాయిలెట్స్ ను అందుబాటులోకి తీసుకురానున్నారు. పారిశుధ్య నిర్వహణ కోసం 5 వేల మంది సిబ్బందిని, 150 ట్యాంకర్లు, 100 ట్రాక్టర్లు, 18 స్వీపింగ్ మిషిన్లు, 12 జేసీబీ, 40 స్వచ్ఛ ఆటోలు, 16 డోజర్లను రంగంలోకి దింపారు. జాతర ప్రాంతంలో విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా టీజీఎన్‌పీడీసీఎల్ ద్వారా 196 ట్రాన్స్‌ఫార్మర్లు, 911 విద్యుత్ స్తంభాలు, 65.75 కిలోమీటర్ల విద్యుత్ లైన్లు ఏర్పాటు చేశారు. విద్యుత్ అంతరాయం తలెత్తకుండా 350 మంది సిబ్బందినిc నియమించారు.

**4వేల ఆర్టీసీ బస్సులు అందుబాటులోకి...**

ఆలయాలు, ప్రధాన మార్గాలు, పార్కింగ్ ప్రాంతాల్లో వేల సంఖ్యలో హై పవర్ లైట్లు వెలుగులు పంచుతుండగా, అత్యవసర పరిస్థితుల కోసం 28 డీజిల్ జనరేటర్లు బ్యాకప్‌గా సిద్ధంగా ఉన్నాయి. భక్తులు సులభంగా మేడారానికి చేరుకునేందుకు టీజీఆర్టీసీ ఈసారి 4వేల బస్సులను వినియోగంలోకి తెచ్చి 51,000 ట్రిప్పులు నిర్వహిస్తోంది. ప్రత్యేక బస్టాండ్లు, ప్రత్యేక రూట్లతో రవాణా వ్యవస్థను మరింత సమర్థంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. జాతర కోసం 10441 మంది ఆర్టీసీ సిబ్బంది సేవలందించనున్నారు. గంటకు 15 బస్సులు ప్రయాణించేలా ప్లాన్ చేస్తున్నారు.

**భక్తులకు అందుబాటులో వైద్య సిబ్బంది...**

జాతర సమయంలో ఆరోగ్య సేవల కోసం మొత్తం 5,192 మంది వైద్య సిబ్బందిని నియమించారు. భక్తులకు సేవలందించేందుకు 30 అంబులెన్సులు, 40 బైక్ అంబులెన్సులు, 50 పడకల ప్రధాన ఆసుపత్రి, రోజుకు 30 మెడికల్ క్యాంపులు పనిచేస్తాయి. జంపన్నవాగులో ప్రమాదాలను నివారించేందుకు 210 మంది గజ ఈతగాళ్లు, 12 మంది సింగరేణి రెస్క్యూ సిబ్బంది, 100 ఎస్డీఆర్‌ఎఫ్ బృందాలు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు. అగ్నిప్రమాదాలను ఎదుర్కొనేందుకు 15 ఫైర్ బ్రిగేడ్ వాహనాలు, 268 మంది ఫైర్ ఫైటర్లు సిద్ధంగా ఉన్నారు.

## మహా జాతరకు భారీ ఏర్పాట్లు ఇలా

భక్తుల అంచనా: సుమారు 3 కోట్లు
విధుల్లో సిబ్బంది: 21 శాఖలు, 42,027 మంది,
ఆదివాసీ వాలంటీర్లు: 2,000 మంది

పరిపాలనా విభజన:
8 జోన్లు, 42 సెక్టర్లు
కమ్యూనికేషన్ – టెక్నాలజీ
శాశ్వత మొబైల్ టవర్లు: 27
తాత్కాలిక మొబైల్ టవర్లు: 33
వీహెచ్‌ఎఫ్ సెట్లు: 450

రవాణా – పార్కింగ్
పార్కింగ్ స్థలాలు: 42
మొత్తం విస్తీర్ణం: 1,418 ఎకరాలు
టీజీఎస్‌ఆర్టీసీ బస్సులు: 4,000
మొత్తం ట్రిప్పులు: 51,000
ఆర్టీసీ సిబ్బంది: 10,441

తాగునీరు డ్రెస్సింగ్ రూములు
తాగునీటి నల్లాలు: 5,482
జంపన్నవాగు వద్ద డ్రెస్సింగ్ రూములు: 119
పారిశుధ్యంబ్లాకులు: 285
టాయిలెట్లు: 5,700
పారిశుధ్య సిబ్బంది: 5,000
ట్యాంకర్లు: 150
ట్రాక్టర్లు: 100
స్వీపింగ్ మెషిన్లు: 18
జేసీబీలు: 12
స్వచ్ఛ ఆటోలు: 40
డోజర్లు: 16
విద్యుత్ – లైటింగ్ట్రాన్స్ ఫార్మర్లు: 196

విద్యుత్ స్తంభాలు: 911
విద్యుత్ లైన్లు: 65.75 కి.మీ
విద్యుత్ సిబ్బంది: 350
డీజిల్ జనరేటర్లు (బ్యాకప్): 28
వైద్యం వైద్య సిబ్బంది: 5,192
అంబులెన్సులు: 30
బైక్ అంబులెన్సులు: 40
ప్రధాన ఆసుపత్రి: 50 పడకలు
రోజుకు మెడికల్ క్యాంపులు: 30
జంపన్నవాగు భద్రత
గజ ఈతగాళ్లు: 210
సింగరేణి రెస్క్యూ: 12
ఎస్ డీఆర్‌ఎఫ్ బృందాలు: 100
అగ్నిమాపక సిబ్బంది
ఫైర్ బ్రిగేడ్ వాహనాలు: 15
ఫైర్ ఫైటర్లు: 268

## మార్కెట్

# అన్ని అవసరాలకూ ఒకటే కార్డ్..

## డెబిట్ కమ్ క్రెడిట్ కార్డు తేనున్న వీసా

రవి ఏటీఎంకి వెళ్లి తన డెబిట్ కార్డుతో కొంత నగదు విత్‌డ్రా చేశాడు. ఆపై షాపింగ్‌కు వెళ్లాడు. అక్కడ రూ.10వేలు విలువైన వస్తువులను కొనుగోలు చేశాడు. పెద్ద మొత్తం కావడంతో తన పర్సులో ఉన్న క్రెడిట్ కార్డును వినియోగించాడు. అలా తనకు నాలుగైదు బ్యాంకులకు సంబంధించి క్రెడిట్, డెబిట్ కార్డులున్నాయి. దీంతో పర్సు మొత్తం వాటితోనే నిండిపోయింది. ఇలాంటి సందర్భంలో రెండింటికీ ఒకటే కార్డు ఉంటే ఎంత బాగుణ్ణో అనుకున్నాడు. ఒక్క రవికే కాదు.. మనలో చాలామందిదీ ఇదే పరిస్థితి. అలాంటి వారి కోసమే ప్రముఖ కార్డు నెట్‌వర్క్ సంస్థ వీసా.. క్రెడిట్ అండ్ డెబిట్ కార్డును తీసుకురాబోతోంది. ఈ తరహా కార్డు జపాన్‌లో విజయవంతం కావడంతో భారత్‌కూ తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. వీసా ఫ్లెక్సిబుల్ క్రెడిన్షియల్ (వీసా ఫ్లెక్స్) పేరుతో వీసా తీసుకురాబోయే ఈ కార్డును క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డులా వినియోగించుకోవచ్చు. లావాదేవీ విలువను బట్టి, మర్చంట్ టైప్‌ను బట్టి, వ్యక్తుల అవసరాలను బట్టి మీకు నచ్చిన విధంగా మార్చుకోవచ్చు. కార్డుపై ఉండే 16 నంబర్ల సంఖ్యలో మాత్రం ఎలాంటి మార్పూ ఉండదు. చిన్న చిన్న లావాదేవీలకు డెబిట్ కార్డు.. పెద్ద లావాదేవీలకు క్రెడిట్ కార్డు అని సంబంధిత మొబైల్ బ్యాంక్ యాప్‌లో సెట్ చేసుకోవచ్చు. అవసరమైతే దీన్నో ప్రీపెయిడ్, ఫారెక్స్ కార్డు గానూ వినియోగించుకోవచ్చు. దీనివల్ల వేర్వేరు అవసరాల కోసం వేర్వేరు కార్డులు వెంట తీసుకెళ్లాల్సిన అవసరం ఉండబోదని ఉండబోదని వీసా ఇండియా అండ్ సౌత్ ఏషియా కంట్రీ మేనేజర్ సందీప్ ఘోష్ 'బిజినెస్ స్టాండర్డ్'తో పేర్కొన్నారు.

**టెకీలూ.. భారత్‌కొచ్చేయండి**

జపాన్‌లో సుమిటోమో మిత్సుయి బ్యాంకింగ్ కార్పొరేషన్, సుమిటోమో మిత్సుయి కార్డ్ కంపెనీతో కలిసి వీసా సంస్థ ఆలివ్ పేరిట ఈ తరహా కార్డును లాంచ్ చేసింది. దీనిద్వారా డెబిట్, క్రెడిట్, రివార్డు పాయింట్స్‌ను యాక్సెస్ చేసుకునే వెసులుబాటును కల్పిస్తోంది. భారత్‌లోనూ ఈ కార్డు ను తీసుకొచ్చేందుకు నియంత్రణ సంస్థల ఆమోదం కోసం వేచి చూస్తోం ది. వివిధ బ్యాంకులతో కలిసి ఈ కార్డును తీసుకొచ్చే అవకాశం ఉంటుం ది. గతంలో ఇండస్‌ఇండ్ బ్యాంక్ డెబిట్ కమ్ క్రెడిట్ కార్డును లాంచ్ చేసింది. ఇందులో రెండు చిప్‌లు, రెండు వేర్వేరు నంబర్లు ఉంటాయి. ఒకవైపు డెబిట్ కార్డులా, ఇంకోవైపు క్రెడిట్‌కార్డులా ఉపయోగించుకోవచ్చు.

# భారతీయ ఉద్యోగులే నైపుణ్యాల్లో భేష్

'తమకున్న నైపుణ్యాలపై భారతీయ ఉద్యోగులు ఎంతో ఆత్మవిశ్వాసంతో ఉన్నారు. అదే సమయంలో.. తీవ్రమైన పని ఒత్తిడి, అనిశ్చితితో సతమతమవుతున్నారు' అని మ్యాన్‌పవర్ గ్రూప్ గ్లోబల్ టాలెంట్ బారోమీటర్–2026 నివేదిక వెల్లడించింది. ఉద్యోగుల శ్రేయస్సు సూచీలో భారత్ 77 శాతంతో అగ్రస్థానంలో నిలిచినా.. క్షేత్రస్థాయిలో పరిస్థితి అంత ఆశాజనకంగా లేదని పేర్కొంది. తమ విధులను నిర్వర్తించడంలో తమకున్న పట్టుపై 95 శాతం మంది భారతీయ ఉద్యోగులు పూర్తి విశ్వాసతో ఉన్నారు. ఇది ప్రపంచ సగటు కంటే చాలా ఎక్కువ.

**మితిమీరిన పనివేళలతో..**

ఇక కృత్రిమే మేధ (ఏఐ) వంటి అత్యాధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడంలోనూ 90 శాతం మంది తమ సంసిద్ధతను వ్యక్తం చేశారు. వృత్తిపరమైన సవాళ్లను ఎదుర్కోవడంలో తాము ఎవరికీ తీసిపోమని భారతీయ ఉద్యోగులు నిరూపిస్తున్నారు. ఈ విశ్వాసం ఉద్యోగ సంతృప్తిగా మారడం లేదు. కేవలం 64 శాతం మందే తమ ప్రస్తుత ఉద్యోగంపట్ల సంతృప్తిగా ఉన్నారు. నైపుణ్యాలు, పని సామర్థ్యం విషయంలో ధీమాగా ఉన్న ఉద్యోగులు, పనిభారం విషయంలో మాత్రం ఏకంగా 75 శాతం మంది తాము తీవ్రమైన మానసిక, శారీరక అలసట అంచున ఉన్నట్లు తెలిపారు. మితిమీరిన వేళలు, పనిభారం ఇందుకు ప్రధాన కారణాలు. దాదాపు 53 శాతం మంది ఉద్యోగులు ప్రతి రోజూ మోస్తరు పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నామని అంగీకరించారు. ముఖ్యంగా జెన్–జీ మహిళా ఉద్యోగుల్లో ఈ ఒత్తిడి తీవ్రత మిగతా వారికంటే ఎక్కువగా ఉంది. ప్రస్తుతం కార్పొరేట్ వర్గాల్లో 'జాబ్ హగ్గింగ్' అనే కొత్త ధోరణి కనిపిస్తోంది. చేస్తున్న ఉద్యోగం పట్ల అసంతృప్తి ఉన్నప్పటికీ, ఆర్థిక అనిశ్చితి భయంతో ఉద్యోగాన్ని వదలకుండా అందులోనే కొనసాగడాన్ని ఇలా పిలుస్తున్నారు. సుమారు 48 శాతం ఉద్యోగులు ఇదే తరహా ఆలోచనతో ఉన్నారని నివేదిక పేర్కొంది. అదే సమయంలో 84 శాతం మంది తాము ఉద్యోగాన్ని మారేందుకు ఉన్న అవకాశాలను చూస్తున్నామని తెలిపారు. అంటే, ఉద్యోగులు సంస్థలో ఉంటున్నారే తప్ప, మనసు పెట్టి పనిచేయడం లేదని నివేదిక వెల్లడించింది.

**ఐటీలోనే ధీమా..**

రాబోయే ఆరు నెలల్లో మరో ఉద్యోగం దొరుకుతుందనే నమ్మకం ఐటీ, పరిశ్రమల రంగాల ఉద్యోగుల్లో ఎక్కువగా ఉంది. అదే సమయంలో ఆరోగ్య సంరక్షణ, స్థిరాస్తి, ఆర్థిక సేవల్లో పనిచేస్తున్న ఉద్యోగులు మాత్రం తమ ఉద్యోగ భద్రతపై తీవ్ర ఆందోళనలో ఉన్నారు. దాదాపు 41 శాతం మంది తమ ఉద్యోగం ఏ క్షణమైనా పోవచ్చనే భయంతో ఉన్నట్లు సర్వే వెల్లడించింది. బ్లూ కాలర్ ఉద్యోగుల్లో శ్రేయస్సు స్కోరు అత్యల్పంగా 68 శాతమే నమోదైంది. పనికి తగిన గుర్తింపు లేకపోవడంతోపాటు, ఆధునిక సాంకేతికతలు తమ ఉద్యోగాలను తీసేసుకుంటాయన్న భయం 62 శాతం మందిలో ఉంది. అంతర్జాతీయ నైపుణ్యాల హబ్‌గా భారత్ మారుతున్న తరుణంలో ఉద్యోగుల మానసిక ఆరోగ్యంపై దృష్టి సారించకపోతే ఉత్పాదకత దెబ్బతింటుందని మ్యాన్‌పవర్ గ్రూప్ ఇండియా ఎండీ సందీప్ గులాటి తెలిపారు. ఉద్యోగుల్లో విశ్వాసం ఉన్నప్పటికీ, సంస్థలు వారి శ్రేయస్సును పట్టించుకోవాలని సూచించారు. పని–జీవిత సమతుల్యత, ఉద్యోగంలో వృద్ధి తదితరాలపై సంస్థలు ఉద్యోగులకు తగిన విధంగా మార్గనిర్దేశం చేయాలన్నారు.



# వెండి కొండ.. కరుగుతుందా?

ఏ రోజుకారోజు పెరుగుతున్న వెండి ధరలను చూసి మదుపర్లకు పాలుపోవడం లేదు. అంతర్జాతీయంగా ఔన్సు (31.10 గ్రాములు) వెండి ధర తొలిసారిగా 100 డాలర్లను అధిగమించింది. దేశీయంగానూ కిలో రూ.3,33,000కు పైగా చేరింది. ఈ సమయంలో మరింతగా ధర పెరుగుతుందా, లేదంటే వెనక్కి వస్తుందా అని మదనపడుతున్నారు. ఇప్పటికే కొనుగోళ్లు చేసిన వారు ఏం చేయాలి. అమ్మాలా ఇంకా కొనుగోలు చేయాలా? కొత్తగా వెండి కొనుగోలు చేసే వారు సైతం ముందడుగు వేయాలా. కాస్త ఆగాలా అని ఆలోచిస్తున్నారు. మరి విశ్లేషకులు ఏమంటున్నారు? గత 5 దశాబ్దాలుగా వెండి ధర స్తబ్దుగానే ఉంటోంది. చాలా కాలంగా దాని వాస్తవ ధర కంటే దిగువనే చలిస్తూ వస్తోంది. ఇప్పటికి ఒక శక్తిమంత, వ్యూహాత్మక, భర్తీ చేయలేని పారిశ్రామిక లోహంగా మారింది. ఆర్థిక వ్యవస్థలో మిళితమై సరికొత్త సాధనంగా నిలిచిందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. ఇలా పలు రంగాల్లో కీలక లోహంగా ఇది మారింది. అప్పట్లో కృత్రిమంగా తక్కువ ధరల్లో కొనసాగిన వెండి ధర ఇపుడు సర్దుబాటు అవుతోంది. ఇందుకు గత అయిదు సంవత్సరాలుగా కొనసాగుతూ వస్తున్న కొరత కూడా కలిసివచ్చింది. సరఫరాతో పోలిస్తే గిరాకీ భారీగా ఉండడంతో ధర భగ్గుమనడానికి కారణమైంది. దీంతో అంతర్జాతీయంగా పలు దేశాలు పరోక్షంగానో, ప్రత్యక్షంగానో వెండి నిల్వలను అట్టేపెట్టిఉంచుకుంటున్నాయి. తద్వారా సరఫరా వ్యవస్థకు భంగం కలగకుండా చూసుకుంటున్నాయి. జాతీయ భద్రత, ఇంధన స్వాతంత్ర్యం, సాంకేతిక సార్వభౌమత్వానికి ఇది ఒక కేంద్ర బిందువుగా మారడం ఇందుకు కారణం.

**గిరాకీ తగ్గుతుందా?**

ప్రభుత్వాలతో పాటు సంస్థలు, వ్యక్తులు కూడా హెడ్జింగ్ కోసం వెండిని కొంటున్నారని 'ఈనాడు'తో కోటక్ సెక్యూరిటీస్ హెడ్ ఆఫ్ కమొడిటీ, కరెన్సీ రీసెర్చ్ అనింద్య బెనర్జీ తెలిపారు. 'పోర్ట్‌ఫోలియోలో వైవిధ్యీకరణ నిమిత్తం వెండినీ చేర్చుకుంటున్నారు. కంపెనీలైతే ధరలు మరింత పెరుగుతాయేమోనన్న భయంతో నిల్వలు పెంచుకుంటున్నాయి. ముఖ్యంగా భారీ స్థాయి ప్రైవేటు ఇన్వెస్టర్లు అధిక మొత్తంలో భౌతిక వెండిని తక్కువ ధరల్లో కొని పెట్టుకుని ఉన్నార'ని చెప్పారు. ఇక ఈ సమయంలో గిరాకీ తగ్గుతుందా అన్న అనుమానాలు రావొచ్చు. అయితే.. పరిశ్రమలు ఎన్నటికీ వినియోగాన్ని తప్పించుకోలేవు. ఆధునిక సాంకేతికతలో వెండి తప్పనిసరిగా మారింది. అంతర్జాతీయ మందగమనం వంటిదేదో ఎదురైతే తప్ప గిరాకీ తగ్గే ప్రసక్తే లేదని విశ్లేషకులు అంటున్నారు.




**ఇపుడు కొనాలా.. వద్దా?**

'వెండి ధరపై దీర్ఘకాలంలో బులిష్‌గానే ఉన్నాం. అయితే ఊగిసలాటలు మాత్రం తప్పవ'ని బెనర్జీ తెలిపారు. 'దిద్దుబాటు 10–15% వరకు కనిపించడం సాధారణమే. ఒక వేళ అనిశ్చితులు పెరిగితే 20–25% వరకూ పతనం కొనసాగొచ్చు. మదుపర్లు సరైన సమయం కోసం ఎదురుచూడడం కంటే 'ట్రైపాడ్' వ్యూహం అవలంబించడం మంచిది. అంటే ఒక భాగం ప్రస్తుతం, క్రమంగా కొద్ది కాలం పాటు ఇంకో భాగం, మూడో భాగం భారీ దిద్దుబాటు కోసం అట్టేపెట్టిఉంచుకోవడం మంచిది. ఇక పోర్ట్‌ఫోలియోలో వెండినీ జత చేసుకోవాలి. అంతే తప్ప దానిని మాత్రమే పరిగణించరాదు. మొత్తం పోర్ట్‌ఫోలియోలో వెండి, బంగారం 25–30% వరకు కేటాయించుకోవచ్చు. ఇందులోనూ బంగారం, వెండిని 60:40/70:30 నిష్పత్తిలో ఉంచుకోవచ్చ'న్నారు.

**ఏటా సమీక్ష తప్పనిసరి..**

'వెండికి ఉన్న 'హైబీటా' తత్వం వల్ల ఊగిసలాటలు అధికంగా ఉంటాయి. కాబట్టి ఆ నిష్పత్తులు సరిపోతాయ'ని వివరించారు. ప్రస్తుతం రికార్డు గరిష్ఠాలకు వెండి చేరింది కదా అని స్వల్పకాల లాభాల స్వీకరణపై దృష్టి పెట్టడం మంచిది కాదు. అసెట్ అలొకేషన్, పీరియాడిక్ రీబ్యాలెన్సింగ్‌పై దృష్టి పెట్టాలని సూచించారు. డీ డాలరైజేషన్ వేగవంతమవుతోన్నందున అన్ని అసెట్ విభాగాల్లోనూ ఊగిసలాటలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఏటా పోర్ట్‌ఫోలియోను సమీక్షించుకోవడం తప్పనిసరనీ తెలిపారు.వెండి అనేది నిర్మాణాత్మకంగా బలంగా కనిపిస్తున్నా.. ఊగిసలాటలు భారీగా ఉంటాయి. అందుకే భావోద్వేగ నిర్ణయాల కంటే, క్రమశిక్షణతో కేటాయింపులు చేసుకోవడం మంచిది.

## ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, జనవరి 25 (నినాదం) :** నాచారం సర్కిల్ హెచ్ బి కాలనీ డివిజన్ అపోలో ఫార్మసీ ఆధ్వర్యంలో లక్ష్మీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ కు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ లు. హెల్త్ క్యాంప్ లో బిపి, షుగర్, డెంటల్, మరియు కంటి పరీక్షలు, లివర్ ఫంక్షనింగ్, లంగ్స్ ఫంక్షనింగ్, డర్మటాలజీ వంటి ఫుల్ బాడీ చెకప్ కు సంబంధించిన పరీక్షలు అన్ని కూడా ఉచితంగా చేస్తున్నారని ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు జనరల్ ఫిజీషియన్ డాక్టర్ అమీర, కార్డియాలజిస్ట్ డాక్టర్ సునీల్ మాథ్యూ, డెర్మటాలజిస్ట్ డాక్టర్ దివ్య, ఆర్థోపెడిక్ డాక్టర్ సుధాకర్ రెడ్డి, డెంటిస్ట్ డాక్టర్ నిషిత, సిబ్బంది, కుషాయిగూడ ఎస్ఐ సతీష్, బీఆర్ఎస్ పార్టీ హెచ్ బి కాలనీ డివిజన్ మాజీ అధ్యక్షులు వంజరి ప్రవీణ్ కరిపే, కాలనీ అధ్యక్షుడు రామ్మోహన్ రావు, బాల్ రెడ్డి, సుబ్బా రెడ్డి, కోటిరెడ్డి, కామేశ్వర రావు, రామ్ రెడ్డి, ఖాన్, ముత్యాలరావు, నర్సింగ్ రావు, చక్రవర్తి, వెంకటేశ్వర రావు, మాధవ రావు, సత్య నారాయణ, వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు.

## చిత్తరమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్, జనవరి 25 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారంలో దశాబ్దాల క్రితం వెలసిన కొలిచిన భక్తుల పాలుట కొంగుబంగారమై నిలిచిన శ్రీ చిత్తారమ్మ దేవి జాతర బ్రహ్మోత్సవ వేడుకలలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, అతని సోదరుడు కంటెస్టెడ్ కార్పొరేటర్ కూడా శ్రీనివాస్ గౌడ్ తో కలిసి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ఆలయ మర్యాదలతో కూన శ్రీశైలం గౌడ్, అతని సోదరుడు శ్రీనివాస్ గౌడ్ లను ఘనంగా సత్కరించారు.

## ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



**అల్వాల్, జనవరి 25 (నినాదం) :** ప్రతి కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని అల్వాల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్ అన్నారు. మచ్చ బొల్లారం డివిజన్ శ్రీ సాయి నగర్ నగర్ కాలనీలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అల్వాల్ పట్టణ కేంద్రంలోని ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వాహన దారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించి సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని అన్నారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు. మైనర్లు డ్రైవింగ్. హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయడం. సీటు బెల్టు పెట్టుకోవడం. వేగంగా నియంత్రణ. ట్రాఫిక్ సిగ్నల్ జంపింగ్. తదితర అంశాలపై పౌరులలో విస్తృతంగా స్థాయిలో అవగాహన పెంపొందించడం.రోడ్డు ప్రమాదాలను తగ్గించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. శ్రీ సాయి నగర్ నూతన కమిటీ అధ్యక్షులు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి జనార్దన్ రెడ్డి, ఉపాధ్యక్షులు భోజిరెడ్డి, జాయింట్ సెక్రెటరీ రహమతుల్లా, కమిటీ సభ్యులు నరసింహారెడ్డి, విజయ్ కుమార్, శ్రీకాంత్, ఎస్సై రాఘవేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

## మల్కాజిగిరిలో ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ




**అల్వాల్, జనవరి25 (నినాదం):** జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని మల్కాజిగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుంచి నేరేడ్మెట్ ఎక్స్?రోడ్డు వరకు సాగిన ఈ ర్యాలీలో అధ్యాప కులతో కలిసి సుమారు 1,100 మంది విద్యార్థులు పాల్గొని 'వోట్ ఈజ్ మై వాయిస్, వోట్ ఈజ్ మై రైట్, వోట్ ఫర్ ష్యూర్' అనేనినాదాలతో రహదారులను మారుమోగించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఉమాదేవి మాట్లాడుతూ ఓటుతోనే ప్రజాస్వామ్యం నిలబడుతుందని, ప్రతి పౌరుడు తనఓటుహక్కునుతప్పని సరిగావినియోగించుకోవాలని సూచించారు. ఓటు ద్వారా సరైన నాయకత్వాన్ని ఎన్నుకునే అవకాశం లభిస్తుందని, ఓటు శక్తిని ఎవరూ తక్కువగా అంచనా వేయలేరని తెలిపారు. స్టూడెంట్ కౌన్సిలర్ డాక్టర్ జి. రాజమౌళి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకుని ఎన్నికల్లో తప్పకుండా పాల్గొనాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఓటు వ్యవస్థే సమాజ దిశను మార్చే శక్తి కలిగి ఉందని వివరించారు. అధ్యాపకులు విద్యాసాగర్ రెడ్డి, డాక్టర్ గోపీ తదితరులు కూడా ప్రజాస్వామ్య విలువలపై విద్యార్థులకు అవగా హన కల్పించారు. అదేవిధంగా పేరెంట్, టీచర్ సమావేశంలో ఇంటర్ బోర్డు ప్రత్యేక అధికారి డాక్టర్ జ్యోష్నా మాట్లాడుతూ విద్యార్థులు ఆసక్తితో చదివి తమ కలలతో పాటు తల్లిదండ్రుల ఆశ యాలను సాకారం చేసుకునే దిశగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని ఓటు హక్కు ప్రాధాన్యతపై సందేశాన్ని సమాజానికి చేరవేశారు.

## రాజా బహదూర్ వెంకటరామిరెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, జనవరి 25 ( నినాదం ) :** నాచారం సర్కిల్ మల్లాపూర్ డివిజన్ ఎలిఫెంట్ సర్కిల్ లో నిర్వహించిన రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి వర్ధంతి కార్యక్రమంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, సమాజ సేవకుడిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మల్లాపూర్ రెడ్డి సంఘం ప్రధాన కార్యదర్శి దోమ శ్రీనివాస్ రెడ్డి, కోదండం ధర్మారెడ్డి ముత్యం రెడ్డి కృష్ణారెడ్డి, మల్లారెడ్డి, శైలేష్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, దేవిరెడ్డి రంగారెడ్డి, నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బోదాసు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చిత్తారమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

**కుత్బుల్లాపూర్, జనవరి 25 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారం డివిజన్లో భక్తుల చింతలను తీర్చే శ్రీ చిత్తారమ్మ దేవి జాతర బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానందుడు ఆలయ మర్యాదలతో అర్చకుల వేదమంత్రాల మధ్య ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు మాట్లాడుతూ....చింతలను తీర్చే చిత్తారమ్మ తల్లి భక్తులందరి కరుణించి కాపాడాలన్నారు. శ్రీ మాత యోగా అన్నపూర్ణేశ్వరి ఆలయములో అమ్మవారిని సేవించిన ఎమ్మెల్యే. గాజులరామారం డివిజన్ శ్రీమాతా యోగ అన్నపూర్ణేశ్వరి దేవాలయంలో యోగాచార్య పూజ శ్రీ జగన్ గురుజీ ఆధ్వర్యంలో నిర్వహించిన దేవాలయ 26వ వార్షికోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అన్నపూర్ణేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు





కార్పొరేటర్ రావుల శేషగిరిలు ఎమ్మెల్యేను ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

### కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డికి

## డిప్యూటీ మేయర్ ఘన నివాళులు



**హైదరాబాద్, జనవరి 25 (నినాదం) :** చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి గారి అకాల మరణం పట్ల ఆదివారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి గారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కర్మన్ఘాట్?లోని మధుసూదన్ రెడ్డి గారి నివాసానికి వెళ్లి, వారి భౌతిక దేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజాప్రతినిధిగా వంగా మధుసూదన్ రెడ్డి గారు ప్రజాసేవకు అంకితమై నిరంతరం పనిచేశారని, ఆయన అందించిన సేవలు ప్రశంసనీయం మరియు స్మరణీయమని పేర్కొన్నారు. ఆయన అకాల వియోగం ప్రజలకు, పార్టీకి తీరని లోటు అని తెలిపాబరు. మధుసూదన్ రెడ్డి గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, బంధువులకు, శ్రేయోభిలాషులకు తన ప్రగాఢ సానుభూతి మరియు సంతాపాన్ని డిప్యూటీ మేయర్ తెలియజేశారు. ఆయన సేవాభావం, నాయకత్వ లక్షణాలు ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని ఆమె అన్నారు.

## క్రీడలతో శారీరక దృఢత్వం, మానసికోల్లాసం కలుగుతుంది

### బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

**కుత్బుల్లాపూర్, జనవరి 25 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ సర్కిల్ దుండిగల్ లో నిర్వహించిన "దుండిగల్ ప్రీమియర్ లీగ్" క్రికెట్ పోటీలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై లీగ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని ప్రతి ఒక్కరూ క్రీడల పట్ల ఆసక్తి చూపి దృఢంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శంభిపూర్ కృష్ణ, జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మేడ్చల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవి యాదవ్, జక్కుల కృష్ణ యాదవ్, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, జక్కుల శ్రీనివాస్ యాదవ్, కొల్తూరు మల్లేష్, పాక్స్ ఎక్స్



వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, నాయకులు కమ్మరి వీరేష్, నర్సింగ్ గౌడ్, ధారా మహేష్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలతో పేద ప్రజానీకానికి ఎంతో దోహదం

### కొలను హనుమంత రెడ్డి

**కుత్బుల్లాపూర్, జనవరి 25 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి లోని రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, వేల్యూ మెడ్ హాస్పిటల్ వారి సౌజన్యంతో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మం త్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్యాంపును ప్రారం భించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. పేదలు, మధ్యతరగతి ప్రజలు మంచి వైద్య సేవలు పొందేలా స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో



కొలన్ జీవన్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్, సిద్దనోల సంజీవరెడ్డి, మైసిగారి శ్రీనివాస్, సంఘ అధ్యక్షులు నవీన్,సురేష్, విద్య సాగర్, శ్రవణ్, ఫణింద్ర, వినయ్, రవీందర్, కిరణ్ వైద్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## దోమ.. విజృంభిస్తుంది!

### నివారణ చర్యల్లో యంత్రాంగం నిర్లక్ష్యం

### కునుకు నిద్ర లేని రాత్రులు గడుపుతున్న ప్రజలు



**అల్వాల్, జనవరి25 (నినాదం) :** అల్వాల్ సర్కిల్ పరిధిలో కొత్తచెరువు. చిన్న రాయుడు చెరువు. మొత్కులకుంట చెరువులలో గుర్రపు డెక్కతో నిండిపోయింది. దీనితో చెరువు పరిసరాల కాలనీలలో దోమల బెడద తో బెబ్బెలు ఎత్తిపోతున్నారు. సుమారు 21 ఎకరాల వరకు చెరువు ఉండగా అందులో 20 ఎకరాలలో గుర్రపు డెక్క విస్తరించింది. సాయంత్రం సమయంలో దుర్వాసన ఎక్కువగా రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పటికప్పుడు గుర్రపు డెక్కన్ తొలగిస్తున్నామని జిహెచ్ఎంసి అధికారులు ప్రకటిస్తున్నప్పటికీ ఆచరణలో మాత్రం చూపడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. చెరువులలో గుర్రపు డెక్క ఎక్కువగా పెరగడంతో చెరువు లోపలికి ఆక్సిజన్ చేరకపోవడంతో అందులోని జలచరాలు ఆగిపోతాయి. ఆక్సిజన్ లేకపోవడంతో బ్యాక్టీరియా పెరుగుతుంది. దోమల లార్వా వృద్ధి చెంది దోమలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఈ కారణంగా విష జ్వరాలు అవకాశాలు ఉన్నాయి దోమలతో మలేరియా. డెంగు. వంటి వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయి. ఎందుకంత నిర్లక్ష్యం. చెరువులలో గుర్రపు డెక్క పెరగడంతో అనేక సమస్యలు వస్తాయని జిహెచ్ఎంసి ఎంటమాలజి అధికారులు తెలిసినప్పటికీ పట్టించుకోకపోవడం దారుణం చలికాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశాలు ఎక్కువగా ఉంటుంది తెలిసి కూడా గుర్రపు డెక్కన్ తొలగించకపోవడం దోమల వల్ల అనేక వ్యాధులు కారణమయ్యే దోమల నిర్మూలన విషయంలో అధికారులు నిర్లక్ష్య ధోరణి తో ఉండడం సరికాదని పలు కాలనీవాసులు అన్నారు. చెరువులలో కాలుష్యం. పెరగకుండా గుర్రపు డెక్క తొలగించే చర్యలు వెంటనే చేపట్టాలని ఇప్పటికైనా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని చెరువుల పరిసరాల కాలనీవాసులు కోరుతున్నారు.

## కొడంగల్ మున్సిపల్ చైర్మన్ బీఆర్ఎస్‌దే

- మున్సిపల్ ఎన్నికలతో ముఖ్యమంత్రి కి కనువిప్పు కలిగిస్తాం
- అభివృద్ధిని హకీంపేటకు తరలించడం వెనుక గల ఆంతర్యం ఏమిటి?
- సోదరుడి భూదందాల కోసమే హకీంపేట పై ఫోకస్
- మీడియా సమావేశం లో పట్నం నరేందర్ రెడ్డి
- ముఖ్యమంత్రి పాలన తీరుపై మండిపాటు



**కొడంగల్, జనవరి,25(నినాదం) :** జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డుల్లో బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటామని, ఛైర్మన్ సీటును కైవసం చేసుకుంటామని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కొడంగల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన తీరుపై, కొడంగల్ అభివృద్ధి పై ముఖ్యమంత్రి తీరును విమర్శించారు. తాను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు గ్రామ పంచాయతీ గా ఉన్న కొడంగల్ ను మున్సిపల్ గా తీర్చిదిద్దామని,100 కోట్ల రూపాయల తో కొడంగల్ ను అభివృద్ధి చేశామని చెప్పారు. ఇప్పటికీ తాము చేసిన అభివృద్ధే కనపడుతుంది కానీ రేవంత్ రెడ్డి కొడంగల్ లో అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు. 3 కోట్ల రూపాయల తో మున్సిపల్ కార్యాలయం నూతన భవనాన్ని నిర్మించామని,తాము నిర్మించిన భవనాన్ని ముఖ్యమంత్రి సోదరుడు ప్రారంభించారని తెలిపారు. గెస్ట్ హౌస్ నిర్మాణానికి 5 కోట్ల రూపాయలు తమ హయాంలో మంజూరు చేశామన్నారు. మేము తీసుకువచ్చిన అగ్నిమాపక కేంద్రం ను ఇక్కడ నుండి హకీంపేట కు తరలించారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన వెటర్నరీ మెడికల్ కాలేజీ, ఇంటిగ్రేటెడ్ గురుకుల కళాశాలలు ఇతరత్రా ప్రభుత్వ కార్యాలయాలు అన్ని కూడా హకీంపేట కు తరలించడం వెనుక గల ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. తన సోదరుడి భూదందాల కోసమే, అభివృద్ధి పనులన్నీ హకీంపేటకు తరలిస్తున్న మాట వాస్తవం కాదా అని నిలదీశారు. కొడంగల్ లో శంకుస్థాపన చేసిన పనులన్నీ కొడంగల్ లో నే పునర్నిర్మాణం చేపట్టాలని లేకపోతే అఖిలపక్ష లను కలుపుకుని ఉద్యమిస్తామని సవాల్ చేశారు. ఇంటిగ్రేటెడ్ గురుకుల భవనాలు, వెటర్నరీ మెడికల్ కాలేజీ, అగ్నిమాపక కేంద్రం వంటి తదితర కార్యాలయాలు కొడంగల్ లో నిర్మించేదాకా పోరాటం ఆపేది లేదని అన్నారు. రోడ్డు వెడల్పులో ఏ నిబంధనలతో పరిహారం చెల్లిస్తున్నారనీ, ల్యాండ్ ఆక్వేషన్ నిబంధనల ప్రకారం నాలుగింతలు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వరంగల్ ఎయిర్ పోర్ట్ కోసం అక్కడి బాధితులకు ఒకరకంగా, కొడంగల్ బాధితులకు ఓ రకంగా నష్టపరిహారం ఇవ్వడం సరికాదని, కొడంగల్ బిడ్డల పై చిన్నచూపు తగదని హితవు పలికారు. ఈకార్యక్రమంలో కొడంగల్ మండల పార్టీ అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, బొంరాస్ పేట్ అధ్యక్షుడు కోట్ల యాదగిరి, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, మధుసూదన్ యాదవ్, దయాకర్ రెడ్డి,శేరి నారాయణ రెడ్డి, భీం లు, తదితరులు పాల్గొన్నారు.

### హైదరాబాద్ వద్దు.. సైబరాబాద్ ముద్దు' పోస్ట్ కార్డులతో

## ప్రజల వినూత్న నిరసన




**రాజేంద్రనగర్ జనవరి 25 (నినాదం) :** జిహెచ్ఎంసి రాజేంద్రన గర్ సర్కిల్ లోని బండ్లగూడ జాగీర్ ప్రాంతాన్ని గ్రేటర్ హైదరాబా ద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక ప్రజలు బీఆర్ఎస్ నాయకులు వినూత్న రీతిలో నిరసన చేప ట్టారు. శనివారం బండ్లగూడ చౌరస్తా వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డుల ద్వారా తమ నిరసనను తెలియజేశారు. రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి భారీ స్పందన లభించింది. "హైదరాబాద్ వద్దు – సైబరాబాద్ ముద్దు" అనే నినాదంతో స్థానిక ప్రజల చేత ముఖ్యమంత్రికి ఉత్తరాలు రాయించారుబండ్ల గూడను గ్రేటర్ హైదరాబాద్?లో కలపడం వల్ల స్థానికులపై పన్నుల భారం పెరుగుతుందని, పరిపాలన ఇబ్బందులు ఎదురవుతాయని వారు ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, మాజీ మేయర్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు నాగరాజుతో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జవహర్ నగర్లో బీజేపీ నూతన కార్యాలయం ప్రారంభం

**జవహర్ నగర్, జనవరి 25 ( నినాదం):** జవహర్ నగర్ పశ్చిమ శాఖ ప్రధాన కార్యదర్శి వేపుల సన్నీ ఆధ్వర్యంలో బృందావనం కాలనీ నందు భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్ , మాజీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొంపెల్లి మోహన్ రెడ్డి హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. అలాగే జవహర్ నగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ చైర్మన్ కుతాడి శ్రీనివాస్, ప్రత్యేక అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని మరింత విశేషంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బృందావనం కాలనీతో పాటు జవహర్ నగర్ పరిసర ప్రాంతాల్లో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కార్యాలయం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ కార్యాలయం కేంద్ర బిందువుగా మారుతుందని తెలిపారు. కార్యకర్తలు ప్రజలతో నేరుగా అనుసంధానం కావడానికి, స్థానిక సమస్యల పరిష్కారానికి ఈ కార్యాలయం కీలక పాత్ర పోషిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ బీజేపీ కార్యకర్తలు, వివిధ కాలనీల కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహంగా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యకర్తల ఉత్సాహం, ప్రజల హాజరు పార్టీపై పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనంగా నిలిచింది. రానున్న రోజుల్లో జవహర్ నగర్ ప్రాంతంలో బీజేపీ మరింత శక్తివంతంగా ఎదుగుతుందనే ఆశాభావం ఈ కార్యక్రమం ద్వారా వ్యక్తమైంది. ఈ కార్యక్రమంలోసంతోష్ గుప్తా వేపుల సన్నీ గిరి కత్తుల వెంకన్న డాక్టర్ యాదగిరి మల్లికార్జున్ గౌడ్ రఘురాం చారి అనిల్ గుప్తా కర్లపూడి జోగారావు మాజీ కార్పొరేట్ పానుగంటి బాబు మహేశ్వరి గౌడ్, లలిత, లిఖిత యాదవ్, రాము నాయక్, సందీప్ ముదిరాజ్, పాల్గొన్నారు.





## యూరియా ఆన్లైన్ యాప్
# పూర్తిగా రద్దు చేయాలి

### రాష్ట్ర రైతు సంఘం నల్గొండ జిల్లా కార్యదర్శి గురుజ రామచంద్రం



**మునుగోడు, జనవరి 24 (నినాదం):**
యూరియా ఆప్ ని పూర్తిగా రద్దు చేయాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గురుజ రామచంద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో, రైతులతో కలిసి రాస్తా రోకో, ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఫెర్టిలైజర్ వికాస్ యోజన యాప్ తీసుకురావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అన్నారు. గ్రామాలలో స్మార్ట్ ఫోన్లు లేకపోవడం వలన అలాగే ఇంటర్నెట్ సౌకర్యం లేక పోవడం వలన, సర్వర్ బిజీగా ఉండడం వలన అలాగే లాంగ్వేజ్ సమస్య వలన, తదితర సాంకేతిక సమస్య వలన యూరియాను సరైన సమయంలో అందించకపోతున్నారు. ఈ సమస్యలపై ఎవరికి ఫిర్యాదు ఇవ్వాలో అర్థం కాక రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. గత మాదిరిగానే ప్రభుత్వం సొసైటీల ద్వారా ఫెర్టిలైజర్ షాప్ లో యూరియాను అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరి నాట్లు అయిపోయి నెలరోజులు కావస్తున్న యూరియా అందుబాటులో లేక రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రైతులకు యూరియాను సకాలంలో అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలుగురి నరసింహ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బండమీది యాదయ్య మందుల పాండు, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, జిల్లా కౌన్సిల్ సభ్యులు చలపతి, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు సతీష్ కుమార్, బిలాలు, మండల కార్యవర్గ సభ్యులు ఈదుల కంటి కైలాష్, దుబ్బ వెంకన్న, కురుమూర్తి ముత్తయ్య, బి నరసింహ, ముంత నరసింహ, బైరవకొండ వెంకన్న, నందిపాటి అశోక్, జి నరసింహ, కట్ట బాలు, జి నరేందర్, సత్యనారాయ, ఉదయ్ కుమార్ కట్కూరి లింగస్వామి, బి కిరణ్ ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఉదయ్ కుమార్, మిరియాల యాదయ్య పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బొల్లం బేషరతుగా క్షమాపణ చెప్పాలి

### జిల్లా ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు కారింగుల అంజన్ గౌడ్

**కోదాడ,జనవరి 24(నినాదం):**



ఉత్తమ్ దంపతులపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని జిల్లా ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు కారింగుల అంజన్ గౌడ్ పేర్కొన్నారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ... తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశం కోసం సేవలందించిన కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి పై వ్యక్తిగతంగా చేసిన వ్యాఖ్యలు రాజకీయాలలో సరికావున్నారు. అభివృద్ధి తమ శ్వాసగా, కోట్ల రూపాయల నిధులతో ఉత్తమ్ పద్మావతి రెడ్డి దంపతులు కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తున్నారని అటువంటి వ్యక్తులపై చౌకబారు విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇటువంటి మాటలు రాజకీయాలలోకి రావాలనుకుంటున్న యువతపై చెడు ప్రభావాన్ని చూపిస్తాయి అన్నారు. బహిరంగ సభలో ర్యాలీలలో మాట్లాడేటప్పుడు నియంత్రణతో మాట్లాడాలని హితవు పలికారు.తక్షణమే మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

## గణతంత్ర దినోత్సవానికి ఘనంగా ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం



**వనపర్తి ప్రతినిధి, జనవరి 25 (నినాదం)**
జనవరి 26న నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పక్కా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలకు వచ్చే ప్రజలకు సౌకర్యంగా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. పరేడ్ నిర్వహణ, అతిథుల సీటింగ్, జెండా ఆవిష్కరణ, సాంస్కృతిక కార్యక్రమాలు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, విద్యుత్ సరఫరా, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని సూచించారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డిపిఆర్ఓ సీతారామ్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణకు
## ఓటు ఒక ఆయుధం : ఆర్డీవో గణేష్



**డోర్నకల్/మరిపెడ జనవరి 25(నినాదం):**
జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని మరిపెడ ఎమ్మార్వో కార్యాలయ ఆవరణంలో ముగ్గుల పోటీని నిర్వహించి బహుమతులను ఆర్డీవో గణేష్ బాబు చేతుల మీదుగా ప్రధానం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు అనేది నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడానికి ఓటు ఎంతో గానే ఉపయోగపడుతుందన్నారు.అధిక శాతం యువకులు ఓటింగ్ తప్పనిసరిగా పాల్గొని ఓటును నమోదు చేసుకున్నప్పుడే మంచి ప్రజాప్రతినిధిని ఎన్నుకోగలమన్నారు.ఓటు వేసేటప్పుడు కులాన్ని,ధనాన్ని చూసి వేయకుండా మంచి నాయకుడిని ఎన్నుకున్నప్పుడే అభివృద్ధి అనేది జరుగుతుందన్నారు. ఓటు హక్కు కలిగినప్పుడు నుండి అధిక సార్లు ఓటు వేసిన వృద్ధులను ఘనంగా సన్మానించారు.ఓటర్లకు 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కృష్ణవేణి,ఆర్ ఐ శరత్ చంద్ర గౌడ్,మున్సిపల్ కమిషనర్ విజయ్ ఆనంద్,కార్యాలయ సిబ్బంది,మెప్మా,హాస్టల్ వార్డెన్ లు,విద్యార్థులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు శక్తివంతమైన ఆయుధం

### ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి - జిల్లా ఎన్నికల అధికారి ఆదర్శ్ సురభి పిలుపు

**వనపర్తి ప్రతినిధి, జనవరి 25 (నినాదం):**
ప్రజాస్వామ్యంలో ఓటు అనేది అత్యంత శక్తివంతమైన ఆయుధమని, మంచి సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు.ఆదివారం వనపర్తి జిల్లా ఐడిఓసి మీటింగ్ హాల్‌లో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఇతర జిల్లా స్థాయి అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం రిపబ్లిక్ డే కి ఒక రోజు ముందు అంటే జనవరి 25,1950న ఏర్పడిందని, అందుకే ప్రతి ఏటా ఈ రోజున జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని వివరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది అత్యంత శక్తివంతమైన ఆయుధమని, మంచి సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఇందుకోసం ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. డిజిటల్ ప్లాట్‌ఫారమ్స్ ద్వారా కూడా సులభంగా నమోదు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. జిల్లాలో ప్రస్తుతం 5.06 లక్షల మంది ఓటర్లు ఉన్నారని, అందులో సగానికి పైగా మహిళా ఓటర్లు ఉన్నారని తెలిపారు. మహిళలు ఓటింగ్ ప్రక్రియలో ఉత్సాహంగా పాల్గొంటున్నారని ఆయన అభినందించారు.



మై ఇండియా మై ఓట్ (My India - My Vote: Citizen at the Heart of Democracy) అనే ఇతివృత్తంతో (Theme) జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య మాట్లాడుతూ మంచి సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్క ఓటు కీలకమని తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.18 ఏళ్లు నిండిన వారు ఫామ్ 6 ద్వారా దరఖాస్తు చేసుకుని ఓటు హక్కును పొందవచ్చని తెలిపారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందాలని, అంతేకాకుండా దాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా తయారీ, ఎన్నికల విధుల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, సిబ్బందికి కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. అదేవిధంగా వికలాంగ ఓటర్లకు, సీనియర్ సిటిజన్ ఓటర్లకు, ట్రాన్స్ జెండర్ ఓటర్లకు,18 ఏళ్ల నుండి కొత్తగా ఓటు హక్కు కలిగిన ఓటర్లను సన్మానించారు. అంతకుముందు, ఓటర్లలో అవగాహన కల్పించేందుకు మర్రికుంట లోని తెలంగాణ గిరిజన సంక్షేమ పాఠశాల నుండి ఐడిఓసి వరకు విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా శాఖల అధికారులు, ఎన్నికల అధికారులు, తహసిల్దార్లు, సీనియర్ సిటిజన్ ఓటర్లు, విద్యార్థులు, కొత్త ఓటర్లు, వికలాంగ ఓటర్లు, తదితరులు పాల్గొన్నారు.



## బాలల హక్కులను రక్షించడంలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సంస్థ కీలక పాత్ర

### ఆర్డీఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్

**వనపర్తి ప్రతినిధి, జనవరి 25 (నినాదం) :**
బాలల హక్కులను పరిరక్షించడంలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సంస్థ కీలక పాత్ర పోషించిందని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్ అన్నారు. బాలల హక్కులను పూర్తిస్థాయిలో వారికి అందించడంలో, బాల్య వివాహాలను నిర్మూలించడంలో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సంస్థ యానివర్సరీ డే జనవరి 25 కావడం, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ నెట్వర్క్ లో భాగస్వామి అయినందుకు గర్వపడుతూ హర్ష వ్యక్తం చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులతో క్యాండిల్ ర్యాలీ నిర్వహించి బాల్య వివాహ నిషేధ చట్టం 2006 గురించి విద్యార్థులకు వివరించారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్ మాట్లాడుతూ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ నెట్వర్క్ లో భాగస్వామిగా ఉంటూ బాలల హక్కులను పరిరక్షించడంలో ముందడుగు వేస్తున్నామని, ప్రభుత్వ యంత్రాంగం కూడా చాలా చురుకుగా పనిచేస్తుందని



పేర్కొన్నారు. ఇదేవిధంగా జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ నెట్వర్క్ తో, ప్రభుత్వంతో కలిసి క్రియాశీలకంగా పనిచేస్తూ 2030 నాటికి బాల్య వివాహాలను నిర్మూలించి బాల్య వివాహ రహిత భారత్ నిర్మాణానికి పునాదులు వేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ కోఆర్డినేటర్స్ అడ్విన్ థామస్, చంద్రశేఖర్, శ్రీలక్ష్మి, అరుణ, కన్నన్ కుమార్, రాజశేఖర్, దివ్యభారతి, ముబిన్, విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## డోలారోహణ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జనవరి 25 (నినాదం):**
పెద్దమందడి మండలం అల్వాల గ్రామానికి చెందిన కుప్పిరెడ్డి బాల్ రెడ్డి, మౌనికల కుమారుడు రియాన్స్ రెడ్డి డోలారోహణ కార్యక్రమా నికి ఆది వారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరయ్యారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే చిన్నారి బాబును ఆశీర్వదించారు. పిల్లల జీవితాన్ని చెరిగిపోని కొన్ని సందర్భాలను ఈ విధంగా చేసుకోవడం ద్వారా వారి భవిష్యత్తులో ఇలాంటివి తీపి జ్ఞాపకాలుగా మిగిలిపోతాయని ఎమ్మెల్యే పేర్కొ న్నారు. డోలారోపణ వేడుకొచ్చేసిన చిన్నారి తల్లి దండ్రులను ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి పట్టణ కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, పెద్దమందడి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శంకరమ్మ మృతికి ఎమ్మెల్యే నివాళులు

**వనపర్తి ప్రతినిధి, జనవరి 25 (నినాదం):**
వనపర్తి జిల్లా కేంద్రంలోని నర్సింగాయపల్లికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు రుక్మారెడ్డి తల్లి శంకరమ్మ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శంకరమ్మ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వయసు పైబడిన శంకరమ్మ అస్వస్థతకు గురై మృతి చెందినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్ రెడ్డి, శరవంద, పరుశరామ్, ఎల్ఐసి కృష్ణ యాదవ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## దేశం కోసం పోరాడిన మాజీ సైనికుడి పై
# వ్యక్తిగత విమర్శలా?

## అవినీతి అక్రమాలకు కేరాఫ్! అడ్రస్ బొల్లం మల్లయ్య యాదవ్

- నీ హయాంలో కోదాడ ప్రజలు నియంత పాలనను చూశారు
- అవినీతి గురించి నువ్వు మాట్లాడడం దొంగే దొంగ అన్న చందంగా ఉంది
- ఖబడ్దార్ మల్లయ్య యాదవ్! తక్షణమే చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకో
- కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి



**కోదాడ,జనవరి25(నినాదం):**
అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అని అనంతగిరి కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కొండపల్లి వాసు, బుర్ర పుల్లారెడ్డి చుండూరు వెంకటేశ్వరరావు, దేగ కొండయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం మండల కేంద్రంలో వారు మాట్లాడు తూ... శనివారం కోదాడలో చేపట్టిన బిఆర్ఎస్ ర్యాలీ కర్ల రాజేష్ మృతికి నిరసనలా లేదని, రాజేష్ మృతిని అడ్డం పెట్టుకొని తన ఉనికిని కాపాడుకోవడం కోసం చేసిన ప్రసంగంలా ఉందన్నారు. దేశ రక్షణ కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన ఓ మాజీ సైనికుడిని, రాజకీయంగా ఎదురుకోలేక వ్యక్తిగతమైన విమర్శలకు మల్లయ్య యాదవ్ దిగడం సిగ్గుచేటు అన్నారు.. అవినీతి గురించి మల్లయ్య యాదవ్ మాట్లాడుతుంటే హాస్యస్పదంగా ఉందని ల్యాండ్ , సాండ్, సిండికేట్, సిఎంఆర్ రిలీఫ్ ఫండ్ చెక్కుల వంటి అవినీతిని పెంచి పోషించింది మల్లయ్య యాదవ్ అనే విషయం మర్చిపోయి అవినీతి మరకలేని ఉత్తమ్ దంపతులపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. నీ ప్రసంగంలో అభివృద్ధి గురించి మాట్లాడావు కదా! తట్టెడు మట్టి కూడా పొయ్యలేదు అన్నావు కదా!... మేము సవాల్ విసిరుతున్నాం మా అనంతగిరి మండల కేంద్రానికి నువ్వు రా !ఎన్టీఆర్ చౌరస్తాలో చర్చకు మేము సిద్ధం. గడిచిన రెండు ఏళ్లలో మేము చేసిన అభివృద్ధి ఏమిటో అనంతగిరి మండలానికి ఎన్ని నిధులు వచ్చాయో లెక్కలతో సహా బయటపెడతాం.. అన్నారు. తక్షణమే నువ్వు చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోనీ బహిరంగ క్షమాపణ చెప్పాలని లేకుంటే గ్రామ గ్రామాన అడ్డుకుంటామంటూ హెచ్చరించారు.. అనంతరం మల్లయ్య యాదవ్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, సర్పంచులు, వివిధ గ్రామాల శాఖ అధ్యక్షులు, యువ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య వ్యాఖ్యలు బాధాకరం



**కోదాడ,జనవరి25(నినాదం):**
మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పై కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన వ్యాఖ్యలు తనకు తీవ్రంగా బాధ కలిగించాయని ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భాష బోయిన భాస్కర్ రావు పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. మంత్రి దంపతులకు పిల్లలు లేరని చస్తే తల్లి కొరివి పెట్టే దిక్కు లేదంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ఎంత వరకు సమంజసమని నీది నోరా సెప్టిక్ ట్యాంక్ నా అని ప్రశ్నించారు. గతంలో కూడా ఇటువంటి ఎన్నోసార్లు చేశారని తక్షణమే మాజీ ఎమ్మెల్యే బొల్లం బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, నాయకులు ఉన్నారు.

## వెంకట్రాంపురం గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి

### సర్పంచ్ బోలికొండ జయరాజు




**కోదాడ,జనవరి25(నినాదం):**
గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ బోలికొండ జయరాజు అన్నారు. ఆదివారం గ్రామంలో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను ప్రోక్లెన్ సహాయంతో కట్ చేయించారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. విడతల వారీగా గ్రామంలో అభివృద్ధి పనులను చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చల్లా కోటయ్య, గ్రామ పెద్దలు అమరనేని శ్రీనివాస్, అమరనేని వేదాంత రావు, వేనపల్లి దామోదర్, వార్డు సభ్యులు బుల్లికొండ శారా రాంబాబు,శీలం మధు, కంటూ విజయ్అనూష., రేవల్ల లక్ష్మీ శ్రీను, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## అందరం కలిసి గుడి నిర్మించుకుందాం...



**కోదాడ,జనవరి 25(నినాదం):**
ఖానాపురంలోని ముదిరాజ్ కుల సంఘం సభ్యులందరం కలిసి పెద్దమ్మతల్లి దేవాలయం నిర్మాణం పూర్తి చేసుకుందామని సంఘం నాయకులు పేర్కొన్నారు. ఆదివారం కుల సంఘం సమావేశం ఏర్పాటు చేసుకొని సమస్యలపై చర్చించుకున్నారు. 70 శాతం వరకు గుడి నిర్మాణం పూర్తయిందని, మిగిలిన 30 శాతం నిర్మాణ పనుల కోసం కుల సంఘం సభ్యులు సహకరించాలని కోరారు. అనంతరం గ్రామ సర్పంచ్ కంటు లాజర్ మాట్లాడుతూ... గుడి నిర్మాణంలో భాగంగా తన వంతు సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు యువత పాల్గొన్నారు.

## భళా సూక్ష్మ కళా.... సుద్ధ ముక్కల పై జాతీయ నాయకులు...

**కోదాడ,జనవరి 24(నినాదం):**



కోదాడ పట్టణానికి చెందిన సూక్ష్మ కళాకారుడు వెగ్గల నరేష్ చారి 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సుద్ద ముక్కలపై పలువురు జాతీయ నాయకుల, స్వాతంత్ర్య సమర యోధుల ప్రతిమలను చెక్కి తన దేశభక్తిని చాటుకున్నాడు.నరేష్ చారి గతంలో సూక్ష్మ వస్తువులు బియ్యం, పప్పు, చింత గింజలు, సబ్బు బిళ్ళ లపై, పెన్సిల్ మొన పై పలు కళా ఖండాలు చెక్కి సూక్ష్మ కళ తో పలువురి మన్నలను పొందాడు. ప్రభుత్వం ప్రోత్సహిస్తే సూక్ష్మ కళలో మరింత రాణించి కోదాడ కు పేరు సాధిస్తానన్నాడు .

## మాజీ ఎమ్మెల్యే బొల్లం పై కేసు నమోదు చేయాలి

### కాంగ్రెస్ నాయకులు డీఎస్పీకి పిటీషన్

**కోదాడ,జనవరి 24(నినాదం);**
మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి లను దూషించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పై కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ నాయకులు ఆదివారం మూకుమ్మడిగా వెళ్లి డీఎస్పీకి శ్రీనివాస్ రెడ్డి కి పిటీషన్ అందజేసారు. ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తుల పై ఇష్ట మైన రీతి లో మాట్లాడి ,వారి స్థాయిని కించ పరచడమే కాకుండా, నియోజకవర్గ ప్రజల మనోభావాలు దెబ్బ తీసేవిధంగా ఉన్నాయని పిటిషన్ లో వెల్లడించారు. శాంతి యుతంగా ఉన్న కోదాడ లో ఒక మాజీ ప్రజా ప్రతినిధి అయి ఉండి అలజడులు సృష్టించే విధంగా ఉన్న ఆయన తీరుపై తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. గతం లో కూడా పలుసార్లు ఇటువంటి వ్యాఖ్యలు చేశారని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిల్లుట్ల శ్రీనివాసు రావెళ్ల కృష్ణారావు ఎండి కాజా భాయ్ తిపిరి శెట్టి రాజు వేమూరి విద్యాసాగర్ నెమ్మాది దేవమణి ప్రకాష్ బాబు తిప్పని. శ్రీనివాస్ చామర్తి బ్రహ్మం ముస్తఫా వంగవీటి శ్రీనివాసరావు ఏసు పాదం మల్లు నాగిరెడ్డి మల్లు వెంకట్ రెడ్డి బోలి శెట్టి రాము కుర్రి గోపయ్య ఎస్కే పాషా షేక్ ఇక్బాల్ సిరంశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న
## ప్రజల మనిషి వెన్ రెడ్డి రాజు

**మునుగోడు, జనవరి 24 (నినాదం):**



మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా.చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని, 16వ వార్డు బడుగు అంజయ్య కోడలు బడుగు సుజాత ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందడం జరిగింది. ఈ దశ దిన కర్మ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అనంతరం ,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎండి బాబా షరీఫ్, ఆవుల యేసు, చిలువేరు శ్రీశైలం, రాఘవేంద్ర, వీరుమల్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓటు శక్తివంతమైన ఆయుధం : కలెక్టర్ చంద్రశేఖర్

**నలగొండ ప్రతినిధి జనవరి 25 నినాదం):**



ఓటు హక్కు శక్తివంతమైన ఆయుధమని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం 16 వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఓటు హక్కు వినియోగించుకోవడంలో నిర్లక్ష్యం వహించవద్దని, ప్రతి ఓటరు చైతన్యం కావాలన్నారు. దేశంలో యంగ్ ఇండియన్స్ ను చైతన్యం చేసేందుకు వివిధారకాల ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటీవలి గ్రామ పంచాయతీ ఎన్నికలలో జిల్లాలో 80 శాతం ఓటర్లు ఓటు వేశారని,అసెంబ్లీ ఎన్నికల్లో అర్బన్ లో 60 శాతం ఓటర్లు మాత్రమే ఓట్లు వేశారన్నారు. మహిళా ఓటర్ల శాతం ఎక్కువగా ఉందని, గ్రామీణ ఓటర్లు ఎక్కువగా ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని, పట్టణ ఓటర్లు మాత్రం ఓటు వేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. ఓటు మనకున్న అత్యంత శక్తివంతమైన ఆయుధమని, ప్రజల అభిప్రాయాలు పాలనలో ప్రతిఫలించే మార్గం ఓటే అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడు భాగస్వామి అని కలెక్టర్ స్పష్టం చేశారు. 18 సంవత్సరాలు పూర్తయిన యువత తప్పనిసరిగా ఓటరు గా నమోదై ఎన్నికలలో బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలో గ్రామ స్థాయిలో ని ప్రతి ఓటరు ను నమోదు చేసి ఎస్ఐఆర్ 74 శాతంపూర్తి చేసినందుకు జాతీయ స్థాయిలో అవార్డు రావడం పట్ల ఈఆర్వోలను, బిఎల్ఓ లను అభినందించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ 18 సంవత్సరాలు నిండి కొత్తగా ఓటు హక్కును పొందిన 5 గురికి ఓటరు గుర్తింపు కార్డులు అందజేశారు. కార్యక్రమానికి హాజరైన వారందరి చేత జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రతిజ్ఞ చేయించారు.అంతకుముందు ఓటర్లను చైతన్య పరచడానికి ఉద్దేశించి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు" సండే సైకిల్" అనే నినాదంతో ఏర్పాటు చేసిన సైకిల్ ర్యాలీని జిల్లా కలెక్టర్ ప్రారంభిస్తూ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటరు అవగాహనతో పాటు, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో సైకిల్ ర్యాలీ చేపట్టినట్లు తెలిపారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, ఈఆర్వోలు , బిఎల్ఓ లు, విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.




# ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం

***- పెద్దపల్లి ఆర్.డి.ఓ బి.గంగయ్య***

***- ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి***

**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 25 (నినాదం)**



ప్రజాస్వామ్య దేశంలో ఓటు ఒక బలమైన ఆయుధమని, దీనిని ఎన్నికల సందర్భంగా పారదర్శకంగా వినియోగించు కొని మంచి పరిపాలన అందించే వారిని ఎన్నుకోవాలని పెద్దపల్లి ఆర్.డి.ఓ బి.గంగయ్య అన్నారు. ఆదివారం పెద్దపల్లి ఆర్.డి.ఓ బి.గంగయ్య సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటూ నిజాయితీగా నాయకులను ఎన్నుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు.పెద్దపల్లి ఆర్.డి.ఓ మాట్లాడుతూ,ఓటు ప్రాముఖ్యతను మరింత బలోపేతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా 2011 సంవత్సరం నుంచి జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని,మన దేశంలో పారదర్శకంగా,నిష్పక్షపాతంగా ఎన్నికలు జరుగుతాయని,ఎన్నికల సమయంలో ఎలక్షన్ కమిషన్ పరిధిలో ఉద్యోగులు విధులు నిర్వహిస్తారని,ఎవరు భయపడకుండా ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. 2026వ సంవత్సరం నా భారత దేశం – నా ఓటు అనే థీమ్ తో ఓటరు దినోత్సవం జరుగుతుందని, మనమంతా ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని, మన సమస్యలను పరిష్కరించే నాయకులను ఎన్నుకోవాలని తెలిపారు. మన దేశంలో కులం, మతం, ప్రాంతం, వర్గం, భాష, పేదరికం,ధనికులు అనే అంతరం లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించడం జరిగిందని అన్నారు. భారత దేశ భవిష్యత్తు ఖచ్చితంగా ఓటరు చేతిలో ఉంటుందని,ఎన్నికల సమయంలో సక్రమంగా ఓటు హక్కు వినియోగించు కోవాలని ఆర్.డి.ఓ పిలుపునిచ్చారు. అనంతరం పెద్దపల్లి ఆర్.డి.ఓ జిల్లాలో నూతనంగా ఓటు హక్కు పొందిన యువత ను ఓటరుగా నమోదు చేసుకున్నందుకు వారిని అభినందించి ఓటర్ కార్డులు అందజేశారు.సీనియర్ ఓటర్లను ఆర్డిఓ సన్మానించారు . ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ బండి ప్రకాష్,జిల్లా అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

## బీ.జే.పీ నేత వంశీకృష్ణ రక్తదానం

**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 25 (నినాదం)**



రక్తదానం చేయండి ప్రాణదాతలు కండని బి.జె.పి నేత వంశీకృష్ణ అన్నారు.ఆదివారం అనారోగ్యానికి గురై పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రాణాపాయ స్థితిలో ఉన్న కొంకటి చందు అనే వ్యక్తికీ పెద్దపల్లి జిల్లా బీ.జే.పీ సీనియర్ నేత కుక్క వంశీకృష్ణ రక్తం అందించి ప్రాణదాతగా నిలిచాడు.వివరాలిలా ఉన్నాయి.కమాన్ పూర్ మండ లం గుండారం గ్రామానికి చెందిన కొంకటి చందు కొద్దికాలంగా రక్త హీనత వ్యాదితో బాధపడుతున్నాడు.అతని పరిస్థితి విషమంగా ఉండటంతో అతడిని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా,అత్యవసర రక్తం ఎక్కించాలని వైద్యులు తెలిపారు. చందు తరపున బంధువులు బి 2 ఫౌండషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బెజ్జంకి నరేష్ ను సంప్రదించగా వెంటనే స్పందించిన ఆయన కుక్క వంశీకృష్ణ ద్వారా రక్తం ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా బి 2 ఫౌండషన్ అధ్యక్షుడు బెజ్జంకి నరేష్ మాట్లాడుతూ,ఆపదలో ఉన్నవారికి రక్తం అందించడం ప్రతీ ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని కోరారు. అనంతరం రక్తదాత వంశీకృష్ణను నరేష్ అభినందించారు.

# డా.జూపల్లి తిరుమలరావుకు దక్కిన అరుదైన గౌరవం

## నెల్సన్ మండేలా సేవారత్న హ్యూమానిటీరియన్ అవార్డు




**సుల్తానాబాద్, జనవరి 25 (నినాదం):**

తను చేసిన సేవల గాను డా. సర్పంచ్ జూపల్లి తి రుమల రావు కు అరుదైన గౌరవం దక్కింది. వారు నెల్సన్ మండేలా సేవారత్న హ్యూమానిటీరియన్ అవార్డు అందుకున్నారు.సుల్తానాబాద్ మండలం నర్సయ్య పల్లి గ్రామ నివాసి సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సౌత్ ఇండియా చై ర్మన్ గా, నర్సయ్య పల్లి సర్పంచ్ గా ఎన్నికైన డా. జూపల్లి తిరుమల రావు కి ఆదివారం పాండిచ్చేరి లో జరిగిన కార్యక్రమంలో ఆసియాన్ ఇంటర్నేషన ల్ కల్చర్ రీసర్చ్ యూనివర్సిటీ వారునెల్సన్ మం డేలా సేవారత్న, హ్యూమానిటీరియన్ అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జూపల్లి తిరు మల రావు మాట్లాడుతూ,.. తాను రాజకీయ రంగంలో, సామాజిక సేవా కార్యక్రమాల్లో అలాగే వ్యాపార రంగాల్లో చేసిన సేవలను, మానవ హ క్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరికీ సామాజిక న్యాయం అందేలా పని చేసినందుకు ఇంటర్నేష నల్ యూనివర్సిటీ వారు గుర్తించి నెల్సన్ మండే లా సేవారత్న అవార్డు ఇవ్వడం చాలా సంతోషం గా ఉందన్నారు. అలాగే తన సేవలను మెచ్చి స ర్పంచ్ గా నన్ను ఎన్నుకున్న ప్రజలకు, పార్టీ పెద్ద లకు, కార్యకర్తలకు, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పుడు ఇంతటి గొప్ప అవార్డు అం దించిన యూనివర్సిటీ పెద్దలకు యజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి ఓటరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

***- ఐతరాజ్ పల్లి సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్***

***- సీనియర్ సిటిజన్లను సన్మానించిన సర్పంచ్***

**సుల్తానాబాద్, జనవరి 25 (నినాదం):**

ప్రతి ఓటరు ఓటు హక్కును తప్పనిసరిగా విని యోగించు కోవాలని ఐత రాజుపల్లి సర్పంచ్ దీ కొండ భూమేష్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివా రం సుల్తానాబాద్ మండలం ఐతరాజు పల్లి గ్రా మంలో 25వ జాతీయ ఓటరు దినోత్సవ వేడు కలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతి థిగా హాజరైన సర్పంచ్ దీకొండ భూ మేష్ కుమార్ సీనియర్ సిటిజన్స్ దాసరి నారా య ణరెడ్డి, దాసరి బక్కారెడ్డి, ఎర్రం రాంరెడ్డి, కల్వ ల భీమయ్యలను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయం లో ఓటు హక్కు ప్రాధాన్యత పై ప్రజలకు అవగా హన కల్పించారు. ప్రజాస్వామ్యంలో ఓటు బల మైన ఆయుధమని అని తెలిపేందుకు ఆయన ప్ర తిజ్ఞ చేయించారు.ఈ కార్యక్ర మంలో ఉప సర్పం చ్ దాసరి మధుసూదన్ రెడ్డి, జిపిఓ సృజన, వార్డ్ మెంబర్ న్యా తరి అరవింద్ బి ఎల్ ఓ శ్రీలత,మా ధవి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# డివిజన్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల కార్యవర్గ సమావేశం

**మంథని జనవరి 25 (నినాదం)**



మంథని డివిజన్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఆదివారం ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల వీరేశం, వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రస్తుత రాష్ట్ర సెక్రటరీ మాతాంగి శ్రీనివాస్ ఆదేశాల మేరకు మంథని డివిజన్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పెద్దపల్లి రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా రీజినల్ ప్రధాన కార్యదర్శి రాజయ్య హాజరై ప్రసంగించారు. కార్మికుల సమస్యలు, పలు అంశాలపై చర్చించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంథని డి ఈ ప్రభాకర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడాకారులకు వాలీబాల్ కిట్ అందజేత

**మంథని జనవరి 25 (నినాదం):**

మంథని మండలానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకులు పొట్ల శ్రీకాంత్ వాలీబాల్ క్రీడాకారులకు కిట్ అందజేశారు. ఆదివారం మంథని మండలం ఆరెంద గ్రామ క్రీడాకారులకు మల్లారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ యువ నాయకులు పొట్ల శ్రీకాంత్ క్రీడా సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని, యువత తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. క్రీడా నైపుణ్యంతో ప్రతి ఒక్కరు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. యువత అనుకున్న రంగంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆశించారు. ఈ కార్యక్రమంలో ఆరెంద గ్రామ యువజన నాయకులు గాడేపు కిరణ్, పొట్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో సింగరేణి ఉద్యోగి మృతి

**యైటింక్లయిన్ కాలనీ, జనవరి 25(నినాదం):**

సింగరేణి సంస్థ రామగుండం రీజియన్-3 డివిజన్ పరిధి ఓసీపీ-1బేస్ వర్క్ షాప్ లో ఫిట్టర్ గా విధులు నిర్వహిస్తున్న పాయం వెంకటేశ్వర్లు కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ లో చికిత్స పొందుతుతుండగా ఆదివారం ఉదయం తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న బేస్ వర్క్ షాప్ యాక్టింగ్ హెచ్.ఓ.డి పి. శ్రీనివాస్, ఓసీపీ-1 సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కోకా సాయి స్వరూప్, జేఈ రఘుకుమార్, ఏఐటీయూసి పిట్ సెక్రటరీ నక్క రమేష్, ఐఎన్టీయూసీ సీనియర్ నాయకులు జక్కుల దామోదర్ రావు, కాంతాల కిషన్ రెడ్డి, ఎం.రమేష్ లు వెంకటేశ్వర్లు పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సంతపాన్ని తెలిపారు. ఓసీఎం యాజమాన్యం తరుపున దహన సంస్కారాల కొరకు ఆర్థిక సహాయం అందించారు.

# క్రికెట్ ఫైనల్ లో.. రెవెన్యూ టీం విజయం

**మిర్యాలగూడ జనవరి 25 (నినాదం):**

గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ ఉద్యోగులు సిబ్బందితో కలిసి జరిగిన క్రికెట్ పోటీలలో రెవెన్యూ టీం ఫైనల్ లో విజయం సాధించి సత్తా చాటింది. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని విద్యానగర్ లో గల లియో స్పోర్ట్స్ స్టేడియంలో జరిగిన ఫైనల్ మ్యాచ్ టిఎన్జీవోస్, రెవెన్యూ జట్ల మధ్య జరగగా రెవెన్యూ క్రికెట్ జట్టు క్రీడాకారులు ప్రతిభను కనబరిచి విజయంసాధించారు. టిఎన్జీవోస్ జట్టు రన్నర్ గా నిలిచింది. ఫైనల్ మ్యాచ్ తిలకించేందుకు ముఖ్యఅతిథిగా హాజరైన మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి కు మిర్యాలగూడ తహసిల్దార్ శ్రీనివాస్ టీం సభ్యులు,.టిఎన్జీవోస్ సభ్యులు శాలువాలతో సన్మానించారు. రెవెన్యూ క్రికెట్ టీం సభ్యులు అనిల్, రామకృష్ణ, అఖిల్, సతీష్ తుపాతు టీఎన్జీవో ఎస్ క్రికెట్ టీం సభ్యులు సైదులు గంగపుత్ర, నారాయణస్వామి, మధుసూదనా చారి, జానీపాష, అజీముద్దీన్, కృష్ణ, రాహుల్ రామకోటి, వేణు, రంజిత్, సంతోష్, నవీన్ పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

***సీఐటీయూ బ్రాంచ్ సెక్రటరీ కుంట ప్రవీణ్***

**యైటింక్లయిన్ కాలనీ, జనవరి 25(నినాదం):**

కేంద్ర ప్రభుత్వము నూతనంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ ఆర్జీ-2 బ్రాంచ్ సెక్రటరీ కుంట ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఫిబ్రవరి 12న నిర్వహించతలపెట్టిన సమ్మె నోటీస్ ను యూనియన్ నాయకులతో కలిసి ఏరియా అధికార ప్రతినిధి అరవింద్ రావు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కొత్తగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ తో కార్మికులకు తీవ్ర అన్యాయం జరగుతుందన్నారు. కార్మిక సంఘం ఏర్పాటు మొదలుకొని కార్మికుల హక్కు అయినటువంటి సమ్మె చేయడానికి సైతం అనేక నిబంధనలతో కార్మిక హక్కులు కాలరాయబడుతాయని అన్నారు. కార్మిక వర్గానికి మంచి చేస్తున్నాం అనే అబద్ధపు ప్రచారాలతో మాయ చేస్తున్నారని ఫైర్ అయ్యారు. పార్లమెంటులో చేసిన చట్టాలను తొలగించి, కేవలం కార్పొరేట్ శక్తులు, పెట్టుబడిదారీలకు అనువుగా ఉండే విధంగా లేబర్ కోడ్స్ ను రూపొందించారాని మండిపడ్డారు. దీని మూలంగా దేశవ్యాప్తంగా కార్మిక, కర్షకుల, వివిధ రంగాల కార్మిక వర్గం తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ తిరును వ్యతిరేకిస్తూ, లేబర్ కోడ్స్ ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త




కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను సింగరేణి వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలతో పాటు ప్రజా సంఘాలు రైతు సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధ్యక్షులు బానోత్ వినయ్, ఉపాధ్యక్షులు సోమరాపు వెంకన్న, సీనియర్ నాయకులు ఉల్లి మొగిలి, చీఫ్ ఆర్గనైజర్ సెక్రెటరీ సంపత్ కుమార్, ఆఫీస్ బేరర్స్ బిస. రాంప్రసాద్, గద్దల నరసింహారావు, వినేష్, శివ కుమార్, రాజేందర్, మురళి, రాజశేఖర్, శివ, రవి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీతోనే మున్సిపల్ అభివృద్ధి

## మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి - కాషాయ కండువా కప్పుకున్న బిఆర్ఎస్ నేతలు

**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 25 (నినాదం):**

పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తుండడంతో భారతీయ జనతా పార్టీలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు వలసలు కొనసాగుతున్నాయి.బీ.జే.పీ, నాయకులు బెజ్జంకి దిలీప్ కుమార్, అడిచెర్ల స్వతంత్ర కుమార్ ఆధ్వర్యంలో 9 వ వార్డుకు చెందిన బి.ఆర్.ఎస్ నాయకులు బొల్లం అనిల్, బోల్లం భూమేందర్ వారి అనుచరులు బీ.జే.పీ.లో చేరారు.వారిని మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి,జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కాషాయ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గుజ్జుల రామకృష్ణరెడ్డి మాట్లాడుతూ,ప్రధాని నరేంద్రమోదీ సుపరిపాలన,సబ్ కా సాత్ సబ్ కా వికాస్ నినాదం అందిస్తున్న ఫలాల కారణంగాదేశంలోని అన్ని వర్గాల ప్రజలు బీ.జే.పీ.కి బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు,రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో బి.జె.పి జెండా ఎగరవేయడం ఖాయమని తెలియచేశారు.పెద్దపల్లి మున్సిపల్ అభివృద్ధి కేవలం బీజేపీతోనే సాధ్యమని ఉద్ఘటించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఠాకూర్ రాంసింగ్,పల్లె సదానందం, పర్ష సమ్మయ్య,జంగా చక్రధర్ రెడ్డి,శివంగారి సతీష్, మోలుగురి రాజవీరు, మోర మనోహర్, కాసనగొట్టు విజయ్,కోదాడి భాస్కర్, పిట్ట వినయ్, కుక్క వంశీ, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సితార హాస్పిటల్

# ఉచిత వైద్య సేవలు అభినందనీయం

***- 1వవార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఈర్ల స్వరూప శేఖర్***

***- సుగ్లంపల్లి లో ఉచిత మెగా వైద్య శిబిరం***



**సుల్తానాబాద్, జనవరి 25 (నినాదం):**

శ్రీ సితార హాస్పిటల్ ఉచిత వైద్య సేవలు అభినం దనీయమని ఒకటో వార్డు అభ్యర్థి ఈర్ల స్వరూప శేఖర్ డాక్టర్లను కొనియాడారు. శ్రీ సితార హాస్పిట ల్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఒకటో వార్డు కౌ న్సిలర్ అభ్యర్థి ఈర్ల స్వరూప శేఖర్ నేతృత్వంలో సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని ఒకటవ వా ర్డు (సుగ్లాంపల్లి)లో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో ఉచితం గా బిపి, షుగర్, థైరాడ్ వంటి పరీక్షలు నిర్వహిం చారు. వైద్యులు డాక్టర్ జూదవ్ రాజ్ కుమార్, సుప్రియలు 200 మంది పైగా రోగులకు వైద్య పరీక్ష లు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశా రు.ఈ సందర్భంగా స్వరూప శేఖర్ మాట్లాడుతూ, పేద ప్రజలకు శ్రీ సితార హాస్పిటల్ ఉచిత వైద్య సే వలు సేవలు అభినందనీయమనిఅన్నారు. పలు వురికి సేవలందించిన వైద్య బృందానికి వార్డు ప్రజ ల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నా న ని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువనా యకుడు దుగ్యాల సంతోష్ రావు,అడిచర్ల ప్రవీణ్, మారం అంజయ్య, చంద్రయ్య,రాజయ్య శ్రీనివాస్ తో పాటు శ్రీ సీతార హస్పటల్ యజమాన్యం,తి రుపతి నాగార్జున, ప్రజలు తదితరులు పాల్గొన్నా రు.

# రిపబ్లిక్ డే రోజున విధిగా అంబేద్కర్ ఫొటో పెట్టాలి

**ధర్మారం జనవరి 25 (నినాదం)**



గణతంత్ర దినోత్సవం రోజున బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటో కేంద్ర రాష్ట్ర కార్యాలయాల్లో విధిగా పెట్టాలని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత ఎస్సి రిజర్వేషన్ పరిరక్షణ సమితి మరియు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి దేవి రాయలింగు కోరారు. రెండు దశాబ్దాల పాటు భారత మాత ఆంగ్లేయుల పాలనలో మగ్గి ఎంతోమంది స్వతంత్ర సమరయోధులు దేశం కోసం విలువైన ప్రాణ త్యాగం చేశారు. ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ భీమ్రావు రాంజీ అంబేద్కర్ రాజ్యాంగం సాయిధ కమిటీ అధ్యక్షులుగా రెండు సంవత్సరాల పదకొండు నెల 11 రోజులు రాజ్యాంగాన్ని నిర్మించడంలో పెద్దన్న పాత్ర పోషించాలని భారత రాజ్యాంగంలో అంబేద్కర్ అన్ని వర్గాల వారికి సమాన హక్కులు కల్పించి రాజకీయ ఆర్థిక సామాజిక రంగాల్లో ముందు ఉండేటట్లు చేసిన కృషికి నిదర్శనంగా రిపబ్లిక్ డే రోజు ఆయన చిత్రపటాన్ని రిపబ్లిక్ డే సందర్భంగా అంబేద్కర్ ను గౌరవించాలని ఆయన కోరారు.

# ఆర్జీ-2 ఏరియా ఉత్తమ ఉద్యోగుల ఎంపిక

***సన్మానించ నున్న ఏరియా జీఎం వెంకటయ్య***

***- కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో సంస్థ సీఎండీ చేతుల మీదుగా బెస్ట్ సింగరేణియన్, బెస్ట్ ఆఫీసర్ కి సన్మానం***



**యైటింక్లయిన్ కాలనీ, జనవరి 25(నినాదం):**

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సింగరేణి సంస్థ అన్ని ఏరియాల నుండి ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేసి సన్మానించడం అనవయితీ. అందు లో భాగంగా యాజమాన్యం ఆర్జీ-2 ఏరియా నుండి ఐదుగురు ఉత్తమ ఉద్యోగులు, ఒక ఉత్తమ సింగరేణియన్, ఒక ఉత్తమ అధికారి, ఒకరు ఉత్తమ సూపర్వైజర్ లను ఎంపిక చేసింది. ఎంపికయ్యారు. వెంకటేష్ గౌడ్, ఫిట్టర్, వకిల్ పల్లి మైన్, మేడ తిరుపతి రెడ్డి, ఇపి ఆపరేటర్, ఓసిపి-3, నీలం కొమరయ్య, కన్వేయర్ ఆపరేటర్ సిహెచ్ పి ఓసిపి-3, వేగోలపు నవీన్ కుమార్, కోల్ కట్టర్ వకిల్ పల్లి మైన్, తిప్పరపు రామ్ మోహన్, ఇపి ఆపరేటర్, ఓసిపి-3, అలాగే ఉత్తమ సూపర్వైజర్ గా బుద్దార్థి బాపు, ఎలక్ట్రికల్ ఫోర్మెన్, ఏరియా వర్క్ షాప్ లకు ఏరియాలోని అబ్దుల్ కలాం స్టేడి యంలో జరుగు వేడుకల్లో ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య చేతుల మీదుగా సన్మానం, ఉత్తమ అధికారిగా ఎంపికైన మనోజ్ కుమార్, అడిషనల్ మేనేజర్, ఓసిపి-3, ఉత్తమ సింగరేనీయన్ గా ఎంపికైన పి.మల్లారెడ్డి, హెడ్ ఓవర్ మెన్, ఓసిపి-3లు కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో జరిగే ప్రధాన వేడుకలలో సంస్థ సిఎండి కృష్ణభాస్కర్ చేతుల మీదుగా సన్మానం పొందిన బహుమతులను అందుకోనున్నారని ఏరియా అధికార ప్రతినిధి, ఏజీఎం(పర్సనల్) అరవింద్ రావు తెలిపారు.

## రామగుండం కార్పొరేషన్ పై

# కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి

**యైటింక్లయిన్ కాలనీ, జనవరి 25(నినాదం):**

రామగుండం కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించి కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని యైటింక్లయిన్ కాలనీలోని ఏడు డివిజన్ల కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ బయ్యపు మనోహర్ రెడ్డి అన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు స్థానిక భవానీ గర్డెన్ లో టౌన్ ప్రెసిడెంట్ గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్పొరేటర్ అభ్యర్థి ఆశావాహుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తలు ప్రతీఒక్కరూ సమిష్టిగా కృషి చేసి పోటీ చేసే అభ్యర్థులను గెలిపించాలన్నారు. రామగుండం కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎదురు వేయడమే లక్ష్యంగా కలిసికట్టుగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, ఐఎన్టియుసి ఆర్జీ-2 ఏరియా ఉపాధ్యక్షులు బదావత్ శంకర్ నాయక్, కొండగట్టు దేవస్థానం మాజీ డైరెక్టర్ జక్కుల దామోదర్ రావు, మాజీ కార్పొరేటర్ సాగంటి శంకర్, చాట్ల సదానందం, డివిజన్ అధ్యక్షులు మార్కరాజు, మల్లారెడ్డి తిరుపతిరెడ్డి, సాగర్, గడ్డం తిరుపతి, దేవనపల్లి చక్రపాణి, రేశవేని కేశవులు, రమేష్ రెడ్డి, సారయ్య నాయక్, యాదగిరి తిరుపతి, కిషన్ నాయక్, మెరుగు రాజేశం, మోతుకు అవినాష్, పూజారి రాకేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ మేకల అజయ్, మీర్జాఅక్బర్, కుమార్ యాదవ్, బూర్ల సంపత్, తుటి శ్రీనివాస్, నరేష్, మూర్తి, నరేష్, సంతోష్, వెంకటేష్, యాదగిరి నాగరాజ్ లతో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ దాని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# యువతకు ఆదర్శం.. యువ ఐపీఎస్ ఆఫీసర్

సింగరేణి ఒడిలో పెరిగి ఇక్కడే విధి నిర్వహణ
కన్నవారి కలలకు సాకారం చేకూర్చిన అధికారి
తిరుగులేని అధికారిగా
గుర్తింపు సాధించిన ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

పట్టుదల, కృషి లక్ష్యసాధనకు దోహదపడుతాయని నిరూపించి నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు యువ ఐపీఎస్ అధికారి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్...సింగరేణి ప్రాంతమైన మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణానికి చెందిన సాధారణ సింగరేణి కుటుంబమైన సిరిశెట్టి సత్యనారాయణ అనిత దంపతలు రెండో సంతానం సంకీర్త్... ఆనాడు సింగరేణి ఒడిలోనే విద్యాబ్యాసం పూర్తిచేసిన ఆయన తిరిగి ఉద్యోగరిత్యా ఇక్కడే ఐపీఎస్ అధికారిగా విధి నిర్వహణ చేయడం ఈ ప్రాంతానికే గర్వకారణమని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

*- జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం)*



### ఇక్కడే చదువుకుని... ఇక్కడే విధి నిర్వహణ...

సింగరేణి ప్రాంతంలో ఉన్నత విద్యాబ్యాసం పూర్తి చేసిన సంకీర్త్ ఉస్మానియా యూనివర్సిటీలో బిటెక్ పూర్తిచేశారు. అనంతరం సివిల్స్ ఒక్కటే లక్ష్యంగా ఎంచుకొని అలుపు లేకుండా శ్రమించి విజయం దక్కేవరకు పోరాడి దేశ అత్యున్నత యూపిఎస్సి ఫలితాల్లో 330 స్థానాన్ని సాధించారు. అటు తర్వాత సింగరేణి ప్రాంతంలో మొట్ట మొదటి తెలంగాణ క్యాడర్ ఐపిఎస్ అధికారిగా ఎంపికై బెల్లంపల్లిలో చరిత్ర సృష్టించాడు. ప్రస్తుతం భూపాలపల్లి జిల్లా ఎస్పీగా పని చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు.

### కన్నవారి కలలకు సాకారం...

సాధారణంగా ప్రతి తల్లిదండ్రులు తమ బిడ్డ ఉన్నత స్థానంలో నిలువాలని ఆకాంక్షిస్తూ కలలు కంటుంటారు. అయితే ఆ కలలను కొందరే నిజం చేస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తుంటారు. అలాంటి కోవకు చెందిన వ్యక్తే సిరిశెట్టి సంకీర్త్. సాధారణ కుటుంబంలో జన్మించిన ఆయన తన తల్లిదండ్రుల కలలను తెలుసుకుని వాటిని సాకారం చేశారు. ఇటు కన్నవారి కలలను సాకారం చేయడంతో పాటు పుట్టిన గడ్డపై విధులు నిర్వహిస్తూ తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు.



### ఏఎస్పీగా మొదటి బాధ్యతలు...

ఐపీఎస్ పూర్తి చేసిన సిరిశెట్టి సంకీర్త్ మొట్ట మొదటగా తెలంగాణ ఆరాధ్య దైవమైన సమ్మక్క సారలమ్మ కొలువైన ములుగు జిల్లాలో ట్రైనీ ఆఫీసర్‌గా శిక్షణ పొంది ఏటూరునాగారంలో ఏఎస్పీగా, తెలంగాణ గవర్నర్ ఓఎస్డిగా భాద్యతలు నిర్వహించి కేంద్ర రాష్ట్ర ఉన్నత అధికారుల దగ్గర తిరుగులేని అధికారిగా గుర్తింపు సాధించారు. ఉన్నతాధికారుల మన్ననలు పొందిన ఆయన ప్రస్తుతం భూపాలపల్లి జిల్లాఎస్పిగా ఇక్కడి ప్రజల మన్నలు పొందుతున్నారు.

# యువ ఓటర్లు బాధ్యతగా.. ఓటు వినియోగించుకోవాలి

కలెక్టర్ సి.నారాయణరెడ్డి



**రంగారెడ్డి బ్యూరో, జనవరి 25 (నినాదం):** యువ ఓటర్లు బాధ్యతగా ప్రతి ఎన్నికల్లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందుగా భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ గారి సందేశం వినిపించారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశంలో విభిన్న సంస్కృతులు, భాషలు, సంప్రదాయాలు ఉన్నప్పటికి మనమందరం భారతీయులమని అన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత 25 జనవరి 1950 నాడు భారత రాజ్యాంగంలో 21 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించడం జరిగిందని దీని గుర్తుగా 2011 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తర్వాత ఓటు హక్కు వయసును 18 సంవత్సరాలకు సవరించి అమలు చేయడం జరిగిందని తెలిపారు. ఏ దేశంలో లేని విధంగా భారత రాజ్యాంగం మన దేశంలో పౌరులకు స్వేచ్ఛను స్వాతంత్రాన్ని కల్పించిందని ఏ ఎన్నికలైనా కూడా ఓటు ప్రధాన పాత్ర పోషిస్తదని, కాబట్టి పౌరులందరూ తమకు నచ్చిన, సమాజానికి మేలు చేసే వ్యక్తులను ఎన్నుకోవడానికి ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని, ఓటు హక్కు ప్రాధాన్యతను ఇతరులకు తెలియజేయాలని అన్నారు. 18 సంవత్సరముల వయస్సు నిండిన ప్రతి ఒక్కరూ విధిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటరుగా నమోదు చేసుక్కున్న ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా యువత బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎలాంటి ప్రలోభాలకు, ఒత్తిడిలకు లొంగకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజనలైన సి.కృష్ణారెడ్డి, చౌదరి, మధుసూదన్ రావు, ఎం.సత్తయ్య గౌడ్, పి.ప్రతాప్ రెడ్డి లను కలెక్టర్ సత్కరించారు. ప్రజాస్వామ్యములో ఓటర్ల పాత్ర అనే అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీలో పాల్గొని విజేతలుగా నిలచిన విద్యార్థులకు, ఎన్నికల్లో పని చేసిన కె.సౌమ్య, జెవై భాస్కర్, జె.దేవదాస్, నాగరాజ్, ఏ.అశోక్, రాజశేఖర్, ఎన్.నరేశ్, కె.వెంకటయ్య బిఎల్ఓ లకు అవార్డులను కలెక్టర్ అందజేశారు. యువ ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేసుకున్న శివరాం కనుగుల, ఎడ్ల మహేష్, శ్యాంప్రసాద్, వడియాల వరుణ్ లకు ఓటర్ కార్డులను అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ 'భారత దేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామని మతం, జాతి, కులం వర్గం భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు చేస్తామని' వివిధ శాఖల అధికారులు, సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. 16వ జాతీ య ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన రంగవల్లి పోటీలలో గెలు పొందిన మరియు పాల్గొన్న వారికి కలెక్టర్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా గ్రామీణాభివృద్ది పిడి మరియు స్వీప్ నోడల్ అధికారి శ్రీలత, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వనరులు కాపాడాలి..

నర్సింగపూర్ గుట్టల దోపిడి
యథేచ్ఛగా కొనసాగుతోంది
మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**జగిత్యాల ప్రతినిధి, జనవరి 25 (నినాదం):** జగిత్యాల జిల్లా శివారు ప్రాంతాల్లో ప్రకృతి వనరుల దోపిడీ యథేచ్ఛగా కొనసాగుతుందని అన్నారు ఆదివారం ఇందిరా భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నర్సింగాపూర్ గుట్టల దోపిడీ అధికార బలంతో విచ్చలవిడిగా దోసన్ చేస్తున్న పట్టించుకునే వారు లేరన్నారు. ప్రభుత్వం మారినా..గత ప్రభుత్వంలో జరిగిన దోపిడి ఇంకా కొనసాగుతుందన్నారు. స్థానిక అవసరాలకు వరద కాలువ మట్టిని వినియోగించుకోవాలి కానీ గుట్టలను ధ్వంసం చేయొద్దని కోరారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. ప్రజా ఆస్తుల రక్షణకు కాపలా ఉంటానన్నారు. దశాబ్ద కాలంలో గుట్టలు కరిగిపోయాయి అన్నారు. ఇల్లు లేనీ నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేయించడం కమ్యూనిస్టుల నినాదం అన్నారు. అక్రమ మట్టి తవ్వకాలతో గుట్టలు చదును చేసినట్లుగా మట్టిని తరలించడంతో ఇళ్ల స్థలాల్ కోసం కమ్యూనిస్టుల పిలుపు మేరకు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చి, గుడిసెలు వేసుకొన్నారన్నారు. ప్రజలు మార్పు కోరడంతో రాష్ట్రంలో కాంగ్రెస్



ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రకృతి కాపాడుతారని అందరూ ఆదేశించినా.. అక్రమ తవ్వకాలు ఆగడం లేదన్నారు. గుట్టలు కాపాడాలని జిల్లా కలెక్టర్, సంబంధిత అధికాల దృష్టికి తీసుకెళ్లినా స్పందన కానరావడం లేదన్నారు ఎస్ఆర్ఎస్పి ప్రాజెక్ట్ కోసం సేకరించిన భూములు నేడు కలెక్టర్ భవనం, ప్రభుత్వ కార్యాలయాలకు వరంగా మారాయన్నారు. వరద కాలువ మట్టి వనరులు అందుబాటులో ఉన్నా నర్సింగపూర్‌లోని గుట్టల తవ్వుతున్నారన్నారు. నిత్యం అక్రమ మట్టి తవ్వకాలత గుట్టలు భూమికి సమాంతరంగా మారాయన్నారు.

గూగుల్ మ్యాప్ ద్వారా 2014లో 437 సర్వే నంబర్‌లో గుట్టలను నేడు గుట్టల పరిస్థితి పరిశీలించాలి..గుట్టలు కరిగిపోవడానికి బాధ్యులు ఎవరు అని ప్రశ్నించారు ప్రభుత్వ స్థలాలు, గుట్టలు కాపాడాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై లేదా అని ప్రశ్నించారు గుట్టలను కాపాడితే గ్రీన్ జోన్ అవుతుంది. నర్సింగపూర్ గ్రామ సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన వంశీ, పాలక మండలి గుట్టలు కాపాడాలని తీర్మానం చేసి, కలెక్టర్లకు వినతిపత్రం అందజేశారన్నారు అధికారులు చర్యలు తీసుకుం టామని 20 రోజులు అవుతున్నా గుట్టల తవ్వకం దోపిడి ఇంకా కొనసాగుతుందన్నారు.

### మైనింగ్ డిపార్ట్మెంట్ ఏం చేస్తోంది..

ఇందిరమ్మ గృహాలకు ఇసుక ధర తగ్గించాలని, అక్రమ ఇసుక రవాణా అరికట్టాలని విజ్ఞప్తి చేసిన. అక్రమ మట్టి తవ్వకాలకు మైనింగ్‌తో పాటు రెవెన్యూ అధికారుల బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జున్ను రాజేందర్, శీలం సురేందర్, వంశీ, రాధాకిష న్, పుప్పాల అశోక్, కమటాల శ్రీనివాస్, రఘువీర్ గౌడ్, దూలురి సాయి, జెల్ల రవీందర్, రవి , అరె రంజిత్ , రాగుల ప్రదీప్ , మల్లేష్ , మల్లారెడ్డి పాల్గొన్నారు.

NINADAM CINEMA

# "నేను శైలజ" కథను ఆ స్టార్ హీరోయిన్‌కు చెప్పా..

రామ్, కీర్తి సురేష్ హీరోగా నటించిన నేను శైలజ సినిమా అప్పట్లో సైలెంట్‌గా వచ్చి సూపర్ హిట్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ సినిమా తరవాతనే కీర్తి సురేష్ ఎక్కువ మందికి దగ్గరైంది. తరవాత కాలంలో స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. అయితే నిజానికి ఈ సినిమా కథ ముందుగా కీర్తి సురేష్ వద్దకు వెళ్లలేదని చాలా మందికి తెలియదు. ఈ విషయాన్ని నేను శైలజ డైరెక్టర్ కిశోర్ తిరమల తాజాగా వెల్లడించారు. నేను శైలజ సినిమా కోసం మొదట కీర్తి సురేష్ ఆడిషన్స్‌లో నచ్చిందని చెప్పారు. కానీ నిర్మాతలు ఓ స్టార్ హీరోయిన్‌ను సంప్రదించి ఆమెకు కథ చెప్పమన్నారని అన్నారు.



# అల్లు అర్జున్‌తో ఆ సినిమా డిజాస్టర్ కారణం అదే..

**• డైరెక్టర్ గుణశేఖర్**



డైరెక్టర్ గుణశేఖర్.. తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన దర్శకుడు. టాలీవుడ్ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు. చూడాలని ఉంది.. ఒక్కడు, రుద్రమదేవి వంటి హిట్ చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. సమంత ప్రధాన పాత్రలో నటించిన లేడీ ఓరియెంటెడ్ డ్రామా శాకుంతలం. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేక పోయింది. ఈ మూవీ తర్వాత చాలా కాలం గ్యాప్ తీసుకున్న ఆయన.. ఇప్పుడు యుఫోరియా సినిమాతో అడియన్స్ ముందుకు రాబోతున్నారు. ఇందులో సారా అర్జున్, భూమిక ప్రధాన పాత్రలలో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 6న రిలీజ్ చేయనున్నారు. ఇటీవలే ఈ మూవీ ప్రమోషన్స్ స్టార్ట్ చేసింది చిత్రయూనిట్. ఇందులో భాగంగా ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న డైరెక్టర్ గుణశేఖర్ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అలాగే గతంలో తాను తెరకెక్కించిన సినిమాల గురించి చెప్పుకొచ్చారు. అలాగే స్టైలీష్ స్టార్ అల్లు అర్జున్ నటించిన వరుడు సినిమా గురించి మాట్లాడారు. ఆ సినిమా విడుదల వరకూ కథానాయిక వివరాలు చెప్పకపోవడంపై స్పందిస్తూ.. "వరుడు కథలో హీరో.. హీరోయిన్ ను పెళ్లి పీటలపైనే చూస్తానంటాడు..అందుకే థియేటర్ కు వచ్చేవరకు హీరోయిన్ ఎవరో ప్రేక్షకులకు తెలియకుండా ఉండాలని అనుకున్నాను. ఆమె కొత్త నటి కావడంతో సినిమాలోనే చూపించాలనుకున్నాను.. సాధ్యం కాదన్నారు. కానీ నేను చూసుకుంటానని అన్నాను.. అలా చేయడంతో సినిమాపై మంచి హైప్ వచ్చింది. ఆ హీరోయిన్ ఎవరట అని చర్చించుకున్నారు. హీరోయిన్ గురించి తెలుసుకోవడానికి నా భార్యకు కూడా కాల్స్ వచ్చాయి. సినిమాకు ఎంత ప్లస్ అయ్యిందో అదే మైనస్ అయ్యింది.. హీరోయిన్ బాగుంది.. కానీ అడియన్స్ అంచనాలకు ఆమె సరిపోలేదు" అని అన్నారు. అలాగే వరుడు సినిమాను కేవలం ఐదు రోజుల పెళ్లి కథాంశంతో మాత్రమే తెరకెక్కించాలని అనుకున్నాను. అందుకు అల్లు అర్జున్ కూడా ఒప్పుకున్నారు. కానీ ఆ సినిమాను యాక్షన్ మూవీగా మార్చేశాము. వేటూరి గారు నాకు ఇచ్చిన పుస్తకం ఆధారంగా వరుడు కథ రాసుకున్నాను. కానీ కమర్షియల్ మూవీగా తెరకెక్కించడానికి యాక్షన్ జత చేయడంతో సినిమా అంతగా క్లిక్ అవ్వలేదు. నేను అనుకున్న విధంగా సినిమా తీసుకుంటే ఖచ్చితంగా బ్లాక్ బస్టర్ అయ్యేది అంటూ చెప్పుకొచ్చారు.

# టాలెంటెడ్ డైరెక్టర్‌తో హీరో నితిన్ న్యూ మూవీ..

**అఫీషియల్ అనౌన్స్ పోస్టర్‌తో హైప్**




గత కొన్ని రోజుల నుంచి సినిమాలకు దూరంగా ఉన్న నితిన్ ఎట్టకేలకు తన కొత్త సినిమాని ప్రకటించాడు. వెర్సటైల్ డైరెక్టర్ వి.ఐ.ఆనంద్ దర్శకత్వంలో నితిన్ 36వ సినిమాని నేడు ప్రకటించారు. పవన్ కుమార్ సమర్పణలో శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై శ్రీనివాస చిట్టూరి నిర్మాణంలో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఈ మేరకు తాజాగా నితిన్ తన ఎక్స్ వేదికగా ఓ స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేస్తూ.. ' నో బాడీ.. నో రూల్స్.. వాస్తవ నియమాలు ఇప్పుడే మారిపోయాయి. నా సోదరుడితో ప్రయాణం ప్రారంభించడానికి చాలా ఆసక్తిగా ఉన్నాను' అని డైరెక్టర్ వీఐ ఆనంద్‌ను ట్యాగ్ చేశాడు. ఇక పోస్టర్‌లో నితిన్ సిగరెట్ తాగుతూ స్టైలీష్‌గా పొగను వదులుతున్నాడు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా డిఫరెంట్ సినిమాలు తెరకెక్కించి ప్రేక్షకులకు మంచి అనుభవం ఇచ్చే దర్శకుడు ఆనంద్ దర్శకత్వంలో నితిన్ సినిమా అనగానే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. మరి ఈ సినిమాతోనైనా నితిన్ హిట్ కొడతాడా లేదా అనేది చూడాల్సి ఉంది.

# పాన్ ఇండియా మూవీకి సిద్ధమైన అక్కినేని హీరో..?



యంగ్ హీరో అక్కినేని అఖిల్ గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. ప్రస్తుతం 'లెనిన్' మూవీతో బిజీగా ఉన్నాడు. మురలీ కిషోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఇక అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ పై పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. ఈ క్రమంలో అతని నెక్స్ట్ ప్రాజెక్ట్ గురించి ఓ న్యూస్ నెట్టింట వైరల్ అవుతోంది. 'లెనిన్' తర్వాత ప్రశాంత్ నీల్ దర్శకత్వ బృందంలోని సహాయక దర్శకుడితో కొత్త చిత్రానికి అఖిల్ ఒప్పందం కుదుర్చుకుం టున్నారు. 'కెజిఎఫ్', 'సలార్'తో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు ప్రశాంత్ నీల్ బృందంలో, ప్రముఖ సహాయ దర్శకుడు తెరకెక్కించబోయే చిత్రంలో అక్కినేని అఖిల్ హీరోగా నటించనున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన చర్చలు అంతిమ దశలో ఉన్నట్టు తెలుస్తోంది. 'లెనిన్' సినిమా తర్వాత అఖిల్ కెరీర్‌లో భారీ విజయం సాధించాలనే లక్ష్యంతో ఈ చిత్రాన్ని ఎంచుకుంటున్నారు. అయితే ఈ మూవీ పాన్ ఇండియా లెవెల్‌లో తెరకెక్కనున్నదట.

# వరుస ఫ్లాప్స్.. అయినా క్రేజీ ఆఫర్స్

'పెళ్ళి సందడి' చిత్రంతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన యంగ్ బ్యూటీ శ్రీలీల గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. ఆ తర్వాత 'ధమాకా'తో మాస్ రాజా సరసన అదిరిపోయే స్టెప్పులేసి గ్లోబల్ స్థాయిలో పాపులర్ అయ్యారు. తెలుగులో టాప్ హీరోలందరి సరసన అవకాశాలు దక్కించుకుంటూ ఒకానొక సమయంలో 'బిజీయెస్ట్ హీరోయిన్'గా పేరు తెచ్చుకున్న శ్రీలీల కెరీర్ గ్రాఫ్ ప్రస్తుతం కాస్త ఒడిదుడుకులకు లోనవుతోంది. అలా తన అందం, అద్భుతమైన డ్యాన్స్‌తో టాలీవుడ్‌లో సెన్సేషన్ సృష్టించిన శ్రీలీల, ఇటీవల 'పరాశక్తి' సినిమాతో కోలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. శివకార్తికేయన్ సరసన నటించిన ఈ చిత్రం భారీ అంచనాల మధ్య విడుదలైనప్పటికీ, కథనంలో లోపాల వల్ల బాక్సాఫీస్ వద్ద మిశ్రమ ఫలితాన్ని అందుకుంది. దీంతో తమిళంలో గ్రాండ్ ఎంట్రీ ఇవ్వాలన్న ఆమె ఆశలకు కొంత నిరాశ ఎదురైంది. 'పరాశక్తి' ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోయినా, శ్రీలీల క్రేజ్ మాత్రం తగ్గలేదు. తాజా సమాచారం ప్రకారం, యువ దర్శకుడు, నటుడు ప్రదీప్ రంగనాథన్ తెరకెక్కించబోయే కొత్త సైన్స్ ఫిక్షన్ సినిమాలో శ్రీలీలను రెండో హీరోయిన్‌గా ఎంపిక చేసే ఆలోచనలో ఉన్నారట. ఇప్పటికే ఈ చిత్రంలో మీనాక్షి చౌదరిని ప్రధాన కథానాయికగా ఎంపిక చేయగా, మరో కీలక పాత్ర కోసం శ్రీలీలతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. మరి ఈ సినిమాతోనైనా ఈ చిన్నదాని ఖాతాలో హిట్ పడుతుందో లేదో చూడాల్సి ఉంది.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist, Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787